వారం
గత వారంరోజుల్లో విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
అమరావతి
fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
30-8-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 211, పేజీలు : 12 వెల : 6.50

**ఆర్టెమెస్ వన్ ప్రయోగం వాయిదా**

**పాక్ వరదల్లో 1061 మంది మృతి**

9లో

# ఇక గట్టిగా అడుగుతాం



## ● విభజన హామీలన్నీ అమలు జరగాలి ● రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది ● తిరువనంతపురం దక్షిణాదిరాష్ట్రాల మండలి సమావేశంలో మన వాదన గట్టిగా వినిపిద్దాం ● పోలవరాన్ని అజెండాలో కీలకాంశంగా చేర్చాలి ● దక్షిణాది రాష్ట్రాల మండలి సమావేశంపై అధికారులతో సిఎం జగన్ చర్చ

**విజయవాడ. ఆగస్టు29, ప్రభాతవార్తప్రతినిధి:** విభజన వలన రాష్ట్రం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్ర విభజన జరిగి ఎనిమిదేళ్ళు గడుస్తున్నా ఇప్పటికి అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. విభజన హామీలు అమలు జరగడం లేదన్నారు. ఈ విషయంలో గట్టి పట్టుదలతో ఉండి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు, ప్రత్యేక హోదాలు సాధించుకునేందుకు ప్రయత్నిద్దామన్నారు. ఇందుకు సెప్టెంబరు 3వ తేదిన తిరువనంతపురంలో జరుగనున్న దక్షిణాదిరాష్ట్రాల మండలి సమావేశాన్ని కీలక వేదికగా తీసుకుందామన్నారు. తిరువనంతపురంలో జరిగే దక్షిణాది రాష్ట్రాల మండలి సమావేశంలో కీలకంగా ప్రస్తావించాల్సిన అంశాలు, చర్చించాల్సిన విషయాలపై సీఎం జగన్ అధ్యక్షతన ఆయన వ్యక్తిగత కార్యాలయంలో సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక పరిపుష్టం కావాలన్నారు. యువకుల ఉద్యోగ అవకాశాలు, విద్యా, వైద్యం, వ్యవసాయరంగాభివృద్ధిలో మెరుగైన రీతిలో ప్రగతి సాధించాల్సి వుందన్నారు. ఇందుకు విభజన హామీలన్నింటిని అమలయ్యే విధంగా మనం ప్రయత్నించాలన్నారు. రాష్ట్రం సంక్షేమ కార్యక్రమాలను అభివృద్ధి చేయడానికి అవసరమైన నిధులు సమృద్ధిగా ఉండాలన్నారు. ఇందుకు కేంద్ర సహకారం అవసరమన్నారు. ఈ విషయాన్ని దక్షిణాది రాష్ట్రాల మండలి సమావేశంలో కీలకంగా ప్రస్తావించాలన్నారు. రాష్ట్రానికి కేంద్రం చెల్లించాల్సిన మిగుల నిధులతో సహా అన్ని పెండింగ్ నిధులు రావాలన్నారు. పోర్టు, ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం తదితరంశాలు మండలి సమావేశంలో ప్రస్తావనకు రావాలన్నారు. రాష్ట్ర విభజన జరిగి ఇంత కాలం అవుతున్నా సమస్యలన్ని పెండింగ్‌లో వున్నాయన్నారు. వీటి పరిష్కారం కోసం జోనల్ సమావేశంలో మన రాష్ట్ర వాదనను గట్టిగా విన్పించాలన్నారు. సమావేశంలో ఇందుకు సంబంధించి పరిష్కారం చూపించే వ్యవస్థ ఏర్పాటు అంశంతో పాటుగా మండలిలో తీసుకున్న నిర్ణయాలను కచ్చితంగా అమలు చేసేందుకు తగిన కృషి జరగాలన్నారు. విభజన వలన ఆర్థికంగా తీవ్రనష్టాలను చవిచూసిం దన్నారు. హైదారాబాద్ వంటి నగరాన్ని కోల్పోయిందన్నారు. ఇప్పటికి విభజన సమస్యలు పరిష్కారం జరుగకుండా ఆలస్యమవుతుంటే రాష్ట్రం తీవ్ర నష్టాన్ని చవి చూడాల్సి వస్తోందన్నారు. అందుకే వీటి పరిష్కారంపై దృష్టిని పెట్టాలన్నారు. అజెండాలో కీలకంశాల్లో పోలవరం ప్రాజెక్ట్‌ను పూర్తి చేయడానికి తగిన నిధులు విడుదల చేసే ≫2

## పాలనలో తెలుగు పూర్తిస్థాయిలో వినియోగం: సిఎం

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుభాషాభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని ఏపీ సీఎం జగన్ స్పష్టం చేసారు. వాడుక భాష వినియోగంలో అపార కృషి చేసిన గిడుగు రామ్మూర్తి పంతులకు ఎన్నటికి మరువలేమన్నారు. వాడుక భాష ఉద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా సిఎం జగన్ ఆయనకు అంజలి ఘటించారు. ఆయన సేవలను స్మరించారు. ఆయన జయంతిని తెలుగుభాషా దినోత్సవంగా జరుపుకోవడం ఎంతో గర్వకారణమన్నారు.

తెలుగు సాహిత్యాన్ని సరళీకరించి, తెలుగు భాష తీయదనాన్ని సామాన్యుడికి చేరువచేసిన రామ్మూర్తి పంతులు తెలుగుభాషా సంస్కర్తని శ్లాఘించారు. ఆయన తెలుగు విలువలను విశ్వవ్యాపక్తం చేసిన ప్రముఖుల్లో అగ్రగణ్యులన్నారు. ట్వీటరు వేదికగాను, అధికారులు అందజేసిన సమాచారాన్ని అనుసరించి తెలుగుభాషా దినోత్సవం సందర్భంగా సీఎం జగన్ గిడుగు తెలుగు భాషలో సరళత కోసం చేసిన సంస్కరణలను ప్రశంసించారు. ఇక తెలుగుభాషా దినోత్పవం, గిడుగు జయంతిని సచివాలయంలో తెలుగుభాషా సంఘం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఏపీ సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌భార్గవ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.



సిఎం జగన్‌తో ఒబెరాయ్ గ్రూప్ ప్రెసిడెంట్, సిఇఒ రాజారామన్ శంకర్

## రూ. 1500 కోట్లతో ఒబెరాయ్ ప్రాజెక్టు

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో సుమారు రూ.1500కోట్లు పెట్టుబడితో ప్రాజెక్ట్‌ల ఏర్పాటుకు ఒబెరాయ్ గ్రూప్ ముందుకు వచ్చింది. విశాఖ, తిరుపతి, గండికట, పిచ్చుకలంక, హార్సిలీ హిల్స్‌లో 7 స్టార్ హోటల్స్ ఏర్పాటు చేయనున్నది. విల్లాల తరహాలో వీటిని రూపకల్పన చేయనున్నది. పాడేరు పరిసర ప్రాంతాల్లో పర్యాటక కేంద్రాన్ని నిర్వహించనున్నది. ≫2

## భారీ వర్ష సూచన

**విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త** :రాష్ట్రంలో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. తూర్పు విదర్భనుంచి దక్షిణ కోస్తాంధ్ర వరకు ఉత్తర-దక్షిణ ద్రోణి కొనసాగుతోందని వాతావరణ శాఖ వెల్లడించింది. సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తు వరకు ఇదీ విస్తరించి ఉందని వాతావరణ శాఖ ≫2

## ప్యారీ షుగర్స్‌లో మరణ మృదంగం

### రెండు వారాల్లో రెండో ప్రమాదం

### ఫ్యాక్టరీని సీజ్ చేయమాలని డిమాండ్

**కాకినాడ రూరల్, ఆగష్టు 29, ప్రభాతవార్త బ్యూరో:** కాకినాడ రూరల్ మండలం వాకలపూడి గ్రామంలో ప్యారీ షుగర్ ఫ్యాక్టరీలో సోమవారం నాలుగో అంతస్థులో ఇనుప గడ్డర్ తెగిపడి మొదటి అంతస్థులో పనిచేసు _న్న కార్మికులపై పడి ఇద్దరు కార్మికులు దుర్మరణం చెందారు. కనీస భద్రతా ≫2





బిజెపి పదాధికారుల సమావేశంలో మాట్లాడుతున్న సోము వీర్రాజు

## అనుమతి లేకున్నా పందిళ్లలో వేడుకలు

### విజయవాడలో బిజెపి పదాధికారుల సమావేశం

### పాల్గొన్న జివిఎల్, కన్నా, సునీల్ దేవ్‌ధర్ తదితరులు

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** హిందువుల మనోభావాలను దెబ్బతీసే రీతిలో ప్రభుత్వ పాలనావిధానాలుంటున్నాయని భారతీయ జనతాపార్టీ ఎపివిభాగం అధ్యక్షుడు సోము వీర్రాజు ఆరోపించారు. వినాయక ఉత్సవాలకు ఫైర్, మైకు అనుమతలంటూ నిబంధనలను పెట్టడం ఏమిటనీ ప్రశ్నించారు. ఎటువంటి అనుమతులు తీసుకోకుండానే వినాయక చవితి పందిళ్లు, మండపాల్లో పూజలు జరుపుకుంటామన్నారు. ఎవ్వరు అడ్డు వచ్చినా ఆగేది లేదన్నారు.

ఎవ్వరి పండుగల నిర్వహణకు లేని అనుమతులు హిందువులకు ఎందకన్నారు. పోలవరం విషయంలో కేంద్రం తప్పులేదన్నారు. అంచనాలు పెరగడానికి, ప్రస్తుత. గత ప్రభుత్వాలు కారణమన్నారు. భారతీయ జనతాపార్టీ పదాధికారుల సమావేశం వీర్రాజు అధ్యక్షతన విజయవాడలో జరి ≫2

## ● ఆరువేల కోట్ల విద్యుత్ బకాయిలు

# ఎపికి చెల్లించండి

### తెలంగాణను ఆదేశించిన కేంద్రం

### ఆ మొత్తం 30 రోజుల్లో ఇవ్వాలి

### పునర్విభజన చట్టం ప్రకారం చెల్లింపులు తప్పవన్న కేంద్రం

### ఎపినుంచే భారీగా బకాయిలు రావాలంటున్న తెలంగాణ విద్యుత్ సంస్థలు




**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ సంస్థలకు కేంద్ర ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థలకు 6,756.92 కోట్ల రూపాయల మేర బకాయిలను తెలంగాణ విద్యుత్ సంస్థలు చెల్లించాలని కేంద్రం తేల్చి చెప్పింది. విద్యుత్ బకాయిల కింద అసలు 3,441.78 కోట్ల రూపాయలు, లేట్ పేమెంట్ నిమిత్తం సర్‌చార్జి కింద 3,315.14 కోట్ల రూపాయలను 30 రోజుల లోపుగా చెల్లించాలని సూచించింది. ఈ మేరకు దీనికి సంబంధించి సోమవారం కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ డిప్యూటీ సెక్రటరీ అనురూప్ సింగ్ బిషత్ ఆదేశాలు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం 2014 ప్రకారం రాష్ట్రం విభజన జరిగిన 2014 జూన్ 2వ తేదీ నుండి 2017 జూన్ నెల 10వ తేదీ వరకూ తెలంగాణకు విద్యుత్ సరఫరా చేసినందుకు గాను 3,441.78 కోట్ల రూపాయలను చెల్లించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. సర్ చార్జీ విషయానికి వస్తే విద్యుత్ బకాయిలు చెల్లించకపోవడంతో దాని నిమిత్తం సర్ చార్జి కింద గతనెల అంటే జూలై 31వ తేదీ వరకూ 3,315.14 కోట్ల రూపాయలను చెల్లించాలని తెలిపింది. కాగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల విద్యుత్ సంస్థలతో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ వద్ద పలు మార్లు సమావేశం జరిపినా బకాయిల విషయం తేలలేదు. ఈ ఏడాది మార్చి నెలలో రెండు రాష్ట్రాల మధ్య ద్వైపాక్షిక సమస్యలను పరిష్కరించేందుకు నిర్వహించిన కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ ఆశిష్ కుమార్, వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖల ప్రతినిధులతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల విద్యుత్ శాఖ అధికారులతో వర్చువల్ సమావేశంలో ఈ విషయం చర్చిండం జరిగింది.

తెలంగాణ సంస్థలు మొదటి నుండి సమస్యను పరిష్కరించేందుకు సుముఖంగా ఉందని, ఈ దిశగా కొంత పురోగతి సాధించామని అందులో స్పష్టం చేసింది. అయితే ఎపి విద్యుత్ సంస్థలు ఎన్‌సీఎల్‌టిని ఆశ్రయించగా, ఈ అంశాన్ని తెలంగాణ హైకోర్టులో టిఎస్ విద్యుత్ సంస్థలు రిట్ పిటీషన్ దాఖలు చేశాయి. బకాయిల విషయంలో తమకు ఎలాంటి వివాదం లేదని, అయితే వీటిని చెల్లించేసమయంలో తమరాష్ట్రానికి రావా ≫2




## సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా మళ్లీ రామకృష్ణ

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** సీపీఐ రాష్ట్ర సమితి కార్యదర్శిగా వరుసగా మూడవ సారి మాజీ ఎంఎల ఏ రామకృష్ణ ఎన్నికయ్యారు. విశాఖలో జరిగిన 27వ సీపీఐ రాష్ట్ర సభల్లో ఈ ఎన్నిక జరిగింది, సీపీఐ రాష్ట్ర సమితి ఈ విషయాన్ని ఒక ప్రకటనలో తెలిపింది. ఏపీ సీపీఐ సహయ కార్యదర్శులుగా ముప్పాళ్ళ నాగేశ్వరరావు, జేవీ సత్యనారాయణ మూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సీపీఐ రాష్ట్ర సమితి కార్యదర్శిగా మరో పర్యాయం ఎన్నికయిన సందర్భంలో రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నాయన్నారు. మోడీ ప్రభుత్వం అన్ని విధాలుగా విఫలమైందన్నారు. కేంద్రం మేడలు వంచుతామన్న జగన్ ఢిల్లీలో తలవంచారన్నారు.



## కరోనా సమాచారం

| ప్రపంచంలో |
|---|
| మొత్తం బాధితులు 60.61 కోట్లు |
| మరణాలు-64.88 లక్షలు |
| **దేశంలో** |
| తాజా కేసులు - 7591 |
| మరణాలు - 45 |
| **తెలంగాణలో** |
| తాజా కేసులు- 192 |
| మృతులు -0 |



సిఎం సమక్షంలో వైస్సార్సీ లో చేరిన టిడిపి నేత గంజిచిరంజీవి

## వైఎస్సార్సీలో చేరిన టిడిపి నేత చిరంజీవి

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీలో బిసి నాయకునిగా క్రియాశీలకంగా పనిచేసిన గంజి చిరంజీవి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. సిఎం వ్యక్తిగత కార్యాలయంలో గంజి చిరంజీవికి సిఎం జగన్ కండువా కప్పి తమ పార్టీలోకి ఆహ్వానించారు. గంజి చిరంజీవి వంటి బిసి నాయకుడు తమ ప్రభుత్వ విధానాలు నచ్చి పార్టీలో రావడం మంచి పరిణామమని సిఎం జగన్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. నియోజకవర్గం పార్టీ పటిష్టతకు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలందరికి అందేందుకు కృషి చేయాలని సూచించారు. నాయకులంతా సమన్వయంతో ముందడుగులు వేయాలన్నారు. అనంతరం మీడియాతో గంజి చిరంజీవి మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అపూర్వమన్నారు. రాజకీయాల ≫2

# కేబినెట్ భేటీ 7కు వాయిదా

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ మంత్రి మండలి సమావేశం మళ్ళీ వాయిదా పడింది. ఈ నెల 29న జరగాల్సిన ఈ సమావేశం సెప్టెంబరు 1వ తేదికి వాయిదా పడింది. తాజాగా మంత్రి మండలి సమావేశాన్ని సెప్టెంబరు7న సచివాలయంలో సీఎం జగన్ అధ్యక్షతన నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సీఎం జగన్ సెప్టెంబరు 1 నుంచి 3వ తేది వరకు తన తండ్రి దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాలతో పాటు పలు సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలో పాల్గొనేందుకు కడప జిల్లాలో పర్యటిస్తారు. సెప్టెంబరు 2న ఆయన ఈడులపాయలో రాజశేఖరరెడ్డి ఘాట్ వద్ద జరిగే వర్ధంతి నివాళి కార్యక్రమంలో పాల్గొంటారు. కార్యకర్తలతో ఇంట్రాక్ అవుతారు. 3వ తేదిన జరిగే అభివృద్ధిక్ష కార్యక్రమాల్లో పాల్గొంటారు. 1వ తేది మధ్యాహ్నం రెండు గంటలకు విజయవాడ నగర శివారుల్లోని తాడేపల్లి పట్టణంలోని తన నివాస గృహం విజయవాడ విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడ నుంచి మధ్యాహ్నం 3.30 గంటలకు వేముల మండలం వేల్పుల గ్రామానికి చేరుకుని గ్రామ సచివాలయం కాంప్లెక్స ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. అక్కడ సాయంత్రం 5.15 గంటలఖ అక్కడి నురచి 5.35 గంటలకు ఈడుపుల పాయ చేరుకుంటారు. ఆ రాత్రి వైఎస్సార్ ఏస్టేట్ అతిధి గృహంలో రాత్రికి బసచేస్తారు. సెప్టెంబరు రెండవ తేది ఉదయం 8.50గంటలకు ఇసుడుపాయల గేస్ట్ హౌస్ నుంచి బయలుదేరి ఏస్టేట్ ప్రాంగణంలో వున్న వైఎస్సాఆర్ ఘాట్‌లో తన తండ్రి వైఎస్సాఆర్ వర ంతి సందర్భంగా జరిగే ప్రార్ధనల్లో పాల్గొంటారు. ఆ తరువాత ఏస్టేట్‌లోని ప్రేయర్ హాల్‌లో పులివెందుల నియోజక వర్గ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షను నిర్వహిస్తారు. ఆ రాత్రి అక్కడే గేస్ట్ హౌస్‌లో బసచేస్తారు. ఈ నెల 3 ఉదయం ఆయన అక్కడ నుంచి బయలు దేరి విజయవాడ చేరుకుంటారు. ఈ టూర్ కారణంగా మంత్రి మండలి సమావేశం వచ్చే నెల 7వ తేదికి వాయిదా పడింది.



## శ్రీగిరి మల్లన్న చెంత ఉప్పొంగుతున్న కృష్ణమ్మ

### 10 గేట్ల నుండి నీటి విడుదల

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు29,ప్రభాతవార్త:** శ్రీగిరి మల్లన్న చెంత గంగమ్మ ఉప్పొంగుతూ పొంగు పోర్లుతుంది. ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వాయర్‌కు ఎగువ నుండి మరింత వరద నీరు తరలివస్తుండడంతో జలశయం ఇంజనీర్లు అత్యధిక క్యూసెక్కుల నీటిని అంచన వేస్తు శ్రీశైలం రిజర్వాయర్‌కు ఉన్నా 12 గేట్లలో 10 గేట్లను 15 అడుగుల ఎత్తు మేరకు పెంచి దిగువ సాగర్‌కు కేవలం స్పిల్‌వే గుండా 3,75,680 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది. శ్రీశైలం డ్యాం నుండి ఎగిపడుతున్న అందా ≫2

## గోరంట్ల వ్యవహారంలో చర్యలు తీసుకోండి

### సిఎస్‌కి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఆగస్టు 29:** హిందూపురం వైఎస్సార్ కాంగ్రెస్ ఎంపీ గోరంట్ల మాధవ్ ఘటనపై రాష్ట్రపతి కార్యాలయం స్పందించింది. రాష్ట్రానికి చెందిన పలువురు మహిళా నేతలు ఇటీవల రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కలిసి అందజేసిన ఫిర్యాదును రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పంపింది. ఈ వ్యవహారంలో తగిన చర్యలు తీసుకోవాలని సూచించింది. మాధవ్ మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యవహారంపై రాష్ట్రానికి చెందిన డిగ్నిటీ ఫర్ ఉమెన్ జెఎసి నేతలు ఇటీవల రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ దన్‌ఖడ్‌తో పాటు జాతీయ మహిళా కమిషన్, పలువురు కేంద్ర మంత్రులను కలిసి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. అయితే, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకి మహిళా నేతలు ఇచ్చిన ఫిర్యాదు విషయంలో ఆమె కార్యాలయం తాజాగా స్పందించింది. ఈనెల 23న మహిళా జేఏసీ నేతలంతా రాష్ట్రపతిని కలిసి ఫిర్యాదు చేశారని, ఆ కాపీని ఏపీ సిఎస్‌కు పంపి ఈ వ్యవహారంలో తగిన చర్యలు తీసుకోవాలని సూచించినట్లు లేఖలో పేర్కొంది. ఈ మేరకు మహిళా జేఏసీ కన్వీనర్ చెన్నుపాటి కీర్తికి సమాచారం ఇస్తూ రాష్ట్రపతి కార్యాలయం లేఖ పంపింది. గోరంట్ల మాదవ్ ఓ మహిళతో నగ్నంగా వీడియో కాల్‌లో మాట్లాడు తున్నట్లు వీడియో ఒకటి రాష్ట్రంలో ఇటీవల తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే.



సోమవారం న్యూఢిల్లీలో ఎయిర్‌ఫోర్స్ అధికారులతో సమావేశమైన రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్

## ఎపికి చెల్లించండి

≫ ల్సిన బకాయిల మొత్తాన్ని పరిగణనలోకి తీసుకోవాలని తెలంగాణ విద్యుత్ సంస్థలు కేంద్రానికి విజ్ఞప్తి చేశాయి. ఎపి విద్యుత్ సంస్థలు దీన్ని కోర్టు వెలుపల పరిష్కరించుకోవాలని భావిస్తే తెలంగాణ విద్యుత్ సంస్థలు పరిష్కారానికి సిద్ధంగా ఉందని స్పష్టం చేసింది. అయితే జూన్ 2017 వరకూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యుత్ సరఫరా జరిగిందని ఎపి విద్యుత్ సంస్థలు అంటున్నాయి. విద్యుత్ కొనుగోలు ఒప్పందంలోని నిబంధనల ప్రకారం 2021 డిసెంబర్ 31న ప్రిన్సిపల్‌గా 3,442 కోట్ల రూపాయలు, ఆలస్య చెల్లింపు సర్‌చార్జిగా 3,014 కోట్ల రూపాయలు బాకాయిలు ఉన్నాయని ఎపి సంస్థలు వాదిస్తున్నాయి. మరో పక్క తెలంగాణ విద్యుత్ సంస్థలు వివిధ సందర్భాల్లో తమ వాదనలు వినిపిస్తూ ఎపి జెన్‌కో చెల్లించాల్సిన బకాయిలను సరిచేసిన తర్వాత విద్యుత్ వినియోగం కింద ఎపి నుండి 12,532 కోట్ల రూపాయలమొత్తం బకాయిలు రావాల్సి ఉందని తెలంగా విద్యుత్ సంస్థలు తేల్చి చెబుతున్నాయి. రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణకు ఎపి జెన్‌కో ద్వారా అకస్మాత్తుగా విద్యుత్ సరఫరా నిలిపివేయడం, పిపిఎలను ఏకపక్షంగా రద్దు చేయడం వల్ల బయట మార్కెట్ నుండి అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు చేయాల్సి వచ్చిందని, వాస్తవంగా తెలంగాణ విద్యుత్ సంస్థలకు 12,532 కోట్ల నికర మొత్తాన్ని చెల్లించాల్సి ఉందని అంటున్నాయి. మొత్తంగా చూసు కుంటే 15వేలకోట్ల రూపాయలను ఎపి విద్యుత్ సంస్థలు బకాయిలు ఉండగా, అందులో తాము చెల్లించాల్సినబకాయిలు 3,441 కోట్ల రూపాయలను తీసేసినా, ఇంకా 12 వేల కోట్ల రూపాయలు రావాల్సి ఉందని తెలంగాణ విద్యుత్ సంస్థలు తేల్చిచెబుతున్నాయి. అంతేకాకుండా ప్రసుత్తం ఈ బకాయిల విషయై కోర్టులో కేసు పెండింగ్‌లో ఉందని, ఈ లోగా కేంద్రం ఎలా ఆదేశాలు జారీ చేస్తుందని తెంగాణ విద్యుత్ సంస్థలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి.



న్యూఢిల్లీలో సోమవారం నేషనల్ ఫార్మాసూటికల్ ప్రైసింగ్ అథారిటీ రజతోత్సవాలను జ్యోతివెలిగించి ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి మాండవీయ

# ప్యారీ షుగర్స్‌లో మరణ మృదంగం

≫ ప్రమాణాలు పాటించకుండా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. వరుస ప్రమాదాలకు నిలయంగా ప్యారీ షుగర్ ఫ్యాక్టరీ మారిందని, కనీస భద్రత ప్రమాణాలు పాటించకుండా నిర్వహిస్తున్న ప్యారీ షుగర్ ఫ్యాక్టరీని వెంటనే సీజ్ చేసి, కట్టుదిట్టమైన చర్యలు అనంతరం ఫ్యాకరీని తెరవాలని, జనసేన నాయకులు పంతం నానాజీ, తెలుగుదేశం నాయకులు వర్మ డిమాండ చేశారు.

ఈనెల 12వ తేదీన ఇక్కడే చోటు చేసుకున్న ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతి చెందిన ఘటన మరువక ముందే సోమవారం ఫ్యాక్టరీలో పనిచేస్తున్న గొల్లప్రోలు గ్రామానికి చెందిన రాగం ప్రసాద్ (45), కె.గంగవరం మండలం పామర్రుకు చెందిన పేరూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు (33) విధుల్లో ఉండగా సిపాన్‌కు బిగించిన గడ్డర్ ఊడి పడిపోవడంతో ఇద్దరు కార్మికులు మృతిచెందారు. మరో వ్యక్తి తీవ్ర గాయాలతో స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

సంఘటనా స్థలానికి చేరుకున్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. కార్మికులు ప్రాణాలకు విలువ లేకుండా భద్రత ప్రమాణాలు పాటించకుండా నిర్వహిస్తున్న ఫ్యాక్టరీని వెంటనే మూసివెయ్యాలని, మృతి చెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి యాభై లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

కార్మికులకు అండగా భాజాపా రూరల్ మండల అధ్యక్షుడు కాళ్ళ ధనరాజు, సిఐటియు నాయకులు మేడిశెట్టి వెంకట రమణ, తెదేపా, వామపక్ష పార్టీల నాయకులు పలువురు ఫ్యాక్టరీ వద్ద ఆందోళన వ్యక్తం చేశారు.

**ఫ్యాక్టరీపై చర్యలు తీసుకుంటాం:- ఎంపి వంగా గీతా విశ్వనాథ్**ఫ్యాక్టరీలో జరిగిన సంఘటన తెల్సుకున్న కాకినాడ ఎంపి వంగా గీతా విశ్వనాథ్ రూరల్ నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ కురసాల సత్యనారాయణ, వైసిపి నాయకులు గోపిశెట్టి బాబ్జి తదితరులతో కలిసి హుటాహుటీన ఫ్యాక్టరీకు చేరుకుని సమీక్షించారు. ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. బాధితులకు ధైర్యం చెబుతూ ఫ్యాక్టరీ భద్రత ప్రమాణాలపై వివరాలు సేకరించి తగు చర్యలు తీసుకుంటామని, ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్లక్ష్యం ఉంటే తగిన చర్యలు తీసుకుంటా మన్నారు. బాధితులకు తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

**ప్రమాదానికి గల కారణాలు సేకరిస్తున్నాం: కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా**

ప్రమాద సమాచారం తెల్సుకున్న జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ఫ్యాక్టరీని సందర్శించారు. ఫ్యాక్టరీలో వరుస ప్రమాదాలపై తగు చర్యలు తీసుకోవాలని, ప్రమాదానికి గల కారణాలు రిపోర్టు చెయ్యాలని అధికారులను ఆదేశించారు. కాకినాడ ఆర్డీఓ బివి రమణ మాట్లాడుతూ ఫ్యాక్టరీలోని భద్రతా చర్యలు అన్నీ తనిఖీ చేసి ప్రమాదానికి యాజమాన్యం నిర్లక్ష్యం అని రుజువు అయితే ఫ్యాక్టరీని సీజ్ చేస్తామని తెలిపారు. ఆమె వెంట అడిషనల్ ఎస్పి శ్రీనివాస్, రూరల్ మండల తహసీల్దార్ మురార్జీ ఉన్నారు.

## భారీ వర్ష సూచన

≫ పేర్కొంది. దీని ప్రభావంతో మంగళవారం శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, పశ్చిమగోదావరి, కృష్ణా, నెల్లూరు ఉమ్మడి జిల్లాలతో పాటు రాయలసీమలో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు, అక్కడక్కడ భారీ వర్షాలు కురస్తాయని విశాఖ వాతావరణ శాఖ తెలిపింది. పలు చోట్ల ఉరుములు, మెరుపులు కూడా సంభవిస్తాయి. బుధవారం నుంచి వర్షాలు తగ్గుముఖం పడనున్నాయని వాతావరణ శాఖ పేర్కొంది.

## అడుగుతాం

≫అంశాన్ని అజెండాలో చేర్చాలన్నారు. పోలవరం ప్రాజెక్ట్‌ను శరవేగంగా పూర్తిచేయడానికి కేంద్ర సహయ, సహకారాలు కోసం ప్రయత్నం చేయాలన్నారు. పోలవరం సత్వరం పూర్తి కావాల్సిన అవసరతను వివరించాలన్నారు. 2017-18 ధరల ప్రకారం సవరించిన అంచనాల మేరకు నిధులు ఇవ్వాలన్న మన వాదనను గట్టిగా విన్పించాలన్నారు. కేంద్ర జలసంఘం సాంకేతిక సలహా కమిటీ(టీఏసీ) నిర్ధారించినట్లు ప్రాజెక్ట్ నిర్మాణ వ్యయం రూ.55.656.87కోట్లు వ్యయాన్ని ఆమోదించాలన్నారు..రాష్ట్రప్రభుత్వంప్రాజెక్టు నిర్మాణానికి వ్యయం వ్యయం చేసిన రూ.2,863కోట్లును రీఎంబర్సుమెంటు చేయా లని డిమాండ్ గట్టిగా విన్పించాలన్నారు.ప్రాజెక్టును వేగంగా పూర్తి చేయడానికి రూ.10వేల కోట్లును అడ్‌హక్‌గా ఇవ్వాలని కోరాలన్నారు.ఇప్పటికే కేంద్రం దృష్టిలో పెట్టిన ఈ అంశాన్ని నిర్దిష్టకాలంలో అమలు చేయించాల్సిన అవసరాన్ని వివరించాల న్నారు. సహయ, పునరావాస(ఆర్‌అండ్‌ఆర్) ప్యాకేజీ కింద నిర్వాసితులకు చెల్లించాల్సిన పరిహారాన్ని ప్రత్యక్ష నగదు బదిలీ(డీబీటీ) రూపంలో చెల్లించాలని కోరాలన్నారు.దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా తాను రాష్ట్రంలో ఉండవలసి వున్నందున ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాద్ నేతృత్వంలో ప్రతినిధిబృందం జోనల్ సమావేశానికి హాజరవుతుందన్నారు. విద్యుత్తు శాఖామంత్రి పెద్దిరెడ్డి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సీఎస్ సమీర్‌శర్మ, వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి వై.శ్రీలక్ష్మి, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.


## ఒబెరాయ్ ప్రాజెక్టు

≫ ఆ సంస్థ రాష్ట్రంలో స్థాపించే ప్రాజెక్టలకు అవసరమైన అనుమతులన్నింటిని సింగిల్ విండో విధానంలో అమలు చేస్తామని,ఆ దిశలో అధికారులకు ఆదేశాలు ఇస్తున్నట్లు సీఎం జగన్ వెల్లడించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డితో ఒబెరాయ్ గ్రూప్ ప్రెసిడెంట్. సిఇఓ రాజారామన్ శంకర్ సిఎం క్యాంపు కార్యాలయంలో సోమవారం భేటీ అయ్యారు.ఈ సందర్భంగా ఎపిలో ఒబెరాయ్ గ్రూప్ హోటల్స్ ప్రణాళికలు గురించి సిఎం జగన్‌కు వివరించారు. ఇందుకు తమ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని సిఎం జగన్ స్పష్టం చేసారు. అధికారులకు ఈ ప్రాజెక్టల ఏర్పాటుకు అవసరమైన సహకారం అందివ్వాలని ఆదేశించినట్లు తెలిపారు.

## టిడిపి నేత చిరంజీవి

≫కతీతంగా ప్రతి ఒక్కరి అందే విధంగా చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి జగన్‌కు బిసీ,ఎస్సీ. ఎస్టీ, మైనార్టీలు తమ హృదయాల్లో చెరగని స్థానాన్ని ఇస్తున్నారన్నారు.2014 ఎన్నికల్లో 12 ఓట్లతో తాను ఎంఎల్ఏగా పోటీ చేసి అపజయం పాలయ్యానన్నారు.సీఎం జగన్ బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీల సంక్షేమానికి ఇస్తున్న ప్రాధాన్యతను చూసి, ప్రభావితుడను అయ్యానన్నారు.బిసి వర్గాలకు న్యాయం చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌కు అండగా నిలవాలనే ఉద్దేశంతో వైకాంగ్రెస్‌లో చేరానన్నారు. రాబోయే రోజుల్లో అధిష్టానం ఎటువంటి ఆదేశాలు ఇచ్చినా ,ఎలా వినియోగించుకున్నా అంకిత భావంతో పనిచేస్తానన్నారు.పార్టీ అనుమతినిస్తే వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానన్నారు.మంగళగిరి నారా లోకేష్ మళ్ళీ పోటీ చేసినా ఆయనకు ఓటమి తప్పదన్నారు.గత ఎన్నికల కన్నా ఎక్కువ మెజార్టీతో పార్టీ మంగళగిరి విజయం సాధిస్తోందన్నారు. సీఎం జగన్ ఎవ్వరిని అభ్యర్థిగా నిలిపినా కలిసి పనిచేసి వైకాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటామన్నారు. తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ అని చెప్పుకోవడమే తప్ప బిసిలకు చేసిందేమీ లేదన్నారు. అడుగడున బిసిలను అణచివేసేందుకు టిడిపి ప్రయత్నించిందన్నారు.బీసీలంటే చంద్రబాబుకు చులకన భావం ఉందన్నారు.టీడీపీని వదిలిన తరువాత ఎంతో సంతృప్తిగా ఉందన్నారు.బీసీలను వ్యవస్థకు వెన్నుముకగా గుర్తించిన వైఎస్సార్ కాంగ్రెస్‌లో చేరడం సంతోషాన్ని కలిగిస్తోందన్నారు.సీఎం జగన్ బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలంతా సీఎం జగన్ వెన్నుదన్నుగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో కర్నూల్ ఎంపీ డాక్టర్ సంజీవ్‌కుమార్, మంగళగిరి ఎంఎల్ఏ రామకృష్ణారెడ్డి, శాసనమండలి సభ్యుడు మురుగుడు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎపి బాస్కెట్ బాల్ అసోసియేషన్ చైర్మన్‌గా ఎంపి విజయసాయిరెడ్డి



**విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ బాస్కెట్ బాల్ అసోసియేషన్ చైర్మన్‌గా వైఎస్ఆర్సీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. దీనికి సంబంధించిన వివరాలు విజయసాయిరెడ్డి తన ట్విట్టర్‌లో పోస్ట్‌చేశారు. ఇటీవలే తాను బాస్కెట్ బాల్ సంఘం చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యానని విజయసాయి రెడ్డి తెలిపారు. జాతీయ క్రీడా దినోత్సవం రోజున ఆంధ్రప్రదేశ్ బాస్కెట్ బాల్ అసోసియేషన్ చైర్మన్ పదవీ బాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందని తెలిపారు. ఎపిలో బాస్కెట్ బాల్ క్రీడ సర్వతోముఖాభివృద్ధికి శక్తిమేర కృషిచేస్తానని అన్నారు. బాస్కెట్ బాల్‌ను భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన క్రీడల్లో ఒకటిగా మార్చడానికి గొప్ప ఆటగాళ్లను తయారు చేయడానికి శ్రమిస్తానని ఆయన తెలిపారు.

## పందిళ్లలో వేడుకలు

≫గింది. సమావేశంలో ముందుగా తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా భారతీయ జనతాపార్టీ నేతలు గిడుగు రామమ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైకాంగ్రెస్ పార్టీ పాలన విధానాలు వివక్షతో కూడుకుని ఉన్నాయన్నారు.హిందువులు ఏ కార్యక్రమం చేపట్టినా వినాయకునికి పూజ చేస్తారన్నారు. అటువంటి రాష్ట్రంలో వినాయక చవితి ఉత్సవాలపై జగన్ ప్రభుత్వం ఆంక్షలు విధించడం ఎంత వరకు సబబు అన్నారు.ఈ విధానాన్ని తమ పార్టీ వ్యతిరేకిస్తుందన్నారు. గతంలో కోవిడ్ పేరు చెప్పి హిందువుల పండుగలకు ఆంక్షలు పెట్టిందని ఆరోపించారు.వినాయక చవితికి ఫైర్, విద్యుత్తు.. పోలీసు అనుమతులు తీసుకోవాలని స్వయంగా డీజీపీ ప్రకటించారన్నారు. వినాయక చవితి ఉత్సవాలపై తాను సిఎం జగన్‌కు లేఖ రాసాన న్నారు. దీనిపై సిఎం జగన్ ఎందుకు స్పందించరని ప్రశ్నించారు.తమ పార్టీ నిర్వహించిన ఉద్యమాల కారణంగానే హిందు దేవాలయాలపై దాడులు ఆగాయన్నారు. తెలుగుదేశం హయంలో ఆలయాలు కూలకొడితే తాము కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలలో వ్యతిరేకించామన్నారు.అప్పుడు మాజీ దేవాదాయశాఖ మంత్రి వెల్లంపల్లి తమ పాటు పోరాటంలో పాల్గొన్నారన్నారు.ఇప్పుడు అవన్ని మరిచి. వైకాంగ్రెస్ పార్టీ నాయకులు ఏదేదో మాట్లాడుతున్నారన్నారు.రాజధాని అమరావతికి తమ ప్రభుత్వం పూర్తి మద్దతును ఇస్తోందన్నారు. జగన్ ప్రభుత్వ విధానాలపై తమ ప్రభుత్వం నిర్మోహ మాటంగా వ్యవహరిస్తోందన్నారు. ప్రభుత్వాన్ని ఎక్కడిక్కడ నిలదీస్తోందన్నారు. మద్యం, ఇసుక మాఫియా వెనుక ఎవ్వరి హస్తం ఉందో తమకు తెలుసునన్నారు. ఎపి మత్స్యకారులకు మంచి చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి వారిని దారుణంగా మోసం చేసారన్నారు.రైతులను బీమా, రవాణా చార్జీల పేరుతో ప్రభుత్వం దోపిడి చేస్తోందన్నారు.జగన్ ప్రభుత్వానికి భారతీయ జనతాపార్టీ మాత్రమే సరైన ప్రత్యామ్నయం అన్నారు.జగన్ ప్రభుత్వ వైఫల్యాలపై తమ పార్టీ అనేక ఉద్యమాలను నిర్వహించిందన్నారు. కరోనా వస్తే బిజెపి కార్యకర్తలు ఎంతో సేవచేసారు.తెలుగుభాషపై జగన్ ప్రభుత్వానికి కనీస గౌరవం లేదన్నారు. తెలుగు భాషా దినోత్సవరోజున ఇంగ్లీషులో ప్రకటన చేసారన్నారు.

కేంద్రమంత్రి అనురాగ్ ఠాగూర్ రాష్ట్రానికి వచ్చి జగన్ అవినీతిని ప్రశ్నించారన్నారు. ఆ వెంటనే జగన్ ఢిల్లీ వెళ్లి ప్రధానిని కలిసార న్నారు, రాష్ట్రంలో జగన్ ప్రభుత్వాన్ని నిలదీసే దమ్ము ఒక్క బిజెపికే ఉందన్నారు. భారతీయ జనతాపార్టీ నాయకులు జీవీయల్, సునీల్‌దేవ్‌ధర్, కన్నా లక్ష్మీనారాయణ, సత్య కుమార్, వాకాటినారాయణ రెడ్డి, మాధవ్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## పులస అత్యధిక ధర రూ. 23వేలు
### మత్స్యకారుల వలలో చిక్కిన వైనం



**యానాం, ఆగస్టు 29, కాకినాడ ప్రభాతవార్త బ్యూరో:** యానాం నియోజకవర్గం యానాంలో ఈ ఏడాది పులస అత్యధర పలికింది. సుమారు రూ.23వేల ధరకు పలకడంతో మత్స్యకారుడు ఆనందం వ్యక్తం చేశారు. గౌతమీ గోదావరిలో 2కిలోల బరువు గల పులస మత్స్యకారుల వలకు చిక్కింది. దీనికి స్థానిక రాజీవ్ రివర్ బీచ్ వద్ద జరిగిన వేలం పాటలో రూ.22వేలకు ధర పలికింది. పోనుమండ భద్రం అనే మత్స్యకారుడు దీనిని దక్కించుకున్నారు. దీనిని మార్కెట్లో అమ్మగా రూ.23వేలకు కొత్తపల్లికి చెందిన వెంకటేశ్వరరావు కొనుగోలు చేశాడు.

## ఉప్పొంగుతున్న కృష్ణమ్మ

≫ లను చూసేందుకు పర్యాటకుల రద్దీ పెరుగుతుంది. శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల గేట్ల ద్వారా 68,850 క్యూసెక్కుల నీరు, విధ్యుత్ ఉత్పత్తి ద్వారా 39,092 క్యూసెక్కుల నీరు,సుంకేసుల నుండి 90,222 క్యూసెక్కుల నీరు,హంద్రీ నుండి 4,905 క్యూసెక్కుల నీరు మొత్తం 2,03,069 క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చి చేరుకుంది. శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా ఉంటుంది.శ్రీశైలం రిజర్వయర్ సోమవారం సాయంత్రం 6గంటల సమయానికి నీటిమట్టం 884.20 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 210.9946 టియంసిలుగా నమొదు అయింది.

అదే విధంగా వచ్చిచేరుతున్న వరద నీటి ప్రవాహంతో తెలంగాణా రాష్ట్రం ఎడమ గట్టు జలవిధ్యుత్ కేంద్రాల్లో టి.ఎస్.జెన్-కో అదికారులు విధ్యుత్ ఉత్పత్తిని కోనసాగిస్తు ఉత్పత్తి అనంతరం దిగువకు 31,784 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది. అదే విధంగా శ్రీశైలం కుడిగట్టు జలవిద్యుత్ కేంద్రంలో ఉత్పత్తి చేస్తు 30,328 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.అదే విధంగా వచ్చిచేరుతన్న వరద నీటి ప్రవాహవేగం మరింత పెరిగితే జలశయం ఇంజనీర్లు క్రస్ట్‌గేట్ల ఎత్తును మరింత పెంచే అవకాశాలు ఉన్నాయి.

## వారం - వర్జ్యం

30-8-2022 మంగళవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
భాద్రపద మాసం, శుక్ల పక్షం, కార్తి మఖ
తదియ మ.2-04; హస్త రా.11-32
వర్జ్యం ఉ.7-36 ల 9-14
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది. విద్యార్థులకు శ్రేయస్కరం.

**వృషభం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. గృహ ప్రాప్తి.

**మిథునం:** అకారణంగా ఆందోళనకు లోనవుతారు. సాహితీ చర్చలు వాయిదా.

**కర్కాటకం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. చర్చలు ఫలిస్తాయి.

**సింహం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. చిరు వ్యాపారులకు సామాన్యం.

**కన్య:** దేవాలయాలు సందర్శిస్తారు. వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది.

**తుల:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. మిత్రులను కలుసుకుంటారు.

**వృశ్చికం:** భూ వివాదాలు తీరుతాయి. కుటుంబ ఖర్చులు పెరుగుతాయి.

**ధనుస్సు:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**మకరం:** దేశాంతర ప్రయాణ సూచన. దూర దృష్టితో ఆర్థిక ప్రణాళికలు రచిస్తారు.

**కుంభం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. తీర్థ యాత్రలు చేస్తారు.

**మీనం:** ఆరోగ్య సలహాలు పాటించండి. శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:29/08/22

DAY - SINGAM SERIES Dr No:150
1st Prize Rs.100000/- 982567
2nd Prize Rs.7000/- 91116
3rd Prize Rs.3500/-
08620 14786 16194 24720 49522
69316 79087 84227 92956 93525
4th Prize Rs.200/-
0034 2034 3796 5358 5529 5936 6366
6426 7260 7890
5th Prize Rs.100/-
1186 1757 3551 4471 5126 6265 6517
7055 7988 9634
6th Prize Rs.50/-
0006 1935 3680 5321 6687 8540 9571
0016 1971 3943 5596 6700 8543 9626
0019 2029 4065 5793 6844 8581 9673
0080 2067 4305 5860 6887 8796 9689
0299 2191 4446 5869 6896 8823 9745
0322 2722 4456 5910 7084 8908 9771
0602 2746 4482 5935 7452 8913 9800
0938 2774 4564 5952 7495 8914 9853
1085 2854 4651 5966 7899 8952 9873
1486 3008 4769 5981 7996 9015 9875
1491 3397 4818 6206 8076 9136
1789 3459 4844 6270 8090 9306
1806 3462 4893 6394 8212 9342
1823 3521 5104 6530 8379 9432
1836 3626 5267 6639 8425 9520

DAY - KUIL SERIES Dr No:150
1st Prize Rs.100000/- 698341
2nd Prize Rs.7000/- 89247
3rd Prize Rs.3500/-
01449 24142 40079 43563 46738
54221 64489 83855 86631 91519
4th Prize Rs.200/-
1593 1973 4920 5095 6009 6409 6947
8581 8632 9365
5th Prize Rs.100/-
0176 0993 3196 6315 7375 7411 7837
8154 8196 9507
6th Prize Rs.50/-
0028 1356 2874 4947 6304 7751 8896
0173 1384 3072 5053 6399 7839 9043
0174 1721 3079 5087 6513 7869 9054
0232 1773 3181 5182 6609 8049 9146
0269 1819 3186 5298 6643 8168 9241
0276 1852 3227 5309 6735 8210 9314
0456 1868 3233 5353 6742 8309 9479
0469 1874 3346 5360 6751 8334 9741
0621 1878 3522 5594 6769 8439 9829
0733 2333 4037 5612 6909 8461 9923
1025 2374 4045 5720 6993 8492
1096 2643 4319 6085 7450 8500
1155 2745 4435 6113 7451 8717
1194 2823 4728 6114 7627 8739
1347 2859 4942 6182 7730 8749

### ROSA DEER ROYAL MONDAY
DrawDate on:29/08/22

DAY - ROSA SERIES Dr No:150
1st Prize Rs.100000/- 752293
2nd Prize Rs.7000/- 69759
3rd Prize Rs.3500/-
02483 24286 25316 28691 37639
38505 44805 66225 87103 98276
4th Prize Rs.200/-
0008 3099 4700 5398 5734 5929 6634
7107 7211 8407
5th Prize Rs.100/-
0892 1216 1899 4296 4456 5055 5457
7404 8714 9879
6th Prize Rs.50/-
0009 1120 2663 4268 5625 7618 8720
0158 1180 2736 4518 5743 7695 8820
0235 1260 2954 4641 5764 7712 8949
0249 1263 3040 4840 5918 7751 8969
0366 1386 3077 4931 6192 7868 9482
0459 1455 3193 5047 6371 7973 9632
0465 1459 3332 5048 6465 8111 9707
0581 1489 3861 5100 6598 8246 9786
0597 1522 3876 5136 6659 8334 9790
0693 1960 3903 5198 6710 8412 9947
0797 2071 3949 5252 6848 8448
0814 2146 4014 5291 6872 8497
0944 2187 4023 5479 6992 8506
1007 2265 4080 5573 7010 8532
1036 2500 4176 5624 7518 8706

DAY - DEER SERIES Dr No:150
1st Prize Rs.100000/- 168159
2nd Prize Rs.7000/- 73592
3rd Prize Rs.3500/-
13550 36500 39789 55851 66480
68439 71795 72277 91006 98609
4th Prize Rs.200/-
0235 2166 3934 4358 4587 5870 6034
6801 8909 9886
5th Prize Rs.100/-
1244 1369 1908 3570 5374 5523 5537
5726 8497 8838
6th Prize Rs.50/-
0167 0910 2895 4909 6232 7793 8910
0350 0944 3297 4936 6437 7828 8968
0366 1218 3360 5002 6444 7830 9040
0407 1336 3428 5078 6487 7916 9657
0427 2051 3445 5175 6503 7932 9758
0473 2152 3450 5215 6596 7990 9766
0533 2337 3465 5252 6597 7999 9861
0554 2403 3589 5430 6598 8182 9952
0611 2413 3920 5463 6785 8312 9958
0692 2499 4089 5535 6787 8366 9969
0697 2589 4399 5745 6792 8515
0772 2661 4406 5752 6817 8603
0813 2773 4418 5826 7201 8627
0816 2794 4753 5907 7273 8745
0902 2877 4791 6169 7372 8786

### THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:29/08/22

DAY - THANGAM SERIES Dr No:150
1st Prize Rs.100000/- 261812
2nd Prize Rs.7000/- 25987
3rd Prize Rs.3500/-
06421 19671 22926 36687 39624
51033 52414 53474 72125 83860
4th Prize Rs.200/-
1177 1881 2568 2714 3332 5514 7231
8916 9631 9793
5th Prize Rs.100/-
0759 3618 4704 4734 4965 5286 5336
6298 6973 7080
6th Prize Rs.50/-
0041 1514 3489 5419 6130 7701 9283
0058 2048 3575 5553 6184 8113 9389
0121 2146 4051 5578 6263 8359 9429
0200 2272 4243 5607 6269 8499 9461
0235 2321 4319 5625 6286 8545 9470
0289 2386 4341 5629 6384 8649 9554
0307 2396 4526 5646 6394 8683 9652
0374 2544 4578 5683 6500 8763 9697
0377 2653 4639 5693 6533 8796 9752
0486 2747 4712 5701 6722 8962 9917
0504 2953 4774 5751 6826 9016
0660 3024 4791 5782 6931 9071
0722 3238 4848 5805 6972 9194
1326 3284 4925 6027 7524 9268
1424 3368 5221 6046 7530 9274

DAY - VAIRAM SERIES Dr No:9
1st Prize Rs.50000/- 837750
2nd Prize Rs.7000/- 73744
3rd Prize Rs.3500/-
12279 13122 15882 23989 26500
34696 49552 50077 54967 61802
4th Prize Rs.200/-
0289 0847 1273 2979 4646 6581 7055
7319 8729 9482
5th Prize Rs.100/-
1392 2253 2693 3172 5144 5525 6261
6309 6830 9321
6th Prize Rs.50/-
0174 2346 3645 5580 6529 7991 9282
0247 2366 3678 5604 6836 8008 9346
0251 2387 3738 5764 6931 8037 9463
0254 2479 3832 5843 7131 8203 9492
0367 2554 3997 5848 7320 8244 9571
1069 2989 4053 6015 7359 8352 9684
1305 3173 4093 6114 7408 8441 9722
1630 3185 4155 6161 7410 8655 9801
1682 3211 4224 6181 7525 8858 9885
1693 3286 4338 6184 7650 8956 9969
2005 3297 4933 6257 7696 9006
2012 3391 4998 6262 7828 9137
2105 3416 5002 6310 7871 9194
2180 3538 5321 6319 7907 9202
2298 3597 5541 6321 7933 9231

### NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:29/08/22

DAY - NALLANERAM SERIES Dr No:150
1st Prize Rs.50000/- 112272
2nd Prize Rs.7000/- 47678
3rd Prize Rs.3500/-
18579 21833 45341 58375 76773
82062 83078 89430 91520 91742
4th Prize Rs.200/-
0572 2390 3658 3670 4194 5311 5530
5568 5984 7114
5th Prize Rs.100/-
0667 0805 0878 1200 1578 2628 5748
6028 6582 9108
6th Prize Rs.50/-
0140 1687 2973 4113 5792 6953 8960
0376 1881 3007 4116 5809 7009 8977
0392 1896 3047 4261 5895 7302 9014
0575 2101 3269 4473 5913 7425 9190
0653 2298 3288 4714 5940 7461 9489
0858 2299 3347 4736 5959 7726 9573
0905 2527 3350 4835 6030 7807 9638
0946 2609 3583 5047 6050 7814 9869
1063 2616 3649 5280 6288 7846 9963
1204 2706 3801 5373 6317 7853 9999
1230 2755 3833 5439 6424 8339
1379 2815 3855 5510 6441 8706
1435 2882 3914 5676 6578 8756
1481 2884 4016 5758 6625 8828
1686 2908 4078 5764 6890 8853

DAY - MANI SERIES Dr No:9
1st Prize Rs.50000/- 215755
2nd Prize Rs.7000/- 27496
3rd Prize Rs.3500/-
09322 15444 38953 42510 42565
44241 56594 75189 76743 81476
4th Prize Rs.200/-
0622 1575 2711 3000 3727 5745 7064
8181 9558 9774
5th Prize Rs.100/-
0043 0273 0401 1657 2786 3048 4200
4815 7416 8653
6th Prize Rs.50/-
0278 1792 3393 4896 5598 7011 8828
0335 1919 3400 4920 5790 7080 8885
0424 2042 3661 4979 5909 7470 9001
0722 2047 3820 5008 6089 7525 9481
0896 2070 3846 5055 6165 7526 9548
0897 2224 3959 5111 6179 7864 9771
0989 2446 3999 5140 6269 7897 9831
1173 2568 4014 5164 6344 7900 9897
1289 2629 4173 5173 6365 8252 9925
1360 2636 4276 5196 6391 8312 9946
1411 2688 4369 5199 6422 8417
1634 2746 4477 5308 6468 8522
1654 2792 4482 5385 6529 8732
1655 2969 4662 5454 6635 8783
1716 3180 4774 5561 6842 8802

### KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:29/08/22

DAY - KUMARAN SERIES Dr No:150
1st Prize Rs.50000/- 726823
2nd Prize Rs.7000/- 23511
3rd Prize Rs.3500/-
01247 13820 19684 21329 47413
51873 67591 75830 80433 97906
4th Prize Rs.200/-
1150 1475 2727 3225 3656 4924 6044
7684 8890 9641
5th Prize Rs.100/-
0240 1697 2186 2446 2508 3175 5715
6538 9191 9741
6th Prize Rs.50/-
0007 1984 3077 5381 6445 7655 9056
0422 2048 3151 5524 6463 7833 9190
0486 2079 3326 5529 6469 8080 9282
0510 2109 3476 5562 6796 8183 9324
0550 2156 3758 5655 6812 8219 9412
0957 2225 4079 5673 7016 8229 9562
1185 2275 4154 5854 7044 8312 9645
1235 2517 4315 5894 7085 8323 9770
1241 2636 4348 5976 7118 8426 9862
1251 2647 4598 6003 7140 8608 9980
1371 2734 4630 6072 7240 8668
1452 2779 4700 6129 7287 8801
1687 2872 4903 6212 7336 8853
1779 2879 4986 6277 7386 8960
1807 2992 5034 6421 7437 9026

DAY - VISHNU SERIES Dr No:150
1st Prize Rs.50000/- 336668
2nd Prize Rs.7000/- 57983
3rd Prize Rs.3500/-
10596 12304 14892 17099 19385
23986 75963 78225 84075 87610
4th Prize Rs.200/-
0381 2498 2880 4890 6400 7010 8396
9227 9691 9873
5th Prize Rs.100/-
0711 1584 1785 3391 3880 5018 5245
7591 8260 9582
6th Prize Rs.50/-
0011 1433 3296 5022 6896 8212 9207
0169 1759 3409 5301 6943 8278 9212
0423 1845 3506 5310 6988 8302 9225
0475 2046 3513 5454 7006 8370 9291
0488 2137 3523 5583 7061 8415 9540
0502 2141 3530 5619 7131 8514 9689
0528 2269 3615 5892 7241 8594 9732
0550 2414 3617 6100 7399 8689 9818
0699 2492 3878 6252 7700 8703 9990
0891 2521 4301 6278 7923 8708 9993
0919 2695 4371 6462 7973 8740
0939 2791 4547 6532 7989 9074
1283 2899 4791 6644 8029 9108
1284 3110 4986 6669 8074 9127
1333 3253 5005 6890 8080 9136

### SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:29/08/22

DAY - SWARNALAXMI SERIES Dr No:150
1st Prize Rs.50000/- 139330
2nd Prize Rs.7000/- 39575
3rd Prize Rs.3500/-
17285 17958 28611 41535 52413
63864 74745 85934 96381 96569
4th Prize Rs.200/-
0325 1646 4269 4681 7825 8131 8145
8487 9398 9548
5th Prize Rs.100/-
0965 1198 1815 2325 3933 4265 4990
5891 8937 8947
6th Prize Rs.50/-
0154 1709 2736 4369 5450 6638 8741
0165 1895 2779 4401 5601 6858 8999
0212 1953 2796 4444 5626 7286 9093
0224 1982 2842 4477 5924 7403 9134
0635 2157 3218 4579 5957 7612 9390
0636 2164 3232 4730 5998 7654 9704
0651 2169 3475 4731 6005 7671 9728
0984 2183 3501 4782 6006 7673 9786
1149 2276 3712 4977 6102 7697 9826
1399 2377 3733 5054 6113 7736 9913
1412 2432 3820 5092 6120 7773
1538 2442 3957 5182 6213 8146
1597 2465 3965 5373 6464 8370
1653 2611 4063 5414 6486 8398
1679 2698 4193 5419 6509 8607

DAY - LION SERIES Dr No:9
1st Prize Rs.50000/- 984450
2nd Prize Rs.7000/- 16773
3rd Prize Rs.3500/-
16915 27240 38396 49546 51407
62795 63312 73620 84883 95501
4th Prize Rs.200/-
0527 1856 2628 2759 4422 4932 6478
8387 9144 9345
5th Prize Rs.100/-
1390 2706 2990 3284 5791 5896 7106
7767 9026 9067
6th Prize Rs.50/-
0044 1790 3038 4722 6390 7298 8714
0095 1892 3104 5010 6391 7364 9340
0162 1975 3621 5144 6547 7418 9370
0192 1998 3703 5156 6562 7647 9377
0305 2175 3816 5253 6598 7675 9439
0661 2201 3904 5665 6764 7722 9750
0818 2285 3912 5766 6784 7788 9798
0994 2535 4105 6056 6904 7973 9856
1013 2622 4194 6106 6946 8047 9905
1044 2631 4196 6151 6975 8057 9933
1144 2643 4238 6193 7043 8077
1151 2699 4344 6218 7044 8098
1286 2776 4556 6223 7091 8114
1553 2794 4572 6237 7224 8257
1692 2980 4680 6296 7291 8591

# సొంతింటి కలకు జగనన్న స్మార్ట్ టౌన్ షిప్‌లు

## ఏలూరులో 35 ఎకరాల్లో ఏర్పాటు కానున్న టౌన్‌షిప్ - రూ.20 కోట్లతో మౌలిక సదుపాయాలు

**ప్రభాతవార్త-ఏలూరు:** రాష్ట్ర ప్రభుత్వం జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ కార్యక్రమం ద్వారా మధ్య తరగతి ప్రజల సొంతింటి కలను నెరవేరుస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ళనాని అన్నారు. స్థానిక ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయంలో సోమవారం జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ ప్లాట్‌లను కొనుగోలు చేసిన వారికి ఈ-లాటరీ విధానంలో ప్లాట్‌లను కేటాయించి, పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆళ్ళనాని మాట్లాడుతూ సమాజంలోని ప్రతీ వర్గానికి సంక్షేమ పధకాలు అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహనరెడ్డికే దక్కుతుందన్నారు. పేదవారికి సొంత ఇల్లు అందించడంతో పాటు చాలీచాలని జీతాలతో కుటుంబాన్ని నెట్టుకొట్టున్న మధ్య తరగతి ప్రజలకు కూడా తక్కువ ధరలకే స్థలాన్ని, త్రాగునీరు, విద్యుత్, రోడ్లు, డ్రైయినేజీ, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాలను పూర్తి స్థాయిలో కల్పించి అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఇంత వరకు రాష్ట్రంలో ఇంత వరకు 6 జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ లేఔట్లు ఆమోదం పొందితే వాటిలో ఏలూరులో 35 ఎకరాల్లో ఏర్పాటు చేసిన జగనన్న స్మార్‌ట టౌన్ షిప్ ఒకటన్నారు. మొదటి విడతగా 46 మంది కొనుగోలుదారులకు ఈ-లాటరీ విధానం ద్వారా పూర్తి పారదర్శకంగా ప్లాట్‌ల కేటాయింపు జరుగుతుందన్నారు. ఈ లేఔట్‌లో 386 ప్లాట్లు బుక్ అయిపోయాయని, రూ.20 కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని ఆళ్ళనాని చెప్పారు. ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్‌పర్సన్ మధ్యాహ్నపు ఈశ్వరి బలరాం మాట్లాడుతూ బహిరంగ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో వున్న ధరలకన్నా జగనన్న స్మార్ట్ టౌన్ షిప్‌లో తక్కువ ధరకే మధ్య తరగతి వారికి ప్లాట్లు అందించడం జరుగుతుందన్నారు. జాతీయ రహదారికి ఆనుకుని వున్న స్థలంలోనే లేఔట్లు వేయడం జరిగిందని, ప్రజల నుండి మంచి స్పందన లభించిందన్నారు. ప్రైవేటు వెంచర్స్‌లో పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలు వుండవని, కాని జగనన్న స్మార్ట్ టౌన్ షిప్‌లో రూ.20 కోట్లతో మౌలిక సదుపాయాలు పనులు పూర్తి స్థాయిలో చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, డిప్యూటీ మేయర్ నూకపెయ్యి సుధీర్ బాబు, కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్.పెదబాబు, మున్నుల జాన్ గురునాథ్, ఏలూరు మార్కెట్ కమిటీ చైర్మన్ నెర్సు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణాలో సంక్షేమపథకాలే శ్రీరామరక్ష

**తిరుమల,ఆగస్టు 29ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణాముఖ్యమంత్రి కెసిఆర్ అమలుచేస్తున్న సంక్షేమపథకాలే ప్రభుత్వానికి శ్రీరామరక్షఅని ఖమ్మం ఎమ్మెల్యే రాములనాయక్ అన్నారు. తెలంగాణాప్రజలు రాష్ట్రంలో ప్రభుత్వం పనితీరుపట్ల సంతోషంగా వున్నారన్నారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు వెంకన్న తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఘనంగా ఆంధ్రప్రదేశ్ ధార్మిక పరిషత్ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం

**సచివాలయం ఆగస్టు29, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ధార్మిక పరిషత్ ఛైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం సోమవారం అమరావతి సచివాలయం రెండో బ్లాక్‌లో ఎంతో ఘనంగా జరిగింది. ఛైర్మన్, మెంబర్ సెక్రటరీతో కలుపుకుని మొత్తం 21 మంది సభ్యులతో కూడన ఆంధ్రప్రదేశ్ ధార్మిక పరిషత్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తూ జిఓఎంఎస్ నెం571ను ఈ నెల 13న జరీచేసిన విషయం విదితమే. సదరు ఉత్తర్వులకు అనుగుణంగా రాష్ట్ర ధార్మిక పరిషత్ ఛైర్మన్‌గా ఉప ముఖ్యమంత్రి, దేవాశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అనిల్ కుమార్ సింఘాల్ సభ్యులుగా,



దేవాదాయ శాఖ కమిషనర్ హరి జవహర్ లాల్ మెంబర్ సెక్రటరీగా మరో 16మంది సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. వేదపండితులు మంత్రోచ్చారణల మధ్య ఎంతో ఘనంగా జరిగిన ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో టీడీడీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎవి ధర్మారెడ్డి, వైఎస్సార్ జిల్లా పుష్పగిరి మఠాధిపతి జూమ్ కన్ఫరెన్సు ద్వారా ప్రమాణ స్వీకారం చేయగా మిగిలిన సభ్యులు భీమవరానికి చెందిన దంతులూరి జగన్నాథరాజుతో పాటు మిగిలిన వారు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ హిందూ మత ధర్మంపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమే ఈ ఆంధ్రప్రదేశ్ ధార్మిక పరిషత్‌ను ఏర్పాటు అన్నారు. తాను దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఈ ధార్మిక పరిషత్తును ఏర్పాటు చేయడం ఎంతో గర్వంగాను, సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.

# సిపిఎస్ రద్దుకై శాంతియుత నిరసనలు అడ్డుకోవడం సరైంది కాదు : ఎపిజెఎసి అమరావతి

**ప్రభాతవార్త-ఏలూరు:** ప్రభుత్వ ఉద్యోగులకు వైసిపి ప్రభుత్వం ఇచ్చిన సిపిఎస్ రద్దు హామీని అమలు చేయాలని కోరుతూ ఈ ఏడాది సెప్టెంబర్ 1వ తేదీన శాంతియుతంగా జరుపతలపెట్టిన నిరసన కార్యక్రమాన్ని అడ్డుకోవడం ఎంత వరకు సమంజసమని ఏపిజెఏసి అమరావతి జిల్లా చైర్మన్ కె.రమేష్ కుమార్ అన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులను దేశద్రోహుల్లా చూస్తుందని, ఉద్యమానికి సంబంధం లేని ఉద్యోగులకు సిఆర్‌పిసి 149 నోటీసులు ఎందుకు ఇస్తున్నారని మండిపడ్డారు. గత ఎన్నికల హామీల్లో భాగంగా వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తానని ప్రకటించి మూడున్నర సంవత్సరాలు గడిచినప్పటికీ కూడా నేటికీ కమిటీలతో, సమావేశాలతో ప్రభుత్వం కాలక్షేపం చేస్తుందని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో తమ నిరసనను శాంతియుతంగా తెలిపే హక్కు వుందని, శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును భారత రాజ్యాంగం కల్పించిందన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులకు జరిగిన అన్యాయానికి నిరసన తెలియజేస్తుంటే గృహ నిర్బంధాలు, నోటీసులు ఇవ్వడం, జిల్లా సరిహద్దుల వద్ద చెక్‌పోస్టులు, వాహన తనిఖీలు, బైండోవర్ కేసులు నమోదు చేయడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని కూడా ప్రజలకు అందించే ఉద్యోగులను ఇబ్బంది పెట్టే విధానాలను ప్రభుత్వం విడనాడాలని సూచించారు. పోలీసు శాఖలో కూడా 90 శాతం సిపిఎస్ ఉద్యోగులు వుంటారని, మనందరి కోసం శాంతియుతంగా జెఏసి, సిపిఎస్ సంఘాలు నిరసనలు తెలియజేస్తుంటే వాటిని అడ్డుకోవడం ఎంత వరకు సమంజసమనేది ఒక్కసారి పునరాలోచించాలని సూచించారు. ఇప్పటికైనా సిఎం వైఎస్.జగన్మోహనరెడ్డి ఈ విషయంలో జోక్యం చేసుకుని ఇచ్చిన హామీలు అమలు చేయడంతో పాటు సిపిఎస్ రద్దు చేస్తామని ప్రకటించాలని రమేష్ కుమార్ కోరారు.





## దన్నానపేట గ్రామంలో అనుమానాస్పదంగా ఇద్దరు మృతి

**రణస్థలం (శ్రీకాకుళం జిల్లా), ఆగష్టు 29ప్రభాత వార్త** శ్రీకాకుళం జిల్లాలోని రణస్థలం మండల కేంద్రం జెఆర్‌పురం పంచాయతీ దన్నానపేట గ్రామంలో సోమవారం ఇద్దరు అనుమానస్పదంగా మృతి చెందారు. సమాచారం అందుకున్న జెఆర్‌పురం ఎస్ఐ రాజేష్ హుటాహుటీనా సంఘటన స్థలానికి చేరుకున్నారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దన్నానపేట గ్రామానికి చెందిన పొగిరి సీతమ్మ (34) తన ఇంటో అనుమానస్పదంగా మృతి చెందగా అదే ఇంటిలో మండలంలోని అల్లివలస గ్రామానికి చెందిన దుమ్ము అమ్మోరు (36) ఉరివేసుకొని అనుమానస్పద రీతిలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వివాహేతర సంబందమే ఇందుకు కారణంగా అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. మృతులు అమ్మోరుకు భార్య, ఇద్దలు ల్లలుండగా, మృతురాలికి ఒక కుమారుడు ఉన్నాడు. మృత దేహాలను పోస్టు మార్టం నిమిత్తం శ్రీకాకుళం జిల్లా సర్వజన ఆసుపత్రికి తరలించారు. జెఆర్‌పురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## టిటిడి ఉద్యోగుల సొంతింటి కల సాకారం!

### - తిరుపతి వడమాలపేట అరణ్యం గ్రామాన్ని సందర్శించిన లబ్ధిదారులు

**తిరుమల,ఆగస్టు 29ప్రభాత వార్తప్రతినిధి:** సుదీర్ఘకాలంగా దాదాపు మూడుదశాబ్దాలకుపైగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగులకు సొంతింటిని నిజంచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు తిరుపతి జిల్లా వడమాలపేటమండలం అరణ్యంప్రాంతంలోని సుమారు 300 ఎకరాలు భూమిని సోమవారం ఉదయం టిటిడి ఉద్యోగులు సందర్శించారు. డిప్యూటీ ఇఓ దామోదరం నేతృత్వంలో సుమారు 2వేలమందికిపైగా ఉద్యోగులు ఆ ప్రాంతానికి చేరుకుని తమకు ఇళ్ళస్థలాల కోసం కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ఆనందం వ్యక్తం చేశారు. టిటిడిలో ఇళ్ళస్థలాలకోం 7,100మంది ఉద్యోగులు దరఖాస్తుచేసుకున్నారు. ఒక్కో ఉద్యోగి 50వేలరూపాయల నుంచి 6.50లక్షల రూపాయల వరకు నగదు చెల్లించారు. ఇలా 61,63కోట్లు రూపాయలు నాలుగునెలల క్రిందట టిటిడి పాలకమండలి ఉద్యోగుల తరపున జిల్లా యంత్రాంగానికి అందించింది. అయితే నాలుగునెలల క్రిందటే ఈ స్థలాలు టిటిడి ఉద్యోగులకు అప్పగించాల్సి ఉంది. కొన్ని కారణాల వల్ల జాప్యం జరిగింది. తాజాగా ఇంటి స్థలాలకు నగదు చెల్లించిన అర్హులైన టిటిడి ఉద్యోగులు వెయ్యిమందికిపైగా సోమవారం ఉదయం తిరుపతి నుంచి వాహనాల్లో బయలుదేరి వడమాలపేటమండలం అరణ్యం ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడ స్థలాలు పరిశీలించి వారికి కేటాయించిన ఇంటిపట్టాలు త్వరలోనే అందుకోనున్నారు. గత వారం "వార్త"దినపత్రికలో ఉద్యోగుల ఇళ్ళస్థలాల కేటాయింపుకు ప్రభుత్వం సిద్ధం అనే ప్రత్యేక కథనం వెలువడింది. దీనిపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి తమవంతు కృషి చేశారు. తిరుపతి జిల్లా వడమాలపేటమండలం అరణ్యంపాదిరేడు ప్రాంతంలో టిటిడికి కేటాయించిన సుమారు 300 ఎకరాలు భూమిని ఉద్యోగులకు పట్టాల రూపంలో అందించేందుకు సిద్ధమైంది.

## విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణఅంశంపై దాఖలైన పిటిషన్ విచారించిన హైకోర్టు

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను సవాల్ చేస్తూ సీబీఐ మాజీ అధికారి జెడి లక్ష్మీనారాయణ దాఖలు చేసిన పిటిషన్‌పై ఏపీ హైకోర్టు సోమవారం విచారణ జరిపింది. ఈ కేసులో ఫిర్యాది లక్ష్మీనారాయణ తరుపున న్యాయవాది యలమంజుల బాలాజీ వాదిస్తూ ప్రైవేటీకరణ రాజ్యాంగంలోని ఆర్టికల్21కి పూర్తి విరుద్ధమని హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు. 22వేల ఎకరాలు స్టీల్ ప్లాంట్ కోసం తీసుకున్నప్పటికి, ఒప్పందాలు, నిబంధనలను అనుసరించి 9.200 మంది రైతులకు ఇప్పటి వరకు ఉద్యోగాలు ఇవ్వలేదని హైకోర్టుకు తెలిపారు. రైతుల కుటుంబాల్లో నాలగవతరం వచ్చినా ఉద్యోగాలు ఇంకా ఇవ్వలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఈ కేసులో వాదించిన అడ్వోకేట్ జనరల్ రామ్ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ప్రభుత్వం వ్యతిరేకిస్తోందని స్పష్టం చేసారు.

ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన వైఖరితో ఉందని వివరించారు. ప్రైవేటీకరణకు ప్రత్యామ్నాయంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక మార్గాలను కుడా కేంద్రానికి ప్రతిపాదించిందని వివరించారు.

ఈ కేసులో ఇప్పటి వరకు కౌంటర్లు వేయని కేంద్రం, ఆర్ఐఎన్ఎల్, రాష్ట్ర ప్రభుత్వం, వైజాగ్ స్టీల్ ప్లాంట్ కౌంటర్లు దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశాలను జారీ చేసింది. కేసు విచారణను సెప్టెంబరు21కి వాయిదా వేసింది.

# మిలీనియంమార్చ్‌కు ముందే ఉద్యోగుల అరెస్టులపై తిరుపతిలో అలజడి



**తిరుపతి,ఆగస్టు 29ప్రభాతవార్తప్రతినిధి:** సిపిఎస్‌పై ప్రభుత్వం ఇచ్చిన మాటతప్పిందనే ఆరోపణలతో ప్రభుత్వ ఉద్యోగులు సెప్టెంబర్ 1న ఛలో విజయవాడ కార్యక్రమానికి పిలుపునివ్వడంతో తిరుపతి, చిత్తూరుజిల్లాల నుంచి టిటిడి ఉద్యోగులు, ఉపాధ్యాయసంఘాలు, ఇతర ఉద్యోగులు మిలీనియంమార్చ్‌కు వెళ్లనివ్వకుండా ముందస్తు అరెస్టులు చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల హక్కుగా భావిస్తున్న సిపిఎస్‌పై గతంలో ప్రతిపక్షంలో ఉన్న వైఎస్ఆర్‌కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే ఉద్యోగులకు మేలైన పథకాలు, విధానాలు అమలుచేస్తామని ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట ఇచ్చి, ఇప్పుడు తప్పారని ఆరోపిస్తున్నారు. ఉద్యోగుల సిపిఎస్ సాధనకు సెప్టెంబర్ 1న ఛలో విజయవాడ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఉద్యోగులు, ఉద్యోగసంఘాల నేతలు విజయవాడకు వెళ్లకుండా ఎక్కడివారిని అక్కడే అడ్డుకుని, అదుపులోకి తీసుకునే చర్యలు రెండు రోజులు ముందే పోలీసులు మొదలుపెట్టారు. టిటిడి ఉద్యోగసంఘాల నేతలు ముందుగానే తమతమ చరవాణిలను స్విచ్‌ఆఫ్‌చేసినా పోలీసులు వారిని షాడోపార్టీల్లాగా వెంబడించారు. 31వతేదీ వినాయకచవితి పర్వదినం అయినా ఉద్యోగులు ముందుగానే విజయవాడకు చేరుకుంటారనే సమాచారంతో పోలీసులు రెండు రోజులు ముందే ఉద్యోగులను అదుపులోకి తీసుకున్నారు. ఇలా సోమవారం ఉదయం పలువురు ఉద్యోగులు తమ విధులకు వెళ్లకుండా ఛలో విజయవాడకు వెళతారనే నెపంతో

### ప్రభుత్వంపై ఉద్యోగనేతల ఆగ్రహం

ఎక్కడివారిని అక్కడ నోటీసులిచ్చి అదుపులోకి తీసుకున్నారు. ప్రధానంగా టిటిడి ఉద్యోగసంఘాల నాయకులు చీర్లకిరణ్, వంకీపురం పవన్, ఇంకా బయటిప్రాంతాలనుంచి తిరుపతి, తిరుమలలో విధులు నిర్వహించేందుకు వస్తున్న టిటిడి ఉద్యోగులను పోలీసులు వెంబడించి మరీ అదుపులోకి తీసుకున్నారు. దీంతో తిరుపతిలో అలజడి మొదలైంది. ప్రభుత్వం ఉద్యోగుల హక్కును కాలరాస్తోందని, తమకు న్యాయబద్ధంగా అమలుచేయాల్సిన సిపిఎస్‌ను సొంత చట్టంగా మార్చుకుని మార్పులుచేస్తోందని విమర్శించారు. మాకు ఫెన్షన్ కావాలని ఉద్యోగులు ముక్తకంఠంతో నినదిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు, ఉద్యోగులు 1.94లక్షలమంది, టిటిడి ఉద్యోగులు 3వేలమంది, ఆర్టీసి ఉద్యోగులు 50వేలమంది, సచివాలయ ఉద్యోగులు లక్షమంది వరకు మొత్తం 3.50లక్షలమంది ఉద్యోగులు సిపిఎస్ కోసం పోరాటం చేస్తున్నారని అన్నారు. తమను విజయవాడలో మిలీనియంమార్చ్‌కు పోకుండా ముందస్తుగా ఇలా అదుపులోకి తీసుకుని భయపెట్టడం మంచిదికాదని మండిపడుతున్నారు. కాగా సెప్టెంబర్ 1వతేదీ విజయవాడకు వెళ్లనీయకుండా ముందుగానే అదుపులోకి తీసుకున్న ఉద్యోగులను సోమవారం రాత్రి వరకు పలు పోలీసుస్టేషన్‌లలోనే ఉంచారు. మరికొంతమంది ఉద్యోగులు, ఉద్యోగసంఘాల నాయకులను మంగళవారం కూడా అదుపులోకి తీసుకునే సమాచారం ఉంది. ఇప్పటికే కొందరు ఉద్యోగులు కంటపడకుండా ఉన్నా వారి ఇళ్ళకు వెళ్లి పోలీసులు ముందస్తు నోటీసులు ఇవ్వడం కొసమెరుపు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు దాటినా తమ న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వం నెరవ్చేలేదని ఉద్యోగులు మండిపడుతున్నారు.

## గదుల కాషన్ డిపాజిట్‌పై దుష్ప్రచారం

### టిడిపి ఎమ్మెల్సీ బిటెక్ రవిపై పోలీసు కేసు


**తిరుమల,ఆగస్టు 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వచ్చిన భక్తులు గదులు పొందినపుడు కాషన్‌డిపాజిట్ వసూలుచేస్తున్న టిటిడి, గదులు ఖాళీచేసిన తరువాత భక్తుల ఖాతాల్లోకే ఆ నగదు జమఅవుతోంది. అయితే దీనిపై ఇటీవల టిడిపి ఎమ్మెల్సీ బిటెక్ రవి దుష్ప్రచారం చేయడాన్ని టిటిడి అదికారులు ఖండిస్తూ తిరుమల 2టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం ఉదయం వసతికల్పన విభాగం ఓఎస్‌డి రామకృష్ణ బిటెక్‌రవిపై పోలీసులకు పిర్యాదు చేయడం సంచలనంగా మారింది. భక్తుల గదుల కాషన్‌డిపాజిట్ సొమ్మును రాష్ట్రప్రభుత్వం వినియోగించుకుంటోందని, ఈ కారణంగానే ఆలస్యంగా భక్తుల ఖాతాల్లోకి చేరుతోందని దుష్ప్రచారం చేయడం వాస్తవం కాదన్నారు. భక్తులు దీన్ని నమ్మవద్దని, కాషన్ డిపాజిట్ సొమ్మును భక్తుల ఖాతాల్లోనే జమచేయడం జరుగుతుందన్నారు. గదిని ఖాళీచేసిన తరువాతిరోజు మద్యాహ్నం 3గంటల లోపు కాషన్ డిపాజిట్ రీఫండ్ అర్హత స్టేట్‌మెంట్‌ను ఆధీకృత బ్యాంకులు ఫెడరల్‌బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులకు పంపడం జరుగుతుందన్నారు. ఈ బ్యాంకుల అధికారులు అదరోజు అర్థరాత్రి 12గంటలలోపు బ్యాంకుల పనిదినాల్లో సంబంధిత మర్చంట్‌సర్వీస్‌కు పంపుతారన్నారు. మర్చంట్‌సర్వీస్ వారు మరుసటిరోజు ఖాతాదారుని బ్యాంకు అకౌంట్‌లకు పంపడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆర్‌బిఐ నిబంధనల మేరకు బ్యాంకు పనిదినాల్లో 7రోజుల్లో కాషన్‌డిపాజిట్ రీఫండ్ చేయాల్సి ఉంటుందని, ఈ ఏడాది జులై 11నుంచి నాలుగైదురోజుల్లో రీఫండ్ చేరేవిధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రప్రభుత్వం, టిటిడి వినియోగించుకుంటున్నాయని ఆరోపించడం అర్థరహితమన్నారు. ఇదిలా వుండగా గతంలో తాను తిరుమలకు స్వామివారి దర్శనార్థం వచ్చినపుడు గదిని పొందితే ఆ రీఫండ్ ఇప్పటివరకు రాలేదని ఆరోపించడం కొసమెరుపు.

## కష్టకాలంలో సీనియర్లు కాంగ్రెస్‌తోనే ఉండాలి

### గులాంనబీ ఆజాద్ సహనంతో వేచిచూడాలి

### తిరుమలలో మాజీమంత్రి పల్లంరాజు

**తిరుమల.ఆగస్టు 29ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నో సంవత్సరాలు దేశాన్ని పరిపాలించిన అనుభవం ఉన్న కాంగ్రెస్ పార్టీతో అనుబంధం ఉన్న సీనియర్ నాయకులు కష్టకాలంలో పార్టీతోనే ఉండాలని మాజీమంత్రి పల్లంరాజు కోరారు. ఈ దేశఅభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ కూడా కంకణబద్ధంగా వ్యవహరిస్తోందన్నారు. పార్టీలో నలభైసంవత్సరాలు అనుభవం, సీనియార్టీ ఉన్న, మంత్రి పదవుల్లో కొనసాగిన గులాంనబీ అజాద్ పార్టీవీడి వెళ్ళడం దురదృష్టకరమని, ఆయన కూడా కొద్దిసహనంతో వేచిచూసుంటే మంచిదని అన్నారు. ఈ మధ్య ఉదయపూర్‌లో కాంగ్రెస్‌పార్టీ సమావేశం జరిగిందని, కాంగ్రెస్ పార్టీని బలపరచాలని అందరూ కలిసి నిర్ణయం తీసుకున్నామన్నారు. త్వరలో రాహుల్‌గాంధీ దేశవ్యాప్తంగా పాదయాత్ర చేపడుతున్నారని, కులమతాల మధ్య తారతమ్యం లేకుండా ఐక్యత తీసుకురావడం ముఖ్యమని పల్లంరాజు సూచించారు. ఇదే ముఖ్య ఉద్దేశ్యంతో రాహుల్ పాదయాత్ర సాగుతుందన్నారు. ఈ మధ్య బిజెపి ప్రభుత్వం ప్రజలు ఎన్నుకున్న కాంగ్రేస్సేతర ప్రభుత్వాలను కూల్చేందుకు వెనుకాడటం లేదని, కర్నాటక, మధ్యప్రదేశ్‌తోబాటు మహారాష్ట్రలో కూడా చూశామని అన్నారు. ఇప్పుడు మా జార్ఖండ్‌లో కూడా బిజెపి ప్రయత్నాలు చేస్తోందని మండిపడ్డారు. ఇది చాలా దురదృష్టకరమైన విషయమన్నారు. మనది ప్రజాస్వామ్యదేశమని, ప్రజాస్వామ్యంలో ఉన్న వ్యవస్థలపై ప్రజలకు నమ్మకం కోల్పోతే అది చాలా హానికరమని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ఇడి, సిబిఐని వాడుకుని ప్రభుత్వాలను కూలదోస్తోందని అన్నారు.



మునుగోడును రాజగోపాల్‌రెడ్డి వ్యక్తగత అభిప్రాయాలతో పార్టీని వీడారని, అయితే మునుగోడు ప్రజలు కాంగ్రెస్‌తోనే ఉన్నారని పల్లంరాజు ధీమా వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం శ్రీవారిని విఐపి బ్రేక్ దర్శనంలో పల్లంరాజు శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి సేవలో సినీనటులు



**తిరుమల,ఆగస్టు 29ప్రభాతవార్త ప్రతినిధి:** సీనియర్ సినీనటుడు విజయకుమార్, కుటుంబ సభ్యులు జూనియర్ శ్రీదేవిచ రుక్మిణి, భరత్ కలిసి సోమవారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆలయంలోనికి చేరుకున్న వీరంతా తొలుత ధ్వజస్తంభం మొక్కారు. అనంతరం ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు వెంకన్న తీర్థప్రసాదాలు అందజేశారు.

# వినాయక ఉత్సవాల్లో ప్రత్యేక ఆంక్షలు విధించలేదు : ఎస్పీ



**ప్రభాతవార్త-ఏలూరు** ఈ నెల 31వ తేదీన ఏలూరు జిల్లా వ్యాప్తంగా నిర్వహించే గణేష్ ఉత్సవాల్లో ఎటువంటి ప్రత్యేకమైన ఆంక్షలు విధించలేదని జిల్లా ఎస్పీ ఎం.రాహుల్‌దేవ్ శర్మ స్పష్టం చేశారు. వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించే కమిటీ పలు జాగ్రత్తలు పాటించి ఆహ్లాదకరమైన వాతావరణంలో చవితి ఉత్సవాలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. వినాయక చవితి సందర్భంగా మండపాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఎస్పీ ఉత్సవ కమిటీలు, నిర్వాహకులకు సూచించారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని వివిధ గ్రామాల్లో జరిగే చవితి ఉత్సవాలకు సంబంధించి ముందస్తు అనుమతి పొందాలని చెప్పారు. అదే విధంగా ఎలక్ట్రికల్, మునిసిపల్, పంచాయతీ శాఖల అధికారుల నుండి కూడా అనుమతులు పొందాలన్నారు. గణేష్ విగ్రహాలను ప్రైవేటు స్థలాల్లో ఏర్పాటు చేసే వాళ్ళు ఆ స్థలం యజమాని అనుమతి తప్పనిసరిగా పొందాలన్నారు. వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించే నిర్వాహకులు బలవంతపు వసూళ్ళకు పాల్పడకూడదని, ఆయా మండపాల వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తగిన రక్షణ ఏర్పాట్లు చేయాలన్నారు. మండపాల వద్ద మైక్ అనుమతి పొందాల్సిన వాళ్ళు సంబంధిత పోలీస్ అధికారులు అనుమతి పొందాలని, శబ్ద కాలుష్యం వెదజల్లే మైకులను ఉపయోగించకూడదన్నారు. ప్రతి రోజు ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల లోపు మాత్రమే ఒక సౌండ్ బాక్సును ఉపయోగించాలని చెప్పారు. గణేష్ ఉత్సవాల్లో కాలుష్యం వెదజల్లే, అగ్ని ప్రమాదాలకు కారణమయ్యే బాణాసంచాను ఉపయోగించరాదన్నారు.

గణేష్ ఉత్సవాల కోసం విగ్రహాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ సూచించారు. గణేష్ విగ్రహాల నిమజ్జనం ఎప్పుడు చేస్తారు, ఎక్కడ చేస్తారు, ఊరేగింపు నిర్వహించే రూట్ మ్యాప్‌లను ముందుగా సంబంధిత పోలీస్ స్టేషన్లలో తెలియజేయాలని, ఎటువంటి ప్రమాదాలు, ఘర్షణలు, గందరగోళ వాతావరణం నెలకొనకుండా ప్రశాంతమైన వాతావరణంలో చవితి ఉత్సవాలను జరుపుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా వాసులందరికీ ఎస్పీ శర్మ వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యుత్ టారీఫ్‌లో ఎలాంటి మార్పులు లేవు : ఎస్ఇ శ్యాంబాబు

**ప్రభాతవార్త-ఏలూరు:** ఈ నెల 31వ తేదీన జరిగే వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసే మండపాలకు ఎటువంటి అదనపు విద్యుత్ ఛార్జిలను పెంపుదల చేయలేదని ఏపిఈపిడిసిఎల్ ఎస్ఇ జి.శ్యాంబాబు స్పష్టం చేశారు. వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసే కమిటీలు, భక్తులు విద్యుత్ శాఖ నిబంధనల మేరకు తాత్కాలిక కనెక్షన్లు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం వినాయకచవితి మండపాలకు గతంలో మాదిరిగానే 2014వ సంవత్సరం నుండి వున్న టారీఫ్‌నే కొనసాగిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ తూర్పు, దక్షిణ మధ్య విద్యుత్ పంపిణీ సంస్థల సిఎండిలు కె.సంతోషిరావు, జె.పద్మా జనార్ధనరెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఇదే టారీఫ్ అమలులో వుందని చెప్పారు. 1000 వాట్స్‌కి రూ.2,400లు, 1,500 వాట్స్‌కి రూ.3,150లు, 2000 వాట్స్‌కి రూ.3,900, 2500 వాట్స్‌కి రూ.4650లు, 3000 వాట్స్ కి రూ.5,400లు, 3500 వాట్స్‌కి రూ.6,150లు, 4000 వాట్స్‌కి రూ.6,900లు, 5000 వాట్స్‌కి రూ.8,400లు చెల్లించి తాత్కాలిక విద్యుత్ కనెక్షన్లు తీసుకోవాలని సూచించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ప్రజారోగ్య మరియు పురపాలక సాంకేతిక శాఖ
సంఖ్య: ఒకటి/2022-23 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు తేది:23.08.2022
పనిపేరు: పొన్నూరు మునిసిపల్ పరిధిలో Temporary Water Supply arrangements పనులు చేపట్టుట గురించి. అంచనా విలువ: రూ.20,57,908/-. ఆన్‌లైన్ ద్వారా టెండరు స్వీకరించుటకు ఆఖరి తేదీ:08.09.2022, సా.5 గం. మరియు టెండర్ ఓపెనింగ్ తేదీ: 08.09.2022, సా.5.05 లకు. వివరాలను www.apeprocurement.gov.in లో పొందవచ్చును.
సం/-.సాంకేతిక కార్యనిర్వహణాధికారి, ప్రజారోగ్య విభాగము, గుంటూరు.
DIPR.No. 5706/CL/Advt/1/1/2022-23 తేది: 29.08.2022

వార్త


మనిషి పరిపూర్ణత అతని ఆస్తులలో ఉండదు, అతని స్వభావంలో ఉంటుంది.
-మహాత్మాగాంధీ

# అక్రమార్కులకు గుణపాఠం!

పర్యావరణాన్ని పరిరక్షిస్తూ కాలుష్య రహిత దేశంగా తీర్చిదిద్దాలని ఒకపక్క పాలకులు స్వచ్ఛభారత్ లాంటి కార్యక్రమాలు చేపడుతూ శక్తివంచన లేకుండా కృషి చేస్తుంటే మరొకపక్క కొందరు అధికారులు, దళారుల అవినీతి, ఆశ్రితపక్షపాతంతో దేశ ప్రతిష్టకే మచ్చతెస్తున్నారేమోనని పిస్తున్నది. దేశ రాజధాని ఢిల్లీ సమీపంలో నోయిడాలో అక్రమంగా నిర్మించిన అత్యంత ఎత్తైన జంటభవనాలను ఆదివారం మధ్యాహ్నం విజయవంతంగా కూల్చివేశారు. ఈ భవనాల కూల్చివేత దేశమంతా ఆసక్తిని పెంచింది. కేవలం పన్నెండు సెకండ్ల వ్యవధిలో అత్యంత భారీ భవనాలు రెండూ ధూళివ్యర్థాలుగా మారిపోయాయి. 'వాటర్‌ఫాల్ ఇంప్లోజన్' అనే ప్రత్యేక విధానంలో ప్రతిష్టమైన భద్రత మధ్య ఈ భవనాలను ప్రపంచవ్యాప్తంగా ప్రసారమాధ్యమాల్లో కోట్లాది మంది వీక్షిస్తుండగా నేల మట్టం చేశారు. భారతదేశానికి సంబంధించినంతవరకు అతిపెద్ద కూల్చివేతగా పేర్కొనవచ్చు. ఢిల్లీ శివారులోనే నోయిడాసెక్టార్ 93ఎలో నోయిడా ఆథారిటీ సూపర్‌టెక్ అనే రియాల్టీ సంస్థకు 2004లో 48వేల260 చదరపు మీటర్ల స్థలాన్ని కేటాయించింది. అందులో ఎంరాల్డ్‌కోర్ట్ అనే హౌసింగ్ సొసైటీ నిర్మాణానికి సూపర్‌టెక్ సంస్థ సమర్పించిన భవన నిర్మాణ ప్రణాళికకు 2005లో అనుమతి లభించింది. ఆ అనుమతి ప్రకారం అక్కడ జిపిఎస్9 పద్ధతిలో పద్నాలుగు టవర్లు నిర్మించాల్సి ఉంది. కానీ ఆ తర్వాత కేటాయించిన భూమి విస్తీర్ణాన్ని పెంచడం, అదనంగా టవర్లకు అనుమతి ఇవ్వడం చకచక జరిగిపోయింది. ఈ క్రమంలో నోయిడా ట్విన్‌టవర్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ రెండింటిని ముందుగా ఒకటో టవర్‌కు ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశంలో నిర్మించేందుకు సంస్థ సిద్ధమైంది. అయితే అంతకుముందే ఆ ఖాళీ ప్రదేశంలో తోటలు పెంచు తామని గ్రీన్ ఏరియాగా ఉంచుతామని ప్రకటించి అనుమతులు పొందడంతో సొసైటీవాసులు ట్విన్‌టవర్ల నిర్మాణానికి అభ్యంతరం చెప్పడంతో వివాదం మొద లైంది. అన్ని స్థాయిల్లోనూ అధికారులకు ఫిర్యాదు చేసి ఫలితం లేకపోవడంతో ఈ ఉల్లంఘనపై 2012 అలహాబాద్ కోర్టును సొసైటీవాసులు ఆశ్రయించారు. రికార్డు పరిశీలించిన అలహాబాద్ కోర్టు 2014లో కూల్చి వేయాలని ఆదేశాలు ఇచ్చింది. ఆ తర్వాత నిర్మాణ సంస్థ సుప్రీంకోర్టుకు వెళ్లినా అలహాబాద్ కోర్టు తీర్పునే సమర్థించి మూడు నెలల్లోగా కూల్చి వేయాలని సుప్రీంకోర్టు 2021 ఆగస్టు 31న తీర్పు చెప్పింది. మొత్తానికి కోర్టు వివాదాలన్నీ దాటుకొని మొన్న ఆదివారం కూల్చివేత ప్రక్రియ నిర్విఘ్నంగా ముగిసింది. ఈ న్యాయపోరాటం వెనుక సొసైటీవాసులు అందరి సహాయసహకారాలున్నా నలుగురు వృద్ధులు ముందుండి నడిచారు.


వ్యవస్థ ఎంత లోపభూయిష్టంగా ఉందో ఈ భవనాల నిర్మాణం చెప్పకనే చెబుతున్నది. ఆ భవన నిర్మాణం ఒక్క రోజులో, ఎవరికి తెలియకుండా రహస్యంగా జరగలేదు. అంతపెద్ద నిర్మాణాలు దేశరాజధాని సమీపంలో జరుగుతుంటే అటు పాలకపెద్దలు, ఇటు వేలాది రూపాయలు జీతభత్యాల రూపంలో తీసుకుంటున్న సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారనే ప్రశ్న ఉదయించకతప్పదు. నలుగురు పౌరులు న్యాయస్థానానికి వెళ్తేతప్ప సమస్యకు పరిష్కారం లభించలేదంటే మన ప్రజాస్వామ్యం ఎలా వర్ధిల్లుతున్నదో చెప్పకనే చెబుతున్నది. అక్కడే కాదు నగరాల్లో పరిస్థితి రానురాను దారుణంగా తయారవుతున్నది. భారతదేశంలో పట్టణీకరణ ఊహించని విధంగా పెరిగిపోతున్నది. నగరాలు పట్టపగ్గాలు లేకుండా విస్తరిస్తున్నాయి. 2001లో పట్టణ ప్రాంతంలో జనాభా28కోట్ల అరవైలక్షలకుపైగా ఉంటే ఇప్పుడది నలభైఐదు కోట్లకు పైగా విస్తరించింది. పల్లెల నుంచి పెద్దస్థాయిలో వలస వస్తూ పట్టణాలు, నగర ప్రాంతాలపై ఒత్తిడి పెంచుతున్నాయి. ఫలితంగా గృహనిర్మాణం, పారిశ్రామికీకరణ, భవనాల నిర్మాణం విషయంలో ఒక పద్ధతి, ప్రణాళిక లేకుండాపోతున్నది. వాతావరణం విషకలుషితమైపోతున్నది. అక్రమ నిర్మాణాలకు దేశవ్యాప్తంగా ఉన్న నగరాలను పరిశీలిస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. వర్షాకాలంలో ఈ నగరం, ఆ నగరం అనికాదు. దాదాపు అన్ని నగరాల్లోనూ నీరువెళ్లే దారిలేక కాలనీలకుకాలనీలే మునిగిపోతున్నాయి. ప్రధాన రహదారులతోసహా అనేక రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. వర్షపునీరు వేలాది ఇళ్లల్లోకి చొచ్చుకువస్తున్నాయి. వరద నీరు రోడ్లపైకి రావడంతో ఎక్కడి వాహనాలు అక్కడ ఆగిపోవడం, గంటల తరబడి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతున్నది. స్థానికసంస్థలకు ఆదర్శంగా ఉండాల్సిన ఎన్నోనగరాల పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతున్నది. రోడ్ల వెడల్పు చేయాలనే ప్రతిపాదనలతో ఇళ్లను కూలగొడుతున్నారు. భారీచెట్లను సైతం కూల్చివేస్తున్నారు. మరొకపక్క నిబంధనలకు విరుద్ధంగా రోడ్లను ఆక్రమించుకొని ఇళ్లు నిర్మించినా పట్టించుకోవడం లేదు. ఆయా కార్పొరేషన్ల నుండి పొందిన ప్లాన్లకు విరుద్ధంగా మార్పులు, చేర్పులు చేసి నిర్మాణాలు చేయడం పరిపాటిగా మారిపోయింది. ఇక చెరువులను ఆక్రమించుకొని ప్లాట్లు చేసి అమ్ముకోవడం ఇక్కడ, అక్కడ కాదు. దేశమంతా అన్ని నగరాల్లోనూ జరుగుతున్నది. చివరకు కాల్వలను కూడా వదిలిపెట్టడం లేదు. డ్రైనేజీ పైపుల సైజు పెంచకుండా ఇష్టానుసారంగా వందల సంఖ్యలో బహుళ అంతస్తుల భవనాలకు అనుమతులు ఇవ్వడంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారుతున్నది. ఇప్పుడు న్యాయస్థానం జోక్యంతో నోయిడాలో కూల్చివేసిన సంఘటన అక్రమ నిర్మాణదారులందరికీ ఒక గుణపాఠం కావాలి.

పదుగురు తలవంచే చోట మనమూ తలవంచటం వినయ లక్షణం.



బెర్నార్డ్ షా

తన కోసం శ్రమించువాడు సామాన్యుడు.ప్రజల కోసం శ్రమించువాడు మాన్యుడు.



బైరన్

## ప్రజావాక్కు



### ఎక్కడి జెండాలు అక్కడే

డెబ్భైఐదేళ్ల స్వాతంత్ర్య అమృతోత్సవాల్లో భాగంగా ఆగస్టు 13 నుంచి 15వరకు హర్‌ఘర్ తిరంగా పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతిఇంటిపై మూడు రోజులపాటు వాడవాడల త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. ఉత్సవాలు ముగిసిన తర్వాత జాతీయ పతాకాన్ని సరైన పద్ధతిలో భద్రపరిచే విషయంలో మాత్రం ప్రజలు నిర్లక్ష్యం వహిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం జెండా నిబంధనలో సడలింపు ఇవ్వడంతో ఇళ్లు, దుకాణాలు ఇలా ఎక్కడంటే అక్కడ త్రివర్ణ పతాకం ఏర్పాటుచేశారు. కొన్నిచోట్ల ఇప్పుడని ఎండకుఎండుతూ, వానకు తడుస్తూ ఉన్నప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదు. జాతీయ జెండా ఎగరవేయడంలో ఉదాసీనత పనికి రాదు. పురపాలక, గ్రామపంచాయతీ అధికారులు జెండాలు భద్రపరిచే విధానంపై ప్రచారం కల్పించాలి. బాగున్న జాతీయ జెండాలను తిరిగి సేకరించే ప్రయత్నం చేయాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి,కలువాయి, నెల్లూరుజిల్లా

### అమ్మఒడిని వదలకూడదు

**మాతృభాషలోనే** చదివి మేధావులైన అత్యధికులు ఇప్పుడు ఆంగ్లంపై మోజు పెంచుకొని, మాతృభాషలో బోధనే మేలన్న శాస్త్రీయ పరిశోధనల సత్యాన్ని కూడా అంగీకరించకుండా తమ పిల్లలు ఆంగ్ల మాధ్యమంలోనే చదవటం, ఆంగ్లం మాట్లాడడం గొప్పగాభావిస్తూ, కన్నతల్లి లాంటి మాతృభాషకి వారి పిల్లల్ని దూరం చేస్తున్నారు.మాతృభాషలో చదువుతూ, ఆంగ్లం నేర్చుకోవడం కష్టమేమీకాదు. ప్రాపంచిక పరిస్థితుల దృష్ట్యా ఎవరూ ఆంగ్లాన్ని వ్యతిరేకించడం లేదు. దానికోసం అమ్మఒడిని వదిలేయడం భావ్యంకాదు. అమ్మఒడిని అలాగే కొనసాగించాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### ఎల్జీ పాలిమర్స్ సంస్థపై చర్యలేవి?

ముఖ్యమంత్రి 2027 కల్లా ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా చేస్తామని విశాఖలో చెప్పారు. అయితే విశాఖలోని ఎల్జీపాలిమర్స్ సంస్థ గ్యాస్ లీకేజి కారణంగా 11 మందిప్రాణాలు కోల్పోయిన దుర్ఘటనలో బాధ్యులపై చర్యలు తీసుకోమని జాతీయ హరిత ట్రిబ్యునల్ రెండు సంవత్సరాల క్రితం నివేదిక ఇచ్చినా ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. చట్టవిరుద్ధంగా పరిశ్రమలు ఉత్పత్తి చేస్తుంటే ఎటువంటి చర్యలు తీసుకోకుంటే నిషేధం ఎలా సాధ్యం? విచారణ ఎందుకు, ఆ విచారణ కమిటీల నివేదికలు ఎందుకు? సమయం వృధా, డబ్బు వృధా అవుతాయి తప్ప ఒరిగేదేమీ ఉండదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### పట్టిసీమ నీరు విడుదల చేయాలి

కృష్ణాడెల్టాకు ముందుగా సాగునీరు వదిలిన ప్రభుత్వం ఇప్పటి వరకు పట్టిసీమ నీటిని విడుదల చేయడంలో మౌనం వహించడంసరికాదు. కృష్ణా డెల్టా ఆయకట్టులో లేని గన్నవరం, మైలవరం, దెందులూరు నియోజకవర్గాల్లోని కొన్ని గ్రామాల భూములకు పట్టిసీమ నీరే దిక్కు. ఇప్పుడు వర్షాలు కూడా ఆశాజనకంగా లేవు. వర్షాలు లేక వరిపొలాలు బెట్టకు వస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం మరింత ఆలస్యం చేయకుండా పట్టిసీమ నీటిని విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలి. ఈ ప్రాంతం ప్రజాప్రతినిధులు చొరవ చూపి, నీరు విడుదల చేయించి రైతులను ఆదుకోవాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### దురాశ దుఃఖానికి చేటు

**సభలు,** సమావేశాల ద్వారానే కాక సోషల్ మీడియా ద్వారా కూడా విపరీతమైన ప్రచారం చేసుకుంటున్నారు ప్రతినిత్యం వార్తల్లో ఉంటూ ప్రజలదృష్టి తమపై పడేలా చేసుకుంటున్నారు రాష్ట్ర నాయకులతోపాటు కేంద్ర మంత్రులు తమ నోటికి పని చెబుతున్నారు. వీరిరువురు కలిసి కె.సి.ఆర్‌పై నిప్పులు చెరుగుతున్నారు. టి.ఆర్‌ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. కాంగ్రెస్. వైఎస్‌టిపి, బిఎస్పీ ఇంకా మరికొన్ని పార్టీల వారు ఇదే పనిలో బిజీగా ఉంటున్నారు. కె.సి.ఆర్‌ను గద్దెదించాలనే ఏకైక లక్ష్యంతో ప్రయత్నాలు చేస్తున్నారు. ఎత్తుగడలు వేస్తున్నారు. కెసిఆర్‌పై మూకుమ్మడి దాడి చేస్తున్నారు. పదవులు, అధికారం కోసం దిగజారిపోతున్నారు. రానున్న ఎన్నికలలో ఈ పార్టీల వారికి ప్రజలు తగిన రీతిలో జవాబు చెప్పకమానరు.

-మిథునం, హైదరాబాద్

### పదోన్నతుల కోసం ఆరాటం

**తెలంగాణ,** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా పరిషత్ యాజమాన్యం కింద పనిచేస్తున్న రికార్డు అసిస్టెంట్‌లు పదోన్నతులు లేక బాధపడుతున్నారు. సంవత్సరాలు గడుస్తున్నా వారికి ఎలాంటి పదోన్నతులు లేకపోవడం విస్మయానికి గురి చేస్తుంది. చాలా మంది రికార్డు అసిస్టెంట్‌లు అదే పోస్టులో పదవీవిరమణ కూడా పొందుతున్నారు. తమ ఉద్యోగంలో ఎలాంటిఎదుగుదల లేని కారణంగా వారు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. వారి ఉద్యోగ జీవితం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న విధంగా మారిపోయింది. ప్రస్తుతం జిల్లా పరిషత్ యాజమాన్యం కింద కొత్త మండలాలతో పాటు నూతనంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు కూడా ఏర్పడినాయి. వీటికి జూనియర్ అసిస్టెంట్ పోస్టులను మంజూరు చేసి, పదోన్నతి కల్పించాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# చైనా దురాగతాలు.. భారత్‌కు తలనొప్పులు

**భారత్‌పై నేరుగా చైనా దండయాత్ర చేయకపోయినా ఆర్థిక మూలాలను నాశనం చేసే దిశగా దశాబ్దం పాటు తన నాసిరకం ఉత్పత్తులను భారత్‌లోకి ఇబ్బడిముబ్బడిగా చొప్పించింది. స్నేహధర్మాన్ని పక్కదారి పట్టించింది. కనుక చైనా ఉత్పత్తులను భారత ప్రజలు విడనాడాలని ఆర్థిక నిపుణులసూచన. అంతర్జాతీయంగా వేగంగా మారుతున్న పరిణామాలపై కూడా ప్రజలు చైతన్యవంతులు అవుతున్నారు. దేశంలో ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలు, ప్రచారం ప్రజలలో అవగాహన మిశ్రమ ఫలితాలను వెల్లడిస్తున్నప్పటికీ విదేశీ మోజు నుంచి భారత ప్రజలు విముక్తి కావాలని కోరుకుంటున్నారు. పర్యావరణ అవగాహనపై ప్రపంచ సంస్థలు చేస్తున్నకృషి కొంతమెరుగైన విజయాలను నమోదు చేస్తున్నది. చైనా వస్తువులు పర్యావరణానికి అనుకూలంగా లేవనే సరికొత్త వాస్తవాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో ఈ అంశం ప్రధానంగా మారిందని చెప్పుకోవచ్చు.**

వెంకట ఫణికుమార్

చైనాది రక్తదాహం, అవకాశవాదంతో కోరలు చాచి కాటువేసే నైజం. కుడి ఎడమల దేశాలతో అనునిత్యం కయ్యానికి కాలుదువ్వడం, తన దేశంలో కరవు తాండవిస్తున్నా ఆత్మవంచనతో ఇతర దేశాలకు బెదిరింపులు, దేశ అంతర్ విషయాలలో జోక్యం, కుట్రలు చేయడం, ఉగ్రవాద దేశాలతో చేతులు కలపడం, ఆ దేశాలకు ఆర్థిక పరిపుష్టి కల్పించడం గొప్పగా భావిస్తుంది. ఇతర దేశాల్లోకి తమ సైనికుల చొరబాట్లు దినచర్య. ఉగ్రవాద దేశాలకు నిధులు సరఫరా, ప్రశాంతంగా ఉన్న దేశాలలో కలకలం సృష్టించేందుకు ప్రయత్నం చేయడం ఇది డ్రాగన్ దేశం చైనా నిత్యకృత్యం. అగ్రరాజ్యంగా చెప్పుకునే అమెరికాకూ డ్రాగన్‌తో చిక్కులు తప్పనిస్థితి. అమెరికాను శత్రుదేశంగా భావించే చైనా ప్రతిక్షణం అమెరికాపై సవాల్ విసురుతూ ఉంటుంది. మీకు ధీటుగా సైనిక సంపద, సాంకేతికత మాదే అంటూ జబ్బలు చరుచుకోవడం చైనాకు సరదా. ఇతర దేశాల ఆర్థిక మూలాలను సమూలంగా నాశనం చేయడం చైనాకు పెట్టింది పేరు. తనకు నష్టం వచ్చినా పర్లేదు కానీ ఎదుటి దేశాన్ని దెబ్బతీయాలనే కుటిలబుద్ధి కలిగి ఉంటుంది. సస్యశ్యామలంగా విరాజిల్లే భారత్‌పై క్రపెత్తనం సాధించాలనే నియంతృత్వ ధోరణితో దుష్టచైనా కుట్ర పన్నుతున్నది. ఇది కేవలం ఆరోపణ మాత్రమే కాదు కఠినసత్యం. అందుకు వందల కొద్దీ సాక్ష్యాలు భారత్ వద్ద ఉన్నాయి. స్నేహానికి ప్రాధాన్యతనిచ్చే భారత్‌లో తన ఉత్పత్తుల ఎగుమతి ఆగిపోయాక కూడాచైనా కళ్లుతెరవలేదు. ఆర్థికంగా పలచబడిపోతున్నా అహంకారం మాత్రం మరింత పెంచుకుంది. ప్రపంచంలో అతిపెద్ద దేశాలలో ఒకటైన భారత్ మినహా మరే దేశం డ్రాగన్‌ను విశ్వసించదు. స్నేహానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చే భారత్‌తో సరిహద్దులలో కవ్వింపులు, యుద్ధ విమానాలతో విన్యాసాలు నిత్యం తన కేలండర్‌లో అజెండాగా మారిపోయాయి. కలహదాహంతో బుసలు కొట్టే డ్రాగన్ కోరలు చాలా వాడిగా ఉంటాయి. భారత భూభాగంలోకి చొరబడి సరిహద్దులలోని భారత్‌లోని గ్రామాలలో తనజెండా పాతేందుకు విఫలయత్నం చేస్తుంది. కోల్‌కతాలో 2013అంచనాల ప్రకారం సుమారు రెండువేల మంది చైనా నుంచి అక్రమంగా వలస వచ్చి స్థిరనివాసం ఏర్పరుచుకున్నారని గణాంకాలు చెబుతున్నాయి. అక్రమంగా వలసవచ్చిన చైనీయులు ఎక్కడ నివసిస్తున్నారనే సమాచారం ప్రభుత్వం వద్ద లేదు. వీళ్లు తాత్కాలిక ఆశ్రయం కోసం భారత్‌లోకి ప్రవేశించి ఆపై తిరిగి తమ దేశానికి వెళ్లకుండా మనదేశంలో స్థిరనివాసం ఏర్పరుచుకున్నట్లు తెలుస్తున్నది. 2015 నాటికి ఈ అక్రమ వలసలు సుమారు ఐదు నుంచి ఏడువేలకు చేరాయి. ఆపై లక్షా89వేలకు చేరినట్లు తెలుస్తున్నది. ఈ అక్రమ చొరబాట్లలో ఎవరెవరు ఉన్నారనే నిఘా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వద్ద లేదు. కొందరిని ఇటీవల దేశరాజధాని ఢిల్లీలో నిఘా వర్గాలు అదుపులోకి తీసుకున్నప్పటికీ చైనా మాత్రం స్పందించలేదు. ముఖ్యంగా చైనా నుంచి భారత్‌కు అక్రమంగా ప్రవేశించేవారిలో సాంకేతిక నిపుణులు ఉంటారని ఓ అంచనా. ఈ నిపుణులు భారత్ నిఘా వ్యవస్థ, సాంకేతిక పరికరాలు, రక్షణ వ్యవస్థపై అధ్యయనం చేస్తారని భోగట్టా. దేశంలోని అనేక



ప్రాంతాలలో పర్యటించి భౌగోళిక అంశాలను చిత్రీకరించి తమ దేశానికి అందించడం, ప్రజలలో తమఉత్పత్తులపై మక్కువ పెంచి చైనా దేశానికి ఆర్థికంగా బలంగా తయారు చేయడం తరహా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. చైనా భారతదేశ రక్షణను సవాల్ చేయడమేకాకుండా ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపింది. భారతదేశ ఏడాది బడ్జెట్‌కు ఇంచుమించు సరిసమానంగా వాణిజ్య పన్నులు ఎగ్గొట్టిందని ఇటీవల ఈడి గుర్తించింది. వాణిజ్య పన్నుల శాఖ ఇటీవల ఓ చైనావ్యాపార సంస్థకు 10వేలకోట్లమేర జరిమానా విధించింది. వాణిజ్యపన్ను ఎగనామం పెట్టినందుకు అంత డబ్బును జరిమానా విధించిందంటే కనీసం లక్ష కోట్లయినా పన్ను ఎగ్గొట్టినట్లు తేటతెల్లం అవుతోంది. చైనీయులు అనేక దొడ్డి దారి మార్గాలను ఎంచుకుంటున్నారు. చైనా నుంచి నేరుగా నేపాల్ చేరుకుని అక్కడ కొన్నాళ్లు నివాసం ఉండిపోయి, ఆ తర్వాత అక్కడ ఆ దేశపు గుర్తింపు కార్డు సంపాదించి ఆ గుర్తింపు కార్డుఆధారంగా మనదేశంలోకి చొచ్చుకునివస్తున్నారు. చైనా ముఖ్యపట్టణాల నుంచి ఖట్మండుకు నేరుగా విమానసర్వీసులు గతంలో ఉండేవికావు. కానీ నేడు ఖట్మండుకు చైనా నేరుగా చేరుకునేందుకువీలుగా విమానాలను ప్రారంభించింది. నిద్రలోనూ సంగ్రామ స్వప్నాలు ఊహించుకునే డ్రాగన్ భారత్ సరిహద్దుల వెంబడి అఫ్గాన్ తరహా బంకర్లను ఏర్పాటు చేసుకున్నట్లు నిఘావర్గాలు పసిగట్టాయి. ప్రపంచంలోనే అత్యంత సురక్షిత బంకర్లు ఏర్పాటుచేసుకున్న దేశం అఫ్గానిస్థాన్. అత్యున్నత సాంకేతికత సమకూర్చుకున్న దేశాలు సైతం గుర్తించలేనంత పటిష్టంగా చైనాబంకర్లను ఏర్పాటుచేసింది. ఒకవేళ గుర్తించినా అణుబాంబుల నుంచి కూడా రక్షణకలిగేలా ఈ బంకర్లు ఉపకరిస్తాయి. భారత్ చైనాసరిహద్దులలో డ్రాగన్ అత్యంత శక్తివంతమైన జెఎఫ్ 17విమానాలను మొహరించి ఉంచింది. ఆ విమానాలు గగనతలంలోకి దూసుకువెళ్లేందుకు అవసరమైన రన్‌వేను నిర్మించుకుంది. ఇంధన డిపోలను కూడా ఏర్పాటుచేసుకుంది. భారతదేశాన్ని వెలుపల నుంచి ఉగ్రవాదం సవాళ్లను విసురుతుంటే దానికి అనుగుణంగా చైనా ఆర్థికంగా దెబ్బకొట్టేందుకు సైబర్‌నేరాలకు పురుడు పోస్తున్నది. విద్యుత్ కేంద్రాలు, బ్యాంకులు,అత్యవసర పరిస్థితిలో ప్రజలకు అందుబాటులో ఉండే ప్రకృతి వైపరీత్యాల పరిష్కారా సంస్థపై కూడా చైనా తన సైబర్ పంజాను విసిరింది. డేటాను దొంగిలించి భారత్‌ను ఉక్కిరిబిక్కిరి చేసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది. భారత్‌పై నేరుగా చైనా దండయాత్ర చేయకపోయినా ఆర్థిక మూలాలను నాశనం చేసే దిశగా దశాబ్దం పాటు తన నాసిరకం ఉత్పత్తులను భారత్‌లోకి ఇబ్బడిముబ్బడిగా చొప్పించింది. స్నేహధర్మాన్ని పక్కదారిపట్టించింది. కనుక చైనా ఉత్పత్తులను భారత ప్రజలు విడనాడాలని ఆర్థిక నిపుణులసూచన. అంతర్జాతీయంగా వేగంగా మారుతున్న పరిణామాలపై కూడా ప్రజలు చైతన్యవంతులు అవుతున్నారు. దేశంలో ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలు,ప్రచారం ప్రజలలో అవగాహన మిశ్రమ ఫలితాలను వెల్లడిస్తున్నప్పటికీ విదేశీ మోజు నుంచి భారత ప్రజలు విముక్తి కావాలని కోరుకుంటున్నారు. పర్యావరణ అవగాహనపై ప్రపంచ సంస్థలు చేస్తున్నకృషి కొంతమెరుగైన విజయాలను నమోదు చేస్తున్నది. చైనా వస్తువులు పర్యావరణానికి అనుకూలంగా లేవనే సరికొత్త వాస్తవాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపో తున్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో ఈఅంశం ప్రధానంగా మారిందని చెప్పుకోవచ్చు. ●

# ప్రాంతీయ బెంచ్‌ల ఏర్పాటుతోనే ప్రజల చెంతకు న్యాయం

కైలసాని శివప్రసాద్

భారతదేశ సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకటరమణ తన పదవీ విరమణ చివరిరోజు కోర్టు ప్రొసీడింగ్స్‌ను ప్రత్యక్ష ప్రసారం చేసి నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టడం విశేషం. ఈ నిర్ణయం చారిత్రాత్మక నిర్ణయం అనడంలో ఎటువంటి సందేహం లేదు. ప్రజల చెంతకు న్యాయం చేర్చేందుకు తీసుకుంటున్న చర్యలలో భాగంగానే కోర్టు ప్రొసీడింగ్స్‌ను ప్రత్యక్ష ప్రసారం చేసినట్లు దేశ సర్వోన్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు తేటతెల్లం చేసింది. ప్రజలకు న్యాయం చేరువ చేసేందుకు సుప్రీంకోర్టు ముఖ్యంగా జస్టిస్ యన్.వి రమణ చేపట్టిన ఇటువంటి సంస్కరణలను కచ్చితంగా ఆహ్వానించవలసిన బాధ్యత దేశప్రజలందరిపై ఉంది.అదే సమయంలో న్యాయవ్యవస్థలో సుప్రీంకోర్టు రీజినల్ బెంచ్‌ల ఏర్పాటుచేసి మరిన్ని సంస్కరణలు తీసుకువచ్చి బాధితుల అందరికి న్యాయంజరిగే చివరివరకు అవకాశంకల్పించవలసిన బాధ్యత సుప్రీంకోర్టు వారితోపాటూకేంద్ర ప్రభుత్వంపై అధికంగా ఉందని కచ్చితంగా చెప్పవచ్చు. భారతదేశంలో 1937వ సంవత్సరం అక్టోబర్ నెల ఒకటవ తేదీన ఫెడరల్ కోర్టు ఆఫ్ ఇండియా స్థాపన జరిగింది. దేశ స్వాతంత్ర్య సాధన అనంతరం జనవరి 28వ తేదీ 1950వ సంవత్సరంలో ఆర్టికల్ 124 ప్రకారం సుప్రీంకోర్టును ఢిల్లీలో దేశప్రజల సౌకర్యార్థం నెలకొల్పడం జరిగింది.అప్పట్లో 1950లో ఎనిమిది మంది న్యాయమూర్తులతో సుప్రీంకోర్టు ప్రారంభింపబడింది. ప్రస్తుతం 34మంది సుప్రీంకోర్టులో న్యాయమూర్తులుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అదే విధంగా సుమారు 2500 మంది సుప్రీంకోర్టులో న్యాయవాదులున్నారు.అయినా సుప్రీంకోర్టులో ప్రస్తుతం 70వేలకేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ పెండింగ్ కేసులలో దశాబ్దాల తరబడి పెండింగ్ ఉన్నకేసులు కూడా వేలసంఖ్యలో ఉండటం ఆశ్చర్యకరం. న్యాయమూర్తులకు, న్యాయవాదులకు ఇప్పటివరకు సుప్రీంకోర్టులోసరైన భవనసదుపాయాలు లేకపోవడంగమనార్హం. ఆవిర్భావం నుంచి నేటివరకు సుప్రీంకోర్టుపరిధి విస్తరించకపోవడం, సుప్రీంకోర్టులో నామమాత్ర సంస్కరణలు కూడా చేపట్టకపోవడమే దీనికి ప్రధాన కారణంగా భావించవచ్చు. సుప్రీంకోర్టు ప్రారంభించిన 1950లో దేశజనాభాకేవలం 36కోట్లు మాత్రమే. నేడు భారతదేశ జనాభా 130కోట్లకుపైగా ఉన్నారు. దీనిప్రకారం సుప్రీంకోర్టు ప్రారంభం నుంచి నేటికి భారతదేశ జనాభా 100 కోట్లు పెరిగారు. అమాంతం పెరిగిన దేశజనాభా దృష్ట్యా ప్రజలందరికీ న్యాయం జరగాలంటే కచ్చితంగా సుప్రీంకోర్టు పరిధి విస్తరింపచేయవలసిన అవశ్యకత అధికంగా ఉంది. ఈపరిణామాన్ని ముందే ఊహించిన భారతదేశ రాజ్యాంగ శిల్పి డా.బి.ఆర్. అంబేద్కర్ ఆర్టికల్ 130లో ఢిల్లీ దాటి సుప్రీంకోర్టును కాలానుగుణంగా విస్తరింపవచ్చని క్లుప్తంగా పేర్కొన్నారు. ఉత్తర ప్రాంతంలో ఉన్న ఢిల్లీలో,దక్షిణ ప్రాంతంలో ఉన్న హైదరాబాద్ లేదా చెన్నైలో, తూర్పుప్రాంతాన ఉన్న కలకత్తా, పశ్చిమ ప్రాంతాన ఉన్న ముంబయిలలో సుప్రీంకోర్టు ప్రాంతీయ బెంచ్‌లు ఏర్పాటుచేయవలసిన అవశ్యకత ఉన్నదని 18వ లా కమిషన్ ఇటీవల తన 229రిపోర్టుల్లో క్లుప్తంగా కేంద్ర ప్రభుత్వానికి తెలియచేసింది. ఇదే విషయంపై పార్లమెంటులో కూడా కొందరు సభ్యులు2021లో ప్రైవేట్ బిల్లుప్రవేశపెట్టడం జరిగింది. సుప్రీం కోర్టు ప్రాంతీయ బెంచ్‌ల ఏర్పాటుకు పార్లమెంటులో సాధారణ మెజారిటీ ఉంటే సరిపోతుంది. లేదా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రపోజ్ చేసిన దానిని రాష్ట్రపతి ఆమోదించినా కూడా సుప్రీంకోర్టు ప్రాంతీయ బెంచ్‌లు ఏర్పాటు చేయవచ్చు. హైకోర్టులలో న్యాయం జరగలేదని భావిస్తూ సుప్రీంకోర్టు గడప తొక్కలేక దేశంలోని 29రాష్ట్రాలలో ప్రతి సంవత్సరం వేలాది కేసులు నీరుగారిపోతున్నాయి.వ్యయ, ప్రయాసలకు భయపడి పేద, మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా హైకోర్టులలో తమకు న్యాయం జరగనున్నా సుప్రీంకోర్టులకు రాలేక తమలో తాము కుమిలిపోతుండడం బాధాకరం. భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75సంవత్సరాలైన సందర్భంగా ఇటీవల భారత దేశం అంతా ప్రపంచదృష్టిని ఆకర్షించేవిధంగా వజ్రోత్సవవేడుకలు ఎంతో ఘనంగా జరుపుకుంది.ఇదినిజంగా శుభపరిణామం. అదే సమయంలో దేశంలోఇంకా అనేకమంది ప్రజలువ్యయ,ప్రయాసలకు భయపడి న్యాయంకొరకు సుప్రీంకోర్టుకు రాలేకుండా ఉండడం దురదృష్టకరం. కొన్ని కేసులలో ముగ్గురు లేదా అయిదు మంది న్యాయమూర్తుల బృందం తీర్పు ఇవ్వవలసి రావచ్చు. ఈపరిణామం అన్నికేసులలో ఉండదు.కొన్ని ప్రత్యేక కేసులలోనే ఈ పరిణామం ఏర్పడుతుంది. అభివృద్ధి చెందిన సాంకేతికతను అందిపుచ్చుకుని ఇటువంటి కేసులను సులభంగా జయించవచ్చు. ప్రజలపై భారాన్ని తగ్గించవలసిన బాధ్యత పాల కులదే కనుక యుద్ధప్రాతిపదికన చొరవ తీసుకుని సుప్రీంకోర్టు ప్రాంతీయ

# ఉత్పత్తి రంగంలో మహిళకు భాగం లేదా?



డా॥ కత్తి పద్మారావు

భారతదేశంలో స్త్రీ అణచివేత నానాటికీ పెరుగుతుంది.స్త్రీ విముక్తిచెందినట్లు కనిపించినా అంతర్గత అణచివేత కొనసాగుతూనే ఉంది. విముక్తి అయిన స్త్రీలో కూడా పితృస్వామిక భావజాలం ఎక్కువగా ఉంది. పురుషులతో పోటీపడే అలవాట్లు చేసుకోవడమే స్త్రీవాదంగా ప్రచారం చేసుకుంటున్నారు.నిజానికి స్త్రీవాదమంటే మాతృస్వామ్య సాంస్కృతిక పునాదుల నుండిఏర్పడింది. పురుషాధిపత్యాన్ని నేర్చుకోవడం ద్వారా స్త్రీలు తమ విలువలను కోల్పోతున్నారు. మానవీయ విలువలు పురుషుల్లో కంటే స్త్రీలలో ఎక్కువగా ఉంటాయి. కారణం ఆమె తల్లి. ఆ తల్లి తనమే ప్రపంచ పరిణామానికి మూలం. అయితే మనుస్మృతి 'పితా రక్షిత కౌమారే భర్తా రక్షతి..యవ్వనే రక్షంతి స్థావిరే పుత్రా నస్త్రీ, స్వాతంత్ర్యమర్హతే' బ్యాలమున తండ్రి స్త్రీలను రక్షిస్తాడు. యవ్వనంలో భర్త స్త్రీని రక్షిస్తాడు. ముసలితనంలో పుత్రులు స్త్రీని రక్షిస్తారు. కావున స్త్రీ ఎప్పటికీ స్వాతంత్ర్యంగా మనలేరు అనేది ఈ శ్లోకం అర్థం. ఈ దుర్మార్గమైన నిబంధన కొన్ని వేల సంవత్సరాలు స్త్రీ స్వాతంత్ర్యానికి సంకెళ్లు వేసింది. అమానుషమైన ఈ నిబంధన స్త్రీ వ్యక్తిత్వానికి, నిజాయితీకి ఘోరి కట్టింది. స్త్రీలోని జవసత్వాలపై దెబ్బతేసి ఆబలగా రూపొందించింది. ఆ భావాల నుండి స్త్రీలు ఇప్పటిదాకా బయటపడకపోవడం వల్ల స్త్రీ వ్యక్తిత్వ నిరూపణ ఇప్పటికీ ఒక యుద్ధంగా సాగుతుంది. చరిత్రను మనం ఒకసారి పరిశీలిస్తే స్త్రీలే మొట్టమొదట వ్యవసాయాన్ని కనిపెట్టారు. స్త్రీలే మొదటి తత్వశాస్త్రాన్ని కనిపెట్టారు. స్త్రీలే మొదటి పరికరాల్ని కనిపెట్టారు. స్త్రీలే మొదట దేవతల్ని కనిపెట్టారు. గంగ, మొల్ల, ఈడి, తొల్చి, బుడబుక్కల వంటి అనేక తెగలు ఇప్పటికీ స్త్రీని దేవతగా కొనియాడుతున్నారు. ఆ సంస్కృతిని తీసుకుని బతుకమ్మ వంటి పండుగలు సృష్టించారు. గానీ పురుషునికి ఆధీనమైన భావజాలంలో నడుస్తున్నారు. పెళ్లిని కనిపెట్టిన తర్వాత విద్య,సంస్కృతి, కళలు, స్వేచ్ఛ పురుషాధీనమైపోయాయి. ఇప్పుడు సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ భావజాలంలో వస్తున్న మార్కెటింగ్ కళల్ని స్త్రీలు ఆహ్వానిస్తున్నారు. దాంతో మళ్లీ స్త్రీ పురుషుని భోగ వస్తువుగా మారిపోతుంది. పురుషుణ్ణి ఆనంద పెట్టే దిశగా ఆమె ప్రవర్తనని, వ్యక్తిత్వాన్ని మార్చివేస్తూ ప్రపంచ సామ్రాజ్యవాదం, భారతీయ హిందూవాదం అడుగులేస్తూ ఉంది. భారతదేశ ప్రధానమైన ఉత్పత్తిరంగం నుంచి స్త్రీని తప్పించే ప్రయత్నంలో భాగంగా స్త్రీ విద్య మీద హిందూమతం పెద్దఎత్తున దాడి చేసింది. ఇప్పటికీ భారతదేశం నుండి ఎగుమతి అవుతున్న టెక్స్‌టైల్ పరిశ్రమ స్త్రీల ఉత్పత్తి క్రమం నుంచే రూపొంది ఉంది. తేయాకు పరిశ్రమ నుంచి భారతదేశం ఎక్కువ లాభాలు పొందుతుంది. అది స్త్రీల శ్రమ నుండే పెరుగుతుంది. భారతదేశంలో ఫార్మసీ రంగం 22.5 బిలియన్ డాలర్ల ఔషధాలను ఎగుమతి చేస్తుంది. ఈ మొత్తం కూడా స్త్రీల శ్రమ నుండే భారతదేశం ఇప్పటికీ విదేశీ కరెన్సీని సాధిస్తుంది. అయితే భారతదేశంలో



అత్యున్నతమైన ఉత్పాదక రంగాల నుండి స్త్రీలని తొలగించే పెద్ద ప్రయత్నం జరుగుతుంది. ముఖ్యంగా టి.వి, సెల్‌ఫోన్ వంటి వినోద విలాస పరికరాలను వారికి అందించి ఇంకా 32శాతం మందికి అక్షరాలు రాకుండా చేసి వారిని మౌఖిక జీవులుగా, అక్షర జ్ఞాన శూన్యులుగా చేసి వారిపై జరుగుతున్న అణచివేతను వారే తెలుసుకోలేని స్థితిలో ఉండేటట్లుగా నెట్టివేస్తున్నారు. దీంతో మరీ ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో పితృస్వామ్య ఆధిపత్యాన్ని పెంచడంకోసం స్త్రీని పురుషుడు గృహహింసకు గురిచేసే ఆయుధంగా మద్యాన్ని తీసుకొచ్చారు. ఈ మార్గం వలన పురుషుణ్ణి స్త్రీ పీడనశక్తిగా, స్త్రీ దోపిడీశక్తిగా ప్రభుత్వాలు మారుస్తున్నాయి. తాగిన వాళ్లు ఎక్కువ మంది తమ భార్యలను కొడుతూ, నిందిస్తూ పితృస్వామిక ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారు. కేవలం మద్యం మీద సంపాదించి ఉద్యోగులకు జీతాలు ఇచ్చేస్థితికి ఈ రెండు రాష్ట్రాలు వచ్చాయంటే అంతకంటే అభాగ్యమైన స్థితి మరొకటిలేదు. విద్యావంతులైన పురుషులు కూడా ఫ్రిజ్‌ల్లో మందు నిల్వలు పెట్టి మరీ తాగడం వల్ల కుటుంబ విలువలు కూడా నాశనమైపోతున్నాయి. మరోపక్క శిశుమరణాల రేటు భారతదేశంలో విపరీతంగా పెరిగింది. దీనికి కారణం 1981వ సంవత్సరంలో 36.11 కోట్లు జనాభాగా ప్రకటించారు. 2001నాటికి 102.87 కోట్లుగా పెరిగింది. 2011కి 121కోట్లకు చేరింది. ఇప్పుడు 140 కోట్లకి విస్తరించింది. జనాభాకు తగినంతగా ఆహారోత్పత్తి లేదు. స్త్రీలను ఆహారోత్పత్తిలోనూ, పారిశ్రామికోత్పత్తిలోనూ భాగస్వామిని చేయలేకపోవడం ఒక ముఖ్యమైన కారణం.మనదేశ జనాభా మొత్తం అమెరికా, ఇండోనేషియా, బ్రెజిల్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, జపాన్ దేశాల మొత్తం జనాభాతో సమానంగా ఉంది.జనాభా పెరిగే కొద్దీ వైద్యం తగ్గింది.పౌష్టిక ఆహారలభ్యత తగ్గింది.దీనికితోడు మూఢవిశ్వాసాలు విపరీతంగా పెరిగాయి.వ్యవసాయరంగంలో స్త్రీల పాత్రను మరింత తగ్గిస్తూ వస్తున్నారు.విచక్షణారహితమైన యాంత్రీకరణ పెరుగుతూ వస్తుంది.అటు భారతదేశ పేదరిక నిర్మూలనకోసం ఏర్పాటు చేసిన స్కీమ్‌లన్నీ కూడా ఆకాశంలో తెల్లమబ్బుల్లా ఉన్నాయి. ఉదాహరణకు జవహర్ రోజ్‌గార్,ఇందిరా ఆవాస్ యోజన వంటి పథకాలు కాగితాల్లో ఉండిపోతున్నాయి. స్త్రీల నిరక్షరాస్యతను ఒక పథకం ప్రకారం పెంచుతున్నారు. ఇకపోతే మనదేశంలో 20 కోట్ల మంది ధనికులున్నారు. వారిపిల్లలకు వారి ఆడపిల్లలకు కూడా కొందరు మద్యం, సిగరెట్లు, మత్తుమందులు నేర్పుతున్నారు. పబ్బులు, క్లబ్‌లు, రెస్టారెంట్‌లు,రిసాట్‌లను విపరీతంగా పెంచుతున్నారు. ఆహారోత్పత్తిలోనూ, పారిశ్రామికోత్పత్తిలోనూ స్త్రీలసంఖ్య గణనీయంగా తగ్గించి వారిని కొనుగోలు ప్రదేశాల్లోకి నెడుతున్నారు. బిగ్‌మాల్స్ ద్వారా ఆకర్షించి కుటుంబాల్లో వస్తువ్యామోహ వ్యసనాన్ని నేర్పుతున్నారు. దీంతో స్త్రీ అంటే సీరియల్స్ చూసేది, వస్తువులు కొనుక్కునేది, దేవాలయాల వెంట పిచ్చిగా తిరిగేదిగా మారిపోయి 15 శాతం పురుషుల్ని వేధించేదిగా మారిపోతుంది. ముఖ్యంగా స్త్రీలలో అధ్యయన శక్తి తగ్గింది.విలాసాల పట్ల మోజు పెరిగింది. ఉత్పత్తి శక్తితగ్గింది. స్త్రీలలో కూడా వేధించే శక్తిని పెంచారు. తమకు వస్తున్న ఆదాయానికి భిన్నంగా కోరికల పుట్టలై, మెదడుకు చెదలు పట్టి తమకు కావల్సింది సాధించుకునే మొండి పట్టుదలకు నెట్టేసింది. దీంతో భారతదేశంలో ఆరుకోట్ల మంది స్త్రీలు వస్తు ఉత్పత్తిలో భాగంగాలేరు. ఇంకా జనాభా పెరుగుతున్న కొద్దీ ఆహార భద్రతా వ్యవస్థ కూడా తగ్గిపోతూ వస్తుంది. ముఖ్యంగా పర్యావరణ రక్షణ విషయంలో, చెట్లు పెంచే విషయంలో, నీటిని పరిశుభ్రంగా ఉంచేవిషయంలో పిల్లలకు ఇంటి దగ్గర పాఠాలు చెప్పే విషయంలో స్త్రీల శాతంతగ్గిస్తూ వచ్చారు.స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్‌లో వీరికి ప్రవేశం కల్పించకుండా చేశారు. వారికివచ్చిన వ్యవసాయోత్పత్తి నైపుణ్యంలో కూడా వారికి దెబ్బవేసారు. వాళ్లు రిక్తహస్తులవుతున్నారు. ●

# స్పందనకు వినతుల వెల్లువ

**గుంటూరు క్రైం, ఆగస్టు 29, ప్రభాతవార్త:**
గుంటూరు జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి వినతులు వెల్లువెత్తాయి. జిల్లా ఎస్పీ అరిఫ్ హఫీజ్ సూచన మేరకు అర్జీదారుల నుంచి ట్రాఫిక్ డీఎస్పీ రమణకుమార్, నేరవిభాగం డీఎస్పీ ప్రకాష్‌బాబు, డీఎస్పీ శ్రీనివాసరావులు వినతులు



స్వీకరించారు. అర్జీదారులతో వారు నేరుగా మాట్లాడారు. స్పందనలో సివిల్ వివాదాలు, కుటుంబ తగాదాలు, ఇతర సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు నమోదైనాయి. తాము సర్టిఫికెట్ల కోసం రైల్లో గుంటూరుకు వస్తున్న సమయంలో నల్లపాడు పోలీసులు అదుపులోకి తీసుకొని తమపై అన్యాయంగా కేసులు పెట్టి జైలుకు పంపారని, ఫలితంగా తాము ప్రభుత్వ ఉద్యోగాలకుఅర్హత కోల్పోవాల్సి వస్తుందని ఇరువురు యువకులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై విచారించి తమపై పెట్టిన కేసులు తొలగించి తగిన న్యాయం చేయాలని వారు కోరారు. తాము విద్యానగర్‌కు చెందిన ఒక వ్యక్తి వద్ద చీట్లు వేసి పెద్దమొత్తంలో మోసపోయినట్లు ప్రత్తిపాడు, పేరేచర్ల, గుంటూరుకు చెందిన పలువురు బాధితులు ఫిర్యాదు చేశారు.

# మిలీనియం మార్చ్‌కి అనుమతుల్లేవు

**- జిల్లా ఎస్పీ అరిఫ్ హఫీజ్**

**గుంటూరు క్రైం, ఆగస్టు 29, ప్రభాతవార్త:**
సీపీఎస్ రద్దు కోరుతూ రాష్ట్ర యూటీఎఫ్, ప్రభుత్వ ఉద్యోగ సంఘ నేతలు, ప్రభుత్వ ఉద్యోగులు సెప్టెంబరు ఒకటిన తలపెట్టిన మిలీనియం మార్చ్, ఛలో సీఎంవో కార్యక్రమానికి ఎలాంటి అనుమతుల్లేవని జిల్లా ఎస్పీ అరిఫ్ హఫీజ్ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మిలీనియం మార్చ్ పేరుతో సీఎం జగన్‌మోహనరెడ్డి ఇల్లు ముట్టడి కార్యక్రమానికి పిలుపు ఇచ్చారన్నారు. ఆ కార్యక్రమానికి ప్రభుత్వం నుంచి, స్థానిక పోలీసు అధికారుల నుంచి ఎలాంటి అనమతుల్లేవన్నారు. ఫలితంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇప్పటికే సెక్షన్ 149 సీఆర్‌పీసీ నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. పోలీసులు జారీచేసిన నోటీసులను ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం తగిన క్రిమినల్ చర్యలు తీసుకొంటామన్నారు. జిల్లా వ్యాప్తంగా రైల్వే స్టేషన్లలో, బస్టాండ్‌లతో పాటుగా ముఖ్యకూడల్లో చెక్‌పోస్టులు ఏర్పాటుచేసినట్లు సూచించారు. సెక్షన్ 144 అమల్లో ఉండటం ఎలాంటి ర్యాలీలకు, బహిరంగ సభలకు అనుమతుల్లేవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆసరాగా చేసుకొని అసాంఘీక శక్తులు శాంతి భద్రలకు భంగం కలిగించే అవకాశం ఉందని వెల్లడించారు. సాధారణ పౌరులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకొంటున్నట్లు ఎస్పీ వివరించారు.



# వర్సిటీలో క్రీడా దినోత్సవం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్టు29, ప్రభాతవార్త:**
హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని వర్సిటీలో క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.పి.ఎస్.పాల్‌కుమార్



ఆదేశాలతో వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్‌కుమార్ మాట్లాడుతూ క్రీడలకు రోల్ మోడల్‌గా నిలిచిన ధ్యాన్‌చంద్‌ను ప్రతీ క్రీడాకారుడు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ధ్యాన్‌చంద్ కీర్తి ప్రతిష్టలు, దేశానికి అందించిన సేవలను గుర్తుచేశారు. అనంతరం జరిగిన పోటీల్లో జిమ్మిజార్జి జట్టు విజేతగా నిలువగా, పలనస్వామి జట్టు రెండవ స్థానంలో, మూడవ స్థానంలో అబ్దుల్ బసిత్ జట్లు నిలిచాయి. ఈ సందర్భంలో యోగా కోఆర్డినేటర్ డాక్టర్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎకనామిక్స్‌లో పీహెచ్‌డి ప్రదానం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అగస్టు29, ప్రభాతవార్త:**
వర్సిటీలోని ఎకనామిక్స్ విభాగంలో ఆచార్య ఎం.కోటేశ్వర రావు పర్యవేక్షణలో పీహెచ్‌డి చేసినందుకు కె.చంద్రమోహన్‌కు పీహెచ్‌డి డిగ్రీని ప్రదానం చేసినట్లు రీసెర్చ్‌సెల్ కోఆర్డినేటర్ ఆచార్య ఎల్.ఉదయకుమార్ తెలిపారు. చంద్రమోహన్ " ఇంపాక్ట్ ఆఫ్ ఎంజిఎన్ఆర్ఇజి ఆన్ లైవ్స్ అండ్ లైవ్లీహుడ్ పాటర్న్ ఆఫ్ రూరల్ పూర్ ఇన్ ఆంధ్రప్రదేశ్: ఎ కేస్ స్టడీ ఇన్ ప్రకాశం డిస్ట్రిక్ట్" అనే అంశంపై పరిశోధన చేశారు.



# యువనారీస్ హెల్త్‌కేర్ సేవలు అభినందనీయం

**గుంటూరు మెడికల్, ఆగష్టు 29, ప్రభాతవార్త :** నిరుపేదల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్న యువనారీస్ హెల్త్‌కేర్,హోప్‌విన్ హాస్పటల్ నిర్వాహకులు డాక్టర్ షమా సుల్తానా చేస్తున్న సేవలు అభినందనీయమని తూర్పు ఎమ్మెల్యే ముస్తాఫా పేర్కొన్నారు.సోమవారం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముస్తాఫా

స్థానిక ఓల్డ్‌క్లబ్ రోడ్డులోని హోప్‌విన్ హాస్పటల్ ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ సుల్తానా,డాక్టర్ నజీరుద్దీన్ దంపతులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమానికి ఎమ్మెల్యే ముస్తఫా హాజరై మాట్లాడుతూ డాక్టర్ నజీరుద్దీన్,డాక్టర్ సుల్తానా వివిధ రకాల వ్యాధులపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తూ ప్రజారోగ్య పరిరక్షణకు పాటుపడుతున్నారన్నారు.యువనారీస్ హెల్త్‌కేర్ నిర్వాహకులు డాక్టర్ సుల్తానా మాట్లాడుతూ మహిళల్లో వచ్చే వివిధ రకాల వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు జియాఉద్దీన్,తెలుగుదేశం పార్టీ గుంటూరు తూర్పు ఇన్‌చార్జి నసీర్ అహ్మద్,డిప్యూటీ మేయర్ సజీల,ఆస్పత్రి మేనేజర్ పి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న సినీ భక్తి సంగీత విభావరి

**గుంటూరు కల్చరల్,ఆగష్టు 29, ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికగా మహతీ స్వరసుధ అధ్యక్షురాలు పత్రి నిర్మ ఆధ్వర్యంలో డాక్టర్ నందమూరి తారకరామావు,ఘంటసాల శతజయంతి సందర్భంగా ఆదివారం భక్తి సినీ సంగీత విభావరి జరిగింది.కార్యక్రమానికి అతిధులుగా గౌరవాధ్యక్షులు సీనియర్ సిటిజన్స్ సర్వీస్ ఆర్గనైజేషన్ నూతలపాటి తిరుపతయ్య,ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు లంక విజయబాబు,జ్యోతి ప్రకాశనం చేసి ప్రారంభించారు.అనంతరం గాయని గాయకులు పత్రినిర్మల,సిహెచ్ ఉమాదేవి,వై హేమామాలిని, శరణ్యాప్రతాప్, ముకుందప్రియ, పద్యావతి,సుఖీ,కిరణ్మయి,శ్రీవారి, హరికృష్ణ,మధుబాబు, వీరయ్య, ఘనశ్యామాచారి, శివప్రసాద్,శ్రీనివాసరావు,సినీభక్తి గీతాలను వీనుల విందుగా గానంచేసి అభిమానులను ఆలాపించారు.తబలపై ఎస్,వెంకట్,కీబోర్డు పై రవి,ప్యాడ్స్ చంద్ర చక్కటి సహకారాన్ని అందించారు.ఏవికే సుజాత వ్యాఖ్యానంతో మదన్మోహనరావు కార్యక్రమాన్ని నిర్వహించారు.



గుంటూరు వార్త

# యార్డుకు 29వేలకు పైగా మిర్చిబస్తాల రాక

**గుంటూరు, ఆగష్టు29,ప్రభాతవార్త :** గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 29,587 బస్తాల మిర్చి సోమవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 27,995 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 4,945 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.8,500నుంచి 25,000వరకు,ఐదవ నంబర్ రకం రూ.14,000నుంచి 26,000 వరకు, 273 నంబర్ రకం రూ.16,000 నుంచి రూ.25,000 వరకు, 341 నంబర్ రకం రూ.9,000 నుంచి 27,500 వరకు, తేజ రకం రూ.7,000నుంచి రూ.22,500వరకు, బాడిగి రూ.9,000 నుంచి 26,000వరకు,తాలురకం రూ.5,000 నుంచి రూ.12,500 వరకు ధరపలికింది.

# వినూత్న కార్యక్రమాలతో ఏపిశాక్స్ ముందంజ

**గుంటూరు మెడికల్, ఆగష్టు 29, ప్రభాతవార్త :**
ఎయిడ్స్ మహమ్మారికి మూలకారణమైన హెచ్ఐవి వైరస్ వ్యాప్తిని కట్టడి చేయడంలో వినూత్న కార్యక్రమలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణా సంస్థ (ఏపిశాక్స్)ముందంజలో ఉందని

**--హెచ్ఐవి వ్యాప్తి నివారణలో ప్రెప్ కీలకం**

**--జాతీయస్థాయిలో రాష్ట్ర కార్యక్రమాల అమలుకు నేకో నిర్ణయం**

**--బడుగు వర్గాల ముంగిట్లో ఆరోగ్యపరిరక్షణ సేవలు**

**--ప్రతి ఒక్కరికీ ఆరోగ్య పరిరక్షణా సేవలు అందించాలని సీఎం ఆదేశం**

**--వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని వెల్లడి**

రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి విడదల రజని చెప్పారు.సోమవారం గుంటూరు వైద్య కళాశాలలోని జిఎంసిఎన్‌ఎ హాల్లో జరిగిన ప్రిపేర్ అవగాహన సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ హెచ్ఐవి వ్యాప్తి నిరోధానికి వినూత్న కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ఈ వ్యాధిని కట్టడి చేసేందుకు ముందడుగు వేస్తుందన్నారు.2022జూలై చివరి నాటికి మన రాష్ట్రంలో 3,13,725పిఎల్‌హెచ్ఐవిలు ఉన్నట్లు అంచనా వేయగా 2,65,256మందికి వైరస్ సోకినట్లు గుర్తించామని వివరించారు.ఈ 2,65,256పాజిటివ్ కేసుల్లో 2,02,812మందికి ఇప్పటికే చికిత్స అందిస్తున్నామని మరో 62,444మందికి చికిత్స అందించాల్సి ఉందనిచెప్పారు.

**--హెచ్ఐవి నివారణలో ప్రెప్ కీలకం : ఏపి శాక్స్ పి.డి.నవీన్‌కుమార్**

హెచ్ఐవి వ్యాప్తి నివారణలో ప్రెప్ విధానం అత్యంత కీలకమైందని ఈ కార్యక్రమంలో గౌరవాతిధిగా పాల్గొన్న వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి ,ఎయిడ్స్ నియంత్రణా సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జిఎస్ నవీన్‌కుమార్ చెప్పారు.ఈ అవగాహన సదస్సుకు హాజరైన వైద్య,నర్సింగ్ విద్యార్థులు ఈ విధానానికి రాయబారులుగా వ్యవహరించాలని ఆయన సూచించారు.హెచ్ఐవి వ్యాప్తి నివారణకోసం తాము చేసిన ప్రతిపాదనలకు వెంటనే ఆమోదముద్ర వేస్తూ మంత్రివర్యులు రజని తమకు అత్యధిక సహకారాన్ని అందిస్తున్నారని ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో నేకో ప్రధాన వైద్యాధికారిణి డాక్టర్ శోభిని రాజన్,హెచ్ఐవి నిరోధక కార్యక్రమాల ఐరాస జాయింట్ డైరెక్టర్ డేవిడ్ బ్రిడ్జర్,యుఎస్ సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్,భారత్ డైరెక్టర్ డాక్టర్ మెలిస్సా న్యేండక్,విహెచ్ఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ జోసెఫ్ డి. విలియమ్స్ తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖమంత్రి రజని

# హైకోర్టు సెక్యూరిటీపై చర్యలకు డిమాండ్

**గుంటూరు లీగల్, ఆగష్టు 29, ప్రభాతవార్త :** రాష్ట్ర హైకోర్టు ప్రాంగణంలో న్యాయవాది కరుణాసాగర్‌పై దాడి జరగటం అమానుష చర్య అంటూ ఆంధ్ర న్యాయవాదుల సంఘం ఆగ్రహం వ్యక్తంచేసింది.న్యాయవాదులు రక్షణ చట్టం,న్యాయవాదుల వృత్తిపన్ను అంశాలపై ఆంధ్ర న్యాయవాదుల



ఆంధ్ర న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రసంగిస్తున్న న్యాయవాదులు

సంఘం ఆధ్వర్యంలో స్థానిక అరండల్‌పేటలోని గీతా రీజెన్సీలో శనివారం ఉదయం విస్తృతస్థాయి రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది.సంఘ అధ్యక్షులు ఎన్.వి.రాజారామ్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.సంఘ గౌరవాధ్యక్షులు ఎస్ఆర్ సంకు ఈ సందర్భంగా మాట్లాడుతూ హైకోర్టులో న్యాయవాదికి రక్షణ కల్పించటంలో ప్రేక్షకపాత్ర పోషించిన సెక్యూరిటీపై శాఖా పరమైన చర్యలకు ఆదేశించాలని డిమాండ్ చేశారు.న్యాయవాదులకు ప్రత్యేక భద్రతా చట్టం అమలుపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే దృష్టి సారించాలని,రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ వ్యాపంగా న్యాయవాదులపై దాడులు పెరిగిపోయిన నేపథ్యంలో వాటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని న్యాయవాదులకు వృత్తిపరంగా రక్షణ లేకపోతే న్యాయవ్యవస్థ స్వేచ్ఛగా పనిచేయలేదని పేర్కొన్నారు.

# మునిసిపల్ ఆఫీసు ముట్టడి శోచనీయం

**గుంటూరు నగరపాలక సంస్థ, ఆగష్టు 29, ప్రభాతవార్త :** మున్సిపల్ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి జిల్లా పరిషత్తు ఉపాధ్యాయ సంఘాలు ఆడుతున్న నాటకాన్ని గమనించాలని మున్సిపల్ ఉపాధ్యాయులకు ప్రొగ్రెసివ్ మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు సోమరౌతు శ్రీనివాసరావు కోరారు.ఇంతవరకు మున్సిపల్ అడ్మిని స్ట్రేషన్ ఆంధ్రప్రదేశ్ వారు ఉపాధ్యాయలు సర్వీసు రిజిస్టర్లను అప్డేషన్ చేసి ఉంచమని మాత్రమే కమీషనర్లకు ఉత్తర్వులు ఇచ్చారని,గౌరవ ఎంఈవో మరియు ప్రధానోపాధ్యాయులకు మరే ఇతర విద్యాశాఖ అధికారులకు సర్వీసు రిజిస్టర్లు అప్పగించమని ఉత్తర్వులు ఇవ్వలేదని,కాని కొన్ని జిల్లా పరిషత్తు ఉపాధ్యాయ సంఘాలు మంగళగిరి,రేపల్లె మున్సిపాలిటీల్లో ఎంఈవోలకు సర్వీసు రిజిస్టర్లు అప్పగించే విధంగా ఒత్తిడి తేవడం శోచనీయం అని అన్నారు.ఉత్తర్వులు రాకుండానే జిల్లా పరిషత్తు ఉపాధ్యా సంఘాలు ఈ విధంగా గౌరవ కమీషనర్లపై ఒత్తిడి తేవడం తగదన్నారు.సర్వీసు రిజిస్టర్లలో కొన్ని తప్పులున్నమాట వాస్తవమేనని,అయితే సమస్యను శాంతియుతంగా పరిష్కారం చేసుకోవాలని,కానీ ఈ నెపంతో జిల్లా పరిషత్తు ఉపాధ్యాయ సంఘాలు మున్సిపల్ ఉపాధ్యాయులను తప్పుదారి పట్టించి,సెప్టెంబర్ 2వ తేదిన మున్సిపల్ ఆఫీసుల ముట్టడి కార్యక్రమం చేపట్టాలనడం కేవలం స్వార్థం తప్ప మరొకటి కాదన్నారు.జస్టిస్ ఫర్ పిఆర్సి అన్నారు,ఏమి సాధించారు? ఉపాధ్యాయులకు ప్రభుత్వానికి మధ్య అగాధం సృష్టించారు.ఇప్పుడు మున్సిపల్ ఉపాధ్యాయులను టార్గెట్ చేయడం,వీరి మాటలు నమ్మి సమస్యలలో ఇరుక్కోవడం నష్టతరమని మున్సిపల్ ఉపాధ్యాయులు గమనించాలన్నారు.కేడర్ స్ట్రెంత్ మ్యాపింగ్ జరిగే విషయంలో ఏర్పడిన సమస్యల వల్ల పూర్తయ్యే వరకు మున్సిపల్ కమిషనర్లే డిడిఓలుగా వ్యవహరిస్తున్నారు.కనుక తగినంత సమయం ఉన్న దృష్ట్యా ప్రాతినిధ్యంతో సమస్యను శాంతియుతంగా పరిష్కారం చేసుకోవాలని సోమరౌతు సూచించారు.పోరాటం పేరుతో సమస్యలు సృష్టిస్తున్నారని,ఆ తర్వాత మేమే పరిష్కారం చేశామని ప్రగల్భాలు బీరాలు పలకడం పరిపాటిగా మారిందని,కనుక మున్సిపల్ ఉపాధ్యాయ సోదర సోదరీమణులు గమనించాలని కోరారు.ఎవరు కోరితే స్కూల్ ఎడ్యుకేషన్ ఆంధ్రప్రదేశ్ నందు మున్సిపల్ పాఠశాలలను కలపాలని కోరుతూ ఎమ్మెల్సీలు ప్రాతినిద్యం చేశారో గమనించాలని అన్నారు.ఇప్పటికైనా మున్సిపల్ ఉపాధ్యాయులు వివేకంతో,విచక్షణతో ఆలోచించి,సహృదయంతో సహకరించాలని,సమస్యలను శాంతియుతంగా పరిష్కారం చేసుకుందామని కోరారు.

# అభివృద్ధి-సంక్షేమం ప్రభుత్వం ధ్యేయం

**- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య**

**పొన్నూరు, ఆగస్టు 29,ప్రభాతవార్త:**
అభివృద్ధి-సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. మండల పరిధిలోని దండమూడి గ్రామంలో సోమవారం రాత్రి జరిగిన గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో ఆయన గడప గడపకు తిరిగి ఆయా కుటుంబాలకు జరిగిన లబ్దిని వివరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి గ్రామ సర్పంచి భవనం వంశీరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి మాట్లాడుతూ ప్రజా సంకల్పయాత్రలో జగన్మోహనరెడ్డి ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చడం జరిగిందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలు ఆర్థికంగా ఎదగాలన్న ఉద్దేశంతోనే నవరత్నాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. అభివృద్ధి-సంక్షేమం ఈ ప్రభుత్వానికి రెండు కళ్ళు అని చెప్పారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలు అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు ఆకర్షితులై వైకాపాను మర్కొసారి అధికారంలోకి తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. గత ప్రభుత్వాలు సంక్షేమాన్ని, పేద ప్రజల బాగోగులను పట్టించుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్నాథ్, ఇన్‌చార్జి ఎంపిడిఓ పూషడపు శివ సుబ్రహ్మణ్యం, వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య, నాయకులు కోట శ్రీనివాసరావు, ఇక్కుర్తి మల్లిఖార్జునరావు, అంబటి రాఘవయ్య, అంబటి వెంకటేశ్వరరావు, ఆకుల వెంకటేశ్వరరావు, యర్రంశెట్టి రామకృష్ణ, నూతలపాటి మనోహరప్రసాద్, ములుకుదుటి రఘురాం విద్యాసాగర్,వట్టిప్రోలు రంగారావు, మల్లెల రాజు తదితరులు పాల్గొన్నారు.



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పక్కన సర్పంచి భవనం వంశీరెడ్డి

# సున్నితమైన కేంద్ర,రాష్ట్ర సంబంధాలల్లో వివాదాలు తగవు

**గుంటూరు కల్చరల్, ఆగష్టు 29, ప్రభాతవార్త :** ఇటీవల చోటుచేసుకుంటున్న పరిణామాలు కేంద్ర,రాష్ట్ర సంబంధాల అంశాన్ని తెరపైకీ తెచ్చాయని సున్నితంగా ఉండాల్సిన ఆ సంబంధాలు వివాదాల మయమవటం ఆందోళన చెందాల్సిన విషయమని అవగాహన సంస్థ నిర్వహించిన చర్చాగోష్టిలో పాల్గొన్న విద్యావంతులు అభిప్రాయపడ్డారు.చర్చా కార్యక్రమాన్ని విద్యావేత్త ముపాళ్ళ వి.ఎస్ ప్రసాదరావు ప్రారంభిస్తూ కేంద్రంలో రాష్ట్రంలో వేర్వేరు పార్టీలు అధికారంలోనికి వస్తుండడంతో వివాదాలు మొదలయ్యాయని తమకు రావాల్సిన నిధుల విషయంలో హక్కుల విషయంలో రాష్ట్రాలు గొంతెత్తుతున్నాయన్నారు.విశ్రాంత ప్రిన్సిపాల్ రవిబాబు మాట్లాడుత పలు అంశాల విషయంలో కేంద్ర జోక్యం ఎక్కువైందని,రాష్ట్రాల పాలనావ్యవహారంలో కేంద్రం జోక్యం చేసుకుంటుందని సకాలంలో నిధులు విడుదల చేయటం లేదని రాష్ట్రాలు ఆరోపిస్తున్నాయి.రాయల్టీ విషయంలో కూడా కేంద్రం ద్వంద్వప్రమాణాలు పాటిస్తుందన్నారు.చర్చలో అధ్యాపకులు సుబ్బారెడ్డి,సింగరయ్య తదితరులు ప్రసంగించారు.

# అభివృద్ధిలో ఆమడదూరం ఉన్న యానాదులు

**గుంటూరు విద్య, ఆగష్టు 29, ప్రభాతవార్త :** తర తరాలుగా అభివృద్ధికి నోచుకోని యానాదుల జీవితంలో మార్పు రాలేదు అని భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ ఆవేదన వ్యక్తంచేశారు.సోమవారం గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద యానాదులకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి భీమ్ భారత్ జిల్లా కో-ఆర్డినేటర్ ఉప్పలపాటి మున్ని నాయకత్వం వహించగా పాగళ్ళ ప్రకాష్ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ తాతల కాలం నుండి గుంటూరు నడిబొడ్డులో ఉన్న బాలాజీనగర్ లో జీవిస్తున్న పేదలు 100సంవత్సరాల నుండి నివాసం ఉంటున్న యానాదులకు ఇంటిపట్టాలు మంజూరు చేయాలని వారు నగరంలో చిత్తు కాగితాలు ఏరుకొని జీవనం సాగిస్తూ ఉంటున్నారని వారు ఉంటున్న ప్రాంతాన్ని జిల్లా ఉన్నతాధికారులు సందర్శించి తక్షణమే కాలనీ అభివృద్ధి చేయాలని అధికారులను కోరారు.కార్యక్రమంలో భీమ్ భారత్ రాష్ట్ర నాయకులు జెల్ది మోహన్,గుడిపూడి ఆదిశంకర్,భీమ్ భారత్ జిల్లా నాయకులు వెలిచర్ల అంకమ్మ,ఎర్రగుంట్ల సుజాతరావు,తిప్పబాతిన గోవింద్,చేకూరి కోటేశ్వరమ్మ,మొగిలి శకుంతల,యానాది సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# సుమేధా హైస్కూల్లో తెలుగు భాషా దినోత్సవం

**గుంటూరు విద్య, ఆగష్టు 29, ప్రభాతవార్త :** స్థానిక ఎన్జీఓ కాలనీలోని సుమేధా హైస్కూల్లో తెలుగు భాషా దినోత్సవం,జాతీయ క్రీడా దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్ మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి పంతులు తెలుగు భాషకోసం ఎనలేని కృషిచేశారన్నారు.అలాంటి మహనీయులను తెలుగుభాష ఉన్నంతవరకు విద్యార్థులు గుర్తుంచకోవలసిన అవసరం ఉందన్నారు.అందుకే ఆయన జన్మదినాన్ని తెలుగుభాష దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు.మనదేశంలో ఎందరో క్రీడాకారులు దేశప్రతిష్టలను ప్రపంచానికి చాటిచెప్పారు.వారిలో మన హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్,ఆయన విశేష క్రీడా ప్రతిభను ప్రదర్శించి ఎన్నో బంగారు పతకాలను సాధించారు.ధ్యాన్‌చంద్ పుట్టినరోజుని భారతదేశం జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకుంటుందని విద్యార్థులకు తెలియజేశారు.కార్యక్రమంలో విద్యార్థులు వివిధ కవుల వేషధారణలతో అలరించారు.

ప్రభాత వార్త
స్టాఫ్ రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను
విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పల్నాడు, గుంటూరు జిల్లాల్లో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తి గలవారికి స్టాఫ్‌రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.
అభ్యర్థులకు కావలసిన అర్హతలు
- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన
స్టాఫ్ రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు
మాచర్ల,మాచర్ల మునిసిపాలిటీ, పిడుగురాళ్ల , పిడుగురాళ్ల టౌన్, పిడుగురాళ్ల రూరల్, సత్తెనపల్లి ,సత్తెనపల్లి టౌన్,సత్తెనపల్లి రూరల్, పత్తిపాడు , పత్తిపాడు టౌన్ , పెదకూరపాడు, పెదకాకాని
దుగ్గిరాల, నిజాంపట్నం, మేడికొండూరు, చేబ్రోలు
ఆసక్తిగల అభ్యర్థులు తమ బయోడేటాతో సంప్రదించగలరు
యూనిట్ కార్యాలయము
NH-5, చిలకలూరిపేట రోడ్, అంకిరెడ్డిపాలెం, గుంటూరు
ఫోన్: 9848171767

# పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలి

## -పార్టీ సభ్యత్వ నమోదు త్వరితగతిన పూర్తి చేయాలి

**పిట్టలవానిపాలెం,ఆగస్టు29,ప్రభాతవార్త:** వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెల్లాల్సిన బాధ్యత కార్యకర్తలదే నని టిడిపి నియోజకవర్గఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ తెలిపారు.మండల పరిదిలోని టిడిపి కార్యాలయంలో సోమవారం మండల పార్టీ విసృత స్థాయి సమావేశాన్నినిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికలో టిడిపి బలోపేతానికి కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలన్నారు. రాష్ట్రం మరళా గాడిన పడాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రిగా రావాలన్నారు.తెలుగుదేశం పార్టీ కార్యాకర్తలకు అండగా ఉంటానని తెలుగుదేశం పార్టీ ఒక కుటుంబమన్నారు.దీనిలో అందరూ సమానమే నన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు ఓటరు వెరిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలన్నారు.టిడిపి పాలనకు వైసిపి పాలనకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. అటువంటి వైసిపి పాలనకు చమరగీతంపాడే సమయం అసన్నమైందన్నారు.వైసిపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో శాంతి భద్రతలు కరువయ్యాయన్నారు.అదే విధంగా గ్యాస్,డీజిల్,పెట్రోల్ ధరలు అమాతరంగా పెరిగి ప్రజలు ఇబ్బందులు గురయ్యే విధంగా పాలన సాగిస్తున్నారన్నారు.తెలుగుదేశంపార్టీ కార్యకర్తగా నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ వారికి అండగా ఉంటానన్నారు.అదే విధంగా ప్రతి కార్యకర్త గ్రామస్థాయిలో ఇంటింటికి తిరిగి వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక పాలనను వివరించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టిడిపి నియోజకవర్గఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ

# ఘనంగా నాయుడమ్మశతజయంతి ఉత్సవ కార్యక్రమం

**బాపట్లరూరల్,,ఆగస్టు29,ప్రభాతవార్త:**
శాస్త్ర సాంకేతిక రంగాల్లో నాయుడమ్మ చేసిన కృషి ఎనలేనిదని ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ షేక్ నజీర్ తెలిపారు.స్థానిక ఇంజనీరింగ్ కళాశాల్లో సోమవారం పద్మశ్రీ డాక్టర్ యలవర్తి



నాయుడమ్మ శతజయంతి ఉత్సవాలను ఘనంగానిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయుడమ్మ దేశం కోసం చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు.నాయుడమ్మ ఆశయాలకు అనుగుణంగా నేటి యువత పయనించాలన్నారు.అనంతరం నాయుడమ్మ జయంతి సందర్భంగా విద్యార్థులకు క్విజ్,వకృత్వ పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించటం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్,వైస్‌ప్రిన్సిపల్ ఎస్ రవికుమార్,ఎన్ఎస్ఎస్ అధికారి డి.నిరంజన్‌బాబు,అధ్యాపకులు,అధ్యాపకేతం సిబ్బంది వంకాయపాటి హారిబాబు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెల్లడంలో మహిళా సంఘాల పాత్ర అద్వితీయం

**కర్లపాలెం,,ఆగస్టు29,ప్రభాతవార్త:**ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి చురుకుగా తీసుకుపోవడంలో మహిళా సంఘాలు ముఖ్య పాత్రను పోషిస్తున్నాయని తహాశీల్దార్ కేశవనరాయణ తెలిపారు.స్థానిక వైఎస్ఆర్ క్రాంతి పథకంలో కార్యాలయంలో సోమవారం మండలసమాఖ అధ్వర్యంలో సమావేశాన్నినిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అధిగాపాల్గోన్న తహాశీల్దార్ కేశవనారాయణ


సమవేశంలో మాట్లాడుతున్న ఎంపిడివో ఎలిషాబాబు

మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్ మహిళా పక్షపాతని మహిళలకు కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నారన్నారు. వైఎస్ఆర్ ఆసరా,జగనన్న తోడు,వైఎస్ఆర్‌సున్నా వడ్డీ,వైఎస్ఆర్ చేయూత,అమ్మవడి పథకాలను మహిళలకు అందిస్తున్నారన్నారు.ప్రభుత్వం మహిళలకు పారిశ్రామికంగా ఆర్ధికంగా ముందుంచడానికి అనేక ప్రవేటు కంపేనీలతో మహిళా సంఘాల తయారి వస్తువులు కోనుగోలు కోసం ప్రభుత్వమే అగ్రిమెంట్ చేయడమే కాకుండా బ్యాంకుల ఆర్ధిక రుణ పరిమితి రూ.20లక్షలకు పెంచటం జరిగిందన్నారు ఎంపిడివో ఏలిషాబాబు మాట్లాడుతూ మహిళా సంఘాలు బ్యాంకుల మన్నలను పోంది అత్యదికక రుణాలు పొందటమే కాక సమాజిక అభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషిస్తున్నారన్నారు. .మహిళా సంఘాలు ప్రభుత్వ పథకాలు అందిపుచ్చుకుని అవసరమైన శిక్షణలు పొంది ప్రతి మహిళా వ్యాపార ఉత్పత్తి రంగం వైపు పయనించాలన్నారు.డిఆర్‌డిఎ,శ్రీనిది ఎడిఏ చెన్నకేశవులు మాట్లాడుతూ ప్రతి మహిళా జీవనోపాధి కోసం శ్రీనిధి రుణాలు పొంది ఆర్ధికంగా మెరుగు పడాలన్నారు.ప్రతి మహిళలకు రూ.50 వేల వరకు రుణాలు పొందే అవకాశం ఉందన్నారు.అనంతరం ఆగస్టు 15న ఉత్తమ అవార్డు పోందిన ఎలిషాబాబును పూలమాలలు,దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మండల సమాఖ్య ప్రతినిధులు నసీమా,నాగలక్ష్మి,శ్రీనివాసరెడ్డి,పూర్ణచంద్రరావు,శివకోటేశ్వరరావు, లక్ష్మిసపోమేశ్వరీ,శ్రీనిధి మేనేజర్ అమరావతి,తదితరులు పాల్గొన్నారు.

# ఆంక్షలు తొలగించాలి

## - బిజెపి నాయకుల డిమాండ్

**పొన్నూరు, ఆగస్టు 29,ప్రభాతవార్త:** వినాయక చవితి ఉత్సవాలలో ఆంక్షలు విధించి ప్రభుత్వం భక్తులను వేధింపులకు గురి చేస్తోందని, ఇది సరైన విధానం కాదని, ఆంక్షలు ఎత్తివేయాలని బిజెపి నాయకులు తహాశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదారానాథ్‌కు వినతిపత్రం అందజేశారు. హిందువులు అత్యంత పవిత్రంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకొనే వినాయకచవితి ఉత్సవాలను నిర్వహించే



నిర్వాహకులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకొనే విధంగా విధించిన ఆంక్షలను ఎత్తివేయాలని కోరారు. వినతిపత్రం అందజేసినవారిలో మొగిలిపువ్వు సాంబశివరావు, కలపాల శ్రీనివాసరావు, గోవాడ వెంకటకృష్ణారావు, తోట జనార్ధనరావు తదితరులు పాల్గొన్నారు.

**స్పందనకు తొమ్మిది అర్జీలు:**

సోమవారం తహాశీల్దార్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమానికి తొమ్మిది అర్జీలు అందినట్లు తహాశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్నాథ్ తెలిపారు. 22ఎకి సంబందించి రెండు అర్జీలు, రేషన్‌కార్డుల కోసం రెండు అర్జీలు,వినాయక చవితి ఆంక్షలపై రెండు అర్జీలు, సర్వే కోసం రెండు అర్జీలు, పొజిషన్ సర్టిఫికెట్ల కోసం ఒక అర్జీ అందినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బిఎం శేషమాంబ, వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# స్పందన ఆర్జీలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు

**బాపట్ల,ఆగస్టు29,ప్రభాతవార్త:**
స్పందన అర్జీలను పరిష్కరిచండంలో నిర్లక్ష్యం చేసిన అధికారులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ హెచ్చరించారు.స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సోమవారం స్పందన కార్యక్రమాన్ని


స్పందన కార్యక్రమంలో ఆర్జీదారుల నుంచి వివరాలను తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను అధికారులు 48 గంటల లోపు పరిష్కరించాలన్నారు.ప్రభుత్వం విధించిన గడువులోపు అర్జీలను పరిష్కరించని అధికారులకు షోకాజ్ నోటీసులు అందించటం జరుగుతుందన్నారు. అర్జీదారులు ఒకే సమస్యపై పదే పదే స్పందన కార్యక్రమానికి రాకూడదన్నారు.అనంతరం స్పందన సమావేశపు మందిరంలో తెలుగుభాషా ధినోత్సవం సందర్భంగా జిడుగు రామూర్తి చిత్రపటానికి కలెక్టర్ విజయకృష్ణన్,జాయంట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.తెలుగు భాష పట్ల ప్రతి ఒక్కరూ పట్టు సాధించాలన్నారు.తెలుగు భాషను అభివృద్ధి చేయడానికి జిడుగు రామూర్తి చేసిన సేవలను అమె కోనియాడారు.ఈ కార్యక్రమంలో సిపివో భరత్‌కుమార్,ద్వామా పీడి శంకర్‌నాయక్,వ్యవసాయశాఖ జెడి అబ్దుల్‌సత్తార్ రవాణా శాఖ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి,పశుసంవర్ధక శాఖ జెడి హానుమంతరావు,మత్స్య శాఖ జెడి సురేష్,ఫౌరసరఫరాల శాఖ డిఎస్‌వో విలియమ్స్,డిఎం శ్రీలక్ష్మి,అర్అండ్‌బి ఎస్ఈ శ్రీనివాసరావు,పంచాయితి రాజ్ ఎస్ఈ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# ఛలో విజయవాడకు అనుమతులు లేవు

## -ఉద్యోగులందరూ పోలీసులకు సహకరించాలి -చట్ట ఉల్లంఘనకు పాల్పడితే ఉద్యోగస్తులపై క్రిమనల్ కేసులు

**బాపట్లరూరల్,ఆగస్టు29,ప్రభాతవార్త:**
సిపిఎస్ రద్దు కోసం ఉద్యోగ సంఘాలు సెప్టెంబర్ 1వ తేదిన చెపట్టిన ఛలో విజయవాడకు అనుమతులు లేవని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. స్థానిక రైల్వేస్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన పికెట్ పాయింట్‌ను సోమవారం జిల్లాఎస్పీ వకుల్ జిందాల్ తన సిబ్బందితో


రైల్వే స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన పికెట్ పాయింట్‌ను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు చెపట్టిన ఛలో విజయవాడ కారర్యక్రమానికి అనుమతులు లేని కారణంగా ఉద్యోగులందరూ శాంతి భద్రత పరిరక్షణ దృష్టిలో పెట్టుకుని పోలీసులకు సహకరించాలన్నారు.రైల్వే స్టేషన్ బస్‌స్టేషన్‌లో ఇతర ముఖ్యమైన ప్రదేశాలల్లో పోలీసు అధికారులు బందోబస్తు ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని తనిఖీ చేయడం జరుగుతుందన్నారు.ఉద్యోగులు చెపట్టే నిరసనకార్యక్రమంలో కొన్ని అసాంఘీక శక్తులు,నేరస్తులు,కొన్ని రాజకీయ శక్తులు చేరి శాంతి భద్రతలకు విఘాతం కల్పించే అవకాశం ఉందన్నారు.ఏవరైనా దీనికి విరుద్ధంగా ప్రవర్తిస్తే ఉద్యోగులపై క్రిమనల్ కేసులు నమోదు చేస్తామన్నారు.గత కొన్ని రోజుల నుంచి సోషల్ మీడియాలో ఛలో విజయవాడ సిఎం ఇంటి ముట్టడికి సంబందించిన పోస్టులను పోస్టు చేస్తూ ఉద్యోగస్తులను రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తున్న ఉద్యోగ సంఘ నాయకులపై ఉద్యోగ సంఘ నాయకుల పై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.ఇప్పటికే సెక్షన్ 149 సిఆర్‌పిసి నోటీసులుజారీ చేయడం జరిగిందన్నారు. ఈ నోటీసులను ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదుచేస్తామన్నారు.అందువలన ఉద్యోగస్తులదరూ అనుమతి లేని ఈ కార్యక్రమంలో పాల్గొని శాంతి భద్రతలకు విఘాతం కల్గించవద్దని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో అడిషినల్ ఎస్పీ పి.మహేష్,బాపట్ల ఎస్డీ పివో ఏ.శ్రీనివాసరావు,డిఎస్‌పి ఆతిన శ్రీనివాసరావు,సిఐ కృష్ణయ్య,రూరల్ సిఐ కడప శ్రీనివాసరెడ్డి,ఆర్పిఎఫ్ జిఆర్‌పి అధికారులు ,సిబ్బంది, పాల్గొన్నారు.

# స్పందన పిర్యాదులను గడువులోపు పరిష్కరించాలి

## -అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు-స్పందన కార్యక్రమంలో 60 పిర్యాదులు

**బాపట్ల,ఆగస్టు29,ప్రభాతవార్త:**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా సమస్యల సత్వర పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో ని పిర్యాదులను గుడువులోపు పరిష్కరించాలని లేని పక్షంలో చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు.స్థానిక జిల్లా పోలీసు


స్పందన కార్యక్రమంలో అర్జీలను స్వీకరిస్తున్నజిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ వకుల్‌జిందాల్ మాట్లాడుతూ జిల్లా పోలీసు ప్రధాన కార్యలయంలో ప్రతి సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.ప్రజలు జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చి స్వేచ్ఛగా తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు.ప్రజల సమస్యలను సంబందిత పోలీసు స్టేషన్ అధికారులకు పంపి త్వరిత గతిన చట్ట పరిదిలో విచారణ జరిపించి గడువు లోగా సమస్యలను పరిష్కరిస్తామన్నారు.స్పందన కార్యక్రమంలో వచ్చిన పిర్యాదులను త్వరిత గతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని అధికారులనుఅదేశించారు.స్పందన కార్యక్రమంలో మొత్తం 60 పిర్యాదులు నమోదు అయ్యాయన్నారు. వీటిలో కుటుంబ కలహాలు ఆర్ధిక లావాదేవీలు,భూవివాదాలు,ఇతర సమస్యల పిర్యాదులు వచ్చాయన్నారు. వీటన్నిటిని సంబందిత పోలీసు స్టేషన్‌లకు పంపించామన్నారు.ఈ స్పందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్,స్పందన సెల్ ఇన్స్పెక్టర్ మాలకోండయ్య,పాల్గొన్నారు.

# ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలి

**కొల్లూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త:** పంట వేసిన ప్రతి రైతు తాము వేసిన పంటను ఈ క్రాప్‌లో నమోదు చేయించుకోవాలని ఎఓ ఆర్ వెంకటేశ్వరరావు తెలిపారు. సోమవారం కొల్లూరు 3 ఆర్‌బికె పరిధిలోని రైతులకు పంట నమోదుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన


రైతులతో మాట్లాడుతున్న ఎఓ ఆర్ వెంకటేశ్వరరావు

మాట్లాడుతూ పంట నష్టపరిహారం, పంటల భీమా, మద్దతు ధరకు పండించిన పంటను అమ్ముకోవటం, సున్నావడ్డీకి పంట రుణాలు, విత్తనాలు, ఎరువులు , పురుగు మందులు,ఆర్‌బికెలో కొనుగోలు మొదలగు ప్రభుత్వ పథకాలు లబ్ది పొందవచ్చున్నారు. సెప్టెంబరు 5లోపు ఈ పంట నమోదు చేయించుకోవాలన్నారు. డిఏపి ఎరువులకు బదులుగా కాంప్లెక్స్ ఎరువులు వాడాలన్నారు. పిఎంకిసాన్‌కు ఇకెవైసి 31వ తేదీలోగా చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్ఎ గోపిరాజు, తెనాలి హబ్‌మేనేజర్ సిబ్బంది పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

**చెరుకుపల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త:**
పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు రోజూ గ్రామాలలోని చెత్తను తీసివేయాలని ఎంపిపి మత్తి దివాకర రత్నప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో జగనన్న స్వచ్ఛసంకల్పంలో భాగంగా తడిచెత్త పొడిచెత్త సేకరించేందుకు మండలంలోని 10 పంచాయితీలకు ట్రైసైకిళ్ళను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేకించిన చెత్తను త్వరగా కంపోస్ట్‌యార్డుకు తరలించేందుకు ట్రైసైకిళ్ళు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఎంపిటిసిలు, సరపంచ్‌లు, కార్యదర్శులు, అదికారులు, పాల్గొన్నారు.



# డీఏపీ కోసం రైతులకు ఆందోళన వద్దు..ఆర్‌బికెలలో ఉంది..

**కొల్లిపర,అగస్టు 29 ప్రభాతవార్త:** డీఏపీ..యూరియా ఆర్‌బికె సెంటర్‌లలో రైతులకు అందుబాటులో ఉందని..రైతులు సద్వినియోగించుకోవాలని మండల వ్యవసాయాధికారి వెంకట్రావు తెలియజేసారు.సోమవారం మండల పరిధిలోని వల్లభాపురం కనకదుర్గా ఎరువుల షాపుకు 20 టన్నుల డీఏపి రావటంతో ఆయన పరిశీలించి రైతులకు పంపిణీ చేయించారు.ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ మండలంలో డీఏపీ..యూరియా ఉందని రైతులు ఆందోళన చెందవలసిన పరిస్థితి లేదన్నారు.కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు,రైతులు పాల్గొన్నారు.


ఎరువుల డీలర్లతో మాట్లాడుతున్న మండల వ్యవసాయాధికారి వెంకట్రావు

# కొల్లిపర మండల నూతన ఎంఈఓగా వెంకటేశ్వరరెడ్డి

**కొల్లిపర,అగస్టు 29 ప్రభాతవార్త:**
మండల నూతన ఎంఈఓగా వెంకటేశ్వరరెడ్డి సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు.పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వరరెడ్డిని పలువురు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు అభినందించారు.ఈ సందర్భంగా ఎంఈఓ వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సహకారంతో మండల విద్యాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు.



# ప్రియుడిమోజులో భర్తను హత్యచేసిన భార్య..

## ఆ ప్రియుడికి యావజ్జీవ కారాగార శిక్ష

**కొల్లిపర,అగస్టు 29 ప్రభాతవార్త:** ప్రియుడిమోజులో భర్తను హత్యచేసిన భార్య..ఆ ప్రియుడికి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ జిల్లా నాల్గవ అదనపు జడ్జి జీ.రామ్‌గోపాల్ సోమవారం తీర్పు వెలువరించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 2017 ఫిబ్రవరి 22 న కొల్లిపరకు చెందిన నూతక్కి దీనప్రసాద్(24) నిద్రిస్తుండగా అతని భార్య సౌజన్య(23'ప్రియుడు సజ్జల నాగరాజు(28)తో కలసి అర్ధరాత్రి సమయంలో భర్త మెడను కత్తితో నరికారు.దీంతో దీనప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడి తల్లి నాగమ్మ పిర్యాదు మేరకు అప్పటి తెనాలి డీఎస్పీ పి.రమణమూర్తి కేసు దర్యాప్తు చేసి చార్జిషీట్ దాఖలు చేసారు.దీనిలో సోమవారం నాల్గవ అదనపు జిల్లా జడ్జి జీ.రామ్‌గోపాల్ తమ తీర్పులో ఇద్దరూ ముద్దాయిలు అయిన భార్య సౌజన్య,ప్రియుడు నాగరాజుకు యావజ్జీవ కారాగార శిక్ష,వెయ్యి రైపాయలు జరమానా విధిస్తూ తీర్పు వెలవరించారు.ప్రాసిక్యూషన్ తరుపున ఎన్.శారదా మణి కేసును వాదించారు.

# ఘనంగా నందమూరి హరికృష్ణ వర్ధంతి

**తెనాలి,అగస్టు 29 ప్రభాతవార్త:** మాజీ మంత్రి,టీడీపీ మాజీ పొలిట్‌బ్యూరో సభ్యులు నందమూరి హరికృష్ణ సేవలు చిరస్మరణీయమని టీడీపీ నాయకురాలు అన్నాబత్తుని జయలక్ష్మీ పేర్కొన్నారు.స్థానిక శివాజీచౌక్‌లో టీడీపీ ఆద్వర్యంలో నందమూరి హరికృష్ణ 5 వ వర్ధంతిని పార్టీ శ్రేణులు ఘనంగా


హరికృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న టీడీపీ నాయకులు

నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం పేదల కోసం ఏర్పాటుచేసిన అన్నాక్యాంటిన్‌ను ప్రారంభించి అన్నదానం గావించారు.నిస్సహాయులు..నిరుపేదల ఆకలి తీర్చకటమే ధ్యేయంగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆద్వర్యంలో అన్నాక్యాంటిన్ సేవలు శివాజీచౌక్‌లో ప్రతి రోజూ కొనసాగుతాయని నేతలు వెల్లడించారు.కార్యక్రమంలో తాడిబోయిన హరిప్రసాద్,పాలడుగు ప్రణీత్,జొన్నాదుల మహేష్, రమాదేవి,ప్రేమ్‌కుమార్,కొండమరాజు,మల్లవరపు విజయ్,పలువురుటీడీపీ నాయకులు,పాల్గొన్నారు.

# భారీ వర్షానికి జలమయమైన రోడ్లు

**పొన్నూరు, ఆగస్టు 29,ప్రభాతవార్త:** సోమవారం ఉదయం కురిసిన భారీ వర్షానికి పట్టణంలోని పలు రోడ్లు జలమయమయ్యాయి. ఆర్టీసి డిపో పూర్తిగా నీటిలో ఉండి పోయింది. బస్సులు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. దీంతో బస్సులను డిపోలోకి రాకుండానే వెళ్ళే విధంగా అధికారి చర్యలు చేపట్టారు. పట్టణంలోని అనేకరోడ్లు జలమయమయ్యాయి, కాలువలు సక్రమంగా లేకపోవడంతో వర్షం ఎప్పుడు వచ్చినా రోడ్లపైనే నీరు నిలిచి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోంది. ఇప్పటికైనా అధికారులు నీటి సామర్ధాయనికి తగ్గట్లుగా కాలువల నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.

# మిడిమిడి జ్ఞానంతో టిడిపి నాయకుల విమర్శలు

**నరసరావుపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త :** మిడిమిడి జ్ఞానంతో టిడిపి నాయకుల విమర్శలకు దిగుతున్నారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. 23వ వార్డులో పర్యటించి స్థానికులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు.



కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

ప్రభుత్వం నుండి వారికి అందుతున్న వివిధ సంక్షేమ పథకాలను తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రొంపిచర్ల మండలంలోని సుబ్బయ్యపాలెం, ఇతర గ్రామాలలో తెలుగుదేశం నాయకులు దాడులు చేసి ఏమి తెలియనట్లు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. పట్టణంలో ఎందరో మహనీయుల విగ్రహాలను గడిచిన మూడేళ్ళ కాలంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రజలకు ఎన్నో సేవలు అందించి ఆరోగ్యశ్రీ ద్వారా ఎందరో ప్రాణాలను నిలిపి ఈ రోజుకి లక్షలాది మంది గుండెల్లో సజీవంగా నిలిచిన వై.ఎస్.విగ్రహం పట్టణంలో ఒక్కటి ఏర్పాటు చేసుకుంటే దానిపై ఓర్వలేక టిడిపి విమర్శలు చేయడం దారుణమన్నారు. 2010లో వై.ఎస్.విగ్రహ ఏర్పాటుకు తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా అబద్దాలు, అసత్యాలు, తెలియని తనంతో ఆరోపణలు చేయడం మానుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడలు చదువుతో పాటు అవసరం

**నరసరావుపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త** : క్రీడలు చదువుతో పాటు అవసరమని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా స్థానిక మున్సిపల్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడలలో విజేతలుగా నిలిచిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వారిని ఉద్దేశించి మాట్లాడుతూ హాకీ క్రీడలో దేశాన్ని ప్రపంచంలోనే ఉన్నతంగా నిలిపిన ద్యాన్‌చంద్ జన్మదినం సందర్భంగా ప్రతి ఏడాది క్రీడా దినోత్సవాన్ని సాంప్రదాయంగా జరుపుకుంటున్నామన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులకు చదువులో ర్యాంకులతో పాటు క్రీడలలో మంచి నైపుణ్యత ఉండాలని కోరుకోవాలన్నారు. కేవలం పుస్తకాలకు, తరగతి గదులకు, ఇంటికి మాత్రమే విద్యార్థులకు పరిమితం చేయకూడదన్నారు. ఏదో ఒక ఇష్టమైన క్రీడల్లో విద్యార్థులు రాణించే విధంగా తగిన శిక్షణ, ప్రాక్టీస్ ఉండాలన్నారు. రాష్ట్రానికి, దేశానికి పేరు తెచ్చే విధంగా క్రీడల్లో రాణించాలన్నారు. స్పోర్ట్స్ కోటాలో విద్యలోనూ, ఉద్యోగాలలోనూ అవకాశాలు ఉంటాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజశేఖరరెడ్డి, పి.డి.లు పాల్గొన్నారు.

# తెలుగుభాష గొప్పది

**: ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి**

**నరసరావుపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త :** తెలుగుభాష ఎంతో గొప్పదని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. పట్టణంలో తెలుగుభాష దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు.



తెలుగుభాష దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, జేసి శ్యామ్‌ప్రసాద్, అధికారులు

స్థానిక స్టేషన్‌రోడ్డులోని తెలుగు తల్లి విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌లు పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. ప్రపంచ దేశాలలో అత్యధిక ప్రజలు ఇష్టపడేది, మధురమైనది తెలుగుభాష అని అన్నారు. పండిత పామరులకు తెలుగుభాష నేర్చుకోవడానికి సులభంగా ఉంటుందన్నారు. తెలుగుభాషకు విశేషమైన సేవలను గిడుగు రామమూర్తి వంటి వారు అందించారని తెలిపారు. మహనీయులు రామ్మూర్తి జన్మదినం సందర్భంగా ప్రతి ఏడాది తెలుగుభాష దినోత్సవాన్ని జరుపుకోవడం సంతోషమని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.

# విద్యార్థులకు ఉచితంగా నెల్లూరి హాస్పటల్స్ బస్ పాసులు

**నరసరావుపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త :** నెల్లూరి హాస్పటల్ వారి సహకారంతో స్థానిక మున్సిపల్ గరల్స్ హైస్కూల్ నందు విద్యార్థినులకు ఆర్టీసీ బస్ పాసుల పంపిణీ కార్యక్రమాన్ని



సోమవారం నిర్వహించారు. హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ రమేష్ తండ్రి నెల్లూరి నాగయ్య విద్యార్థినులకు బస్ పాసులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ ఉచిత బస్ పాసులను విద్యార్థినులకు అందించడం సంతోషంగా ఉందన్నారు. తమ తండ్రి నాగయ్య ఇదే పాఠశాలలో చదువుకున్నారని తెలిపారు. తాను వైద్య వృత్తిలోకి వచ్చి మంచి పేరు తెచ్చుకునేందుకు ఆయన కృషి దాగి ఉందన్నారు. విద్యార్థినులు బాగా చదువుకొని తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చాలని డాక్టర్ రమేష్ సూచించారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది మోహన్‌రెడ్డి, కోటేశ్వరరావు, శేఖర్ పాల్గొన్నారు.

# నందమూరి హరికృష్ణ ప్రజల మన్ననలు పొందారు

**నరసరావుపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త :** నందమూరి హరికృష్ణ సమాజంలోని అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందారని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో హరికృష్ణ నాల్గవ వర్ధంతి కార్యక్రమాన్ని



హరికృష్ణకు నివాళులర్పిస్తున్న డాక్టర్ అరవింద్‌బాబు, పార్టీ నాయకులు

నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగు ప్రజల మనస్సులను హరికృష్ణ గెలుచుకున్నారని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో రవాణాశాఖ మంత్రిగా సేవలందించారన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉద్యోగాలు కల్పించారని, సినీనటునిగా ఆయన రాణించారని ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గొట్టిపాటి జనార్ధన్‌బాబు, కొల్లి బ్రహ్మయ్య, వాసిరెడ్డి రవి, బడేబాబు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



**పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,**

# సెప్టెంబర్ 1 కార్యక్రమానికి అనుమతులు లేవు

**నరసరావుపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త :** సెప్టెంబర్ 1 కార్యక్రమానికి ఎటువంటి అనుమతులు లేవని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి అన్నారు. స్థానిక కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ కొన్ని ఉద్యోగ సంఘాలు సిపిఎస్ రద్దు కోరుతూ చేపట్టిన మిలియన్ మార్చ్, ఛలో విజయవాడ, సిఎం కార్యాలయ ముట్టడికి పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాలకు పోలీసులు అనుమతులు ఇవ్వలేదని తెలిపారు. ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎటువంటి నిరసనలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించవద్దన్నారు. అనుమతులు లేని కార్యక్రమంలో పాల్గొంటే శాఖాపరంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఉద్యోగులు గమనించి సహకరించాలని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి కోరారు.



# ఎస్‌ఆర్‌కెటి కాలనీ నివాసితుల సమస్యలు పరిష్కరించాలి

**నరసరావుపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త :**
పట్టణ శివారులోని ఎస్‌ఆర్‌కెటి కాలనీ నివాసితుల సమస్యలు పరిష్కరించాలని టిడిపి నియోజకవర్గ



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న డాక్టర్ అరవింద్‌బాబు

ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం కాలనీ నివాసితులతో కలిసి మాట్లాడారు. అనేక సమస్యలు కాలనీలో ఉన్నాయన్నారు. ఎన్నో ఏళ్ళుగా ప్రజా ప్రతినిధులు, అధికారులు ఆ కాలనీ గురించి పట్టించుకోవడం లేదన్నారు. కాలనీలో డ్రైయినేజీ వ్యవస్థ సక్రమంగా లేదన్నారు. కరెంట్ సరఫరా లేక రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఖాళీ స్థలాలు అధికంగా ఉండి పిచ్చిమొక్కలు పెరిగి విష జీవాలు అధికంగా ఉంటున్నాయన్నారు. సమస్యలు పరిష్కరించాలని జిల్లా అధికారులను కోరామని ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు తెలియజేశారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**రొంపిచర్ల, ఆగస్టు 29 ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. మర్రిచెట్టుపాలెం గ్రామంలో ప్రమాదం జరిగింది. గ్రామానికి చెందిన ఏసయ్య (45) తన కుమారుడు హైదరాబాద్ నుండి వస్తున్నాడని తెలిసి ఆయనను తీసుకువచ్చేందుకు నకరికల్లు అడ్డరోడ్డుకు ద్విచక్ర వాహనంపై వెళ్ళారు. ఈ నేపథ్యంలోనే ముప్పాళ్ల నుండి అడ్డరోడ్డు వెళ్తుండగా మర్రిచెట్టుపాలెం గ్రామం వద్ద పాల వాహనం ఏసయ్య వాహనాన్ని ఢీ కొట్టింది. ఆయనను చికిత్స నిమిత్తం తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందారు.

# ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా సమావేశం

**నరసరావుపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త :** ఏపిపిటిడి ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా సమావేశం సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి పి.దామోదరరావు మాట్లాడుతూ ఆర్టీసీ ని ప్రభుత్వంలో విలీనం చేసి ప్రభుత్వం మంచి చేసిందన్నారు. అయితే ప్రభుత్వ ఉద్యోగులకు అందించే సౌకర్యాలలో పెద్దగా మార్పులు రాలేదన్నారు. అనేక అలవెన్స్‌లను ఆర్టీసీ యాజమాన్యం తొలగించిందన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను సిఎం వై.ఎస్. జగన్ పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎం.కోటేశ్వరరావు, బి.కె.రావు, రమేష్, శామ్యూల్, తిరుపతిరావు, సుశీల, పాపయ్య, ఎం.ఎస్.నారాయణ, హరిబాబు, అనూరాధలతో పాటు పిడుగురాళ్ళ, చిలకలూరిపేట, మాచర్ల, వినుకొండ, నరసరావుపేటలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# రాకేష్‌కు తెలుగు సాహిత్య అకాడమి బహుమతి

**రొంపిచర్ల, ఆగస్టు 29 ప్రభాతవార్త :** రాష్ట్ర తెలుగు సాహిత్య అకాడమి విశిష్ఠ బహుమతిని సోమవారం పల్నాడు కవి గూండాల రాకేష్‌కు ప్రధానం చేసింది. తెలుగుభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేకంగా సాహిత్య అకాడమి కార్యక్రమాన్ని నిర్వహించింది. విజయవాడలో కళా అంతర్జాతీయ వేదిక ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహించారు. తెలుగుభాష గొప్పతనంపై రాసిన కవితకు విశిష్ఠ బహుమతిని నిర్వాహకులు అందించారు. కార్యక్రమంలో అకాడమి ఛైర్మన్ పి.శ్రీలక్ష్మి, ప్రతాప్, ఉభయ రాష్ట్రాలకు చెందిన కవులు, రచయితలు పాల్గొన్నారు.



# నూతన మండల విద్యాశాఖ అధికారిగా జి. ఏసురత్నం

**క్రోసూరు ఆగస్టు 29 ప్రభాత వార్త :** క్రోసూరు మండల నూతన విద్యాశాఖ అధికారిగా జి. ఏసురత్నం సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇంచార్జి ఎంఈవో ఏకుల ప్రసాదరావు స్థానంలో బాధ్యతలు స్వీకరించిన జి. ఏసురత్నం కు క్రోసూరు మండల ఉపాధ్యాయులందరి పక్షాన ఘన స్వాగతం పలికారు. ఇప్పటి వరకు



క్రోసూరు మండలానికి విశిష్ట సేవలు అందించిన ఏకుల ప్రసాదరావు ఘన సత్కారం చేసారు. ఈ కార్యక్రమంలో ఊటుకూరు జడ్పిహెచ్ ప్రధానోపాధ్యాయులు ప్రభాకరరావు, క్రోసూరు జడ్పిహెచ్ ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్రరావు, ఉపాధ్యాయులు బొల్ల నరసింహారెడ్డి, కృష్ణ కిశోర్, ఎస్. రాఘవ, ఏడుకొండలు, రవి గోవర్ధన్, జాన్‌పాల్, ఆంతోని, శరత్, కుంభ శ్రీనివాసరావు, కూరాకుల శ్రీనివాసరావు, ఆపరేటర్ షేక్ జరీనా, సిఆర్‌పిలు, తదితరులు పాల్గొన్నారు.


# ఈకేవైసికి 31 చివరి గడువు

**దుర్గి, ఆగస్టు 29, ప్రభాతవార్త :**
పియం కిసాన్ లబ్ధికి ఈకేవైసి నమోదు చేసుకునేందుకు ఈ నెల 31వ తేదీ చివరి గడువు అని మండల వ్యవసాయశాఖాధికారి వై.అమీర్‌రెడ్డి తెలిపారు. మండలంలో ఇంకా ఈకేవైసి చేయించుకోవాల్సిన రైతులు 1300 మంది ఉన్నారని వారు త్వరితగతిన కామన్ సర్వీసు సెంటర్‌లో గానీ, రైతు భరోసా కేంద్రాలలో గానీ ఈకేవైసి చేయించుకోవాలన్నారు. ఈకేవైసి చేయించుకోని రైతులకు పియం కిసాన్ పథకమునకు అనర్హులవుతారని ఈ చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఈ పంట నమోదు కార్యక్రమం జరుగుతుందని రైతులు తాము సాగు చేసిన పంటలను నమోదు చేసుకోవాలని ఎవో సూచించారు.



# రావులాపురంలో గడప-గడపకు మన ప్రభుత్వం

**బొల్లాపల్లి, ఆగస్టు29, ప్రభాతవార్త:**
పేదల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన సాగుతుందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని రావులాపురం గ్రామంలో సోమవారం పర్యటించారు. గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పధకాల అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పధకాలు అందించడం జరుగుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వినుకొండ కేంద్రంగా గుట్కా వ్యాపారం

**అక్రమ ధనార్జనే ధ్యేయంగా రెచ్చిపోతున్న ముఠా - నెలకు రూ. 2 నుంచి 3 కోట్లకుపైనే వ్యాపారం**

**వినుకొండ, ఆగస్టు29, ప్రభాతవార్త:** నిషేధిత గుట్కా, ఖైనీ వ్యాపారానికి వినుకొండ కేంద్రంగా మారింది. అక్రమ ధనార్జనే ధ్యేయంగా కొందరు వ్యక్తులు నిషేధిత గుట్కా వ్యాపారానికి పాల్పడుతున్నారు. లక్షలు విలువ చేసే గుట్కాలను పక్క రాష్ట్రాల నుంచి దిగమతులు చేస్తూ పల్నాడు, గుంటూరు తదితర ప్రాంతాలకు తరలిస్తున్నారు. గుట్కా మత్తులో యువత భవిష్యత్తు నాశమవుతోంది. వినుకొండలో నిషేధిత గుట్కా విక్రయాలకు అడ్డుకట్ట పడటం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. కర్నాటక రాష్ట్రం నుంచి గుట్కా తదితర నిషేధిత ఉత్పత్తులను వినుకొండకు చాటు మాటుగా తీసుకొచ్చి కిరణా దుకాణాలు, పాన్‌షాపులకు యథేచ్ఛగా విక్రయిస్తున్నారు. ఈ అక్రమ వ్యాపారం కోట్లల్లోనే సాగుతున్నట్లు తెలుస్తోంది.



ఇటీవల పట్టణంలో పోలీసులకు పట్టబడ్డ గుట్కా వ్యాపారులు

పోలీసులు తనిఖీలు చేసి గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకోవడం కేసులు నమోదు చేసి అరెస్ట్‌లు చేయడం జరుగుతున్నప్పటికీ పూర్తి స్థాయిలో అడ్డుకట్ట పడటం లేదు. ఈ అక్రమార్కులు గుట్కా రవాణాకు టా మ్యాజిక్, ఆటో, కార్లు, బైక్‌లు వినియోగించి వినుకొండ పట్టణంతోపాటు చుట్టు పక్కల గ్రామాలకు సరఫరా చేస్తున్నారని సమాచారం. కొందరు ముఠాగా ఏర్పడి ఈ అక్రమ గుట్కా వ్యాపారాన్ని ప్రధాన వృత్తిగా ఎంచుకొని పక్కా నెట్‌వర్క్‌తో కొనసాగిస్తున్నారు. కర్నాటకలో రూ. 5 రూపాయలకు దొరికే గుట్కాను ఇక్కడికి తీసుకొచ్చి ఇక్కడి వారి అవసరాన్ని బట్టి రూ. 50 నుంచి 100 వరకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ఇలా మాఫియా ముఠా భారీ మొత్తంలోనే డబ్బులు సంపాదిస్తోంది. వినుకొండలో నెలకు సుమారుగా రూ. 2 నుంచి 3 కోట్ల మేరకు పైనే ఈ దొంగ వ్యాపారం జరుగుతుందని ఒక అంచనా. ఇంత పెద్ద మొత్తంలో ఆదాయం వస్తుండటంతో సరఫరాదారులు పోలీసులకు పట్టుబడినా ఏ మాత్రం లెక్కచేయకుండా బెయిల్‌పై బయటకు వచ్చి తిరిగి ఇదే వ్యాపారం చేస్తున్నారు. ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూసే ఈ గుట్కా ఉత్పత్తుల అమ్మకాలు, సరఫరాదారులపై సంబంధిత అధికారులు పూర్తి స్థాయిలో దృష్టి పెట్టి ఉక్కుపాదంతో అణిచివేయాలని ప్రజలు ఆశిస్తున్నారు.

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

**ఈపూరు, ఆగస్టు29, ప్రభాతవార్త:**
జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని ముప్పాళ్ళ గ్రామంలో ధనలక్ష్మి వ్యాయామ కళాశాల నందు వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకటరావు, కళాశాల బృందం అంతర్జాతీయ హాకీ దిగ్గరం మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రిన్సిపల్ వెంకటరావు మాట్లాడుతూ హాకీ క్రీడలో దేశానికి ఎనలేని కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చిన ధ్యాన్‌చంద్ జయంతిని జాతీయ క్రీడా దినోత్సవంగా ఏటా జరుపుకోవడం ప్రతి క్రీడాకారునికి ఎంతో గౌరవం అన్నారు. విద్యార్థులు, యువత క్రీడల్లో గొప్పగా రాణించి దేశానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ధ్యాన్‌చంద్ స్ఫూర్తిగా ప్రతి క్రీడాకారుడు ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వై. సురేష్, ఎం. సురేష్‌కుమార్, ఆర్ బలరాంనాయక్, ఎం. దాసు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా నందమూరి హరికృష్ణ 4వ వర్ధంతి

**వినుకొండ, ఆగస్టు29, ప్రభాతవార్త:**
స్వర్గీయ నందమూరి హరికృష్ణ 4వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు, టీడీపీ నాయకులు హరికృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జీ.వీ



ఆంజనేయులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంలో, పార్టీ ఉన్నతిలో హరికృష్ణ ఎంతో కీలకంగా వ్యవహరించిన నేత అని కొనియాడారు. సినీనటునిగా, మాజీ మంత్రిగా, మాజీ రాజ్యసభ సభ్యునిగా తెలుగు ప్రజలకు హరికృష్ణ అందించిన సేవలు మరువలేనివన్నారు. ముక్కుసూటి వ్యక్తిత్వం, నీతి, నిజాయితీ కలిగిన గొప్ప వ్యక్తి హరికృష్ణ అని అన్నారు. తెలుగువారి హృదయాల్లో నందమూరి హరికృష్ణ చిరస్మరణీయులుగా ఉంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో గన్నమనేని వెంకయ్య, గద్దె వీరమస్తాన్‌రావు, యూత్ జానీ, దాసరి కోటేశ్వరరావు, సుంకర శ్రీనివాసరావు, ఫరీదు, వీర బ్రహ్మం, గోరంట్ల హనుమంతరావు, తన్నీరు ఆంజనేయులు, శ్రీను, టీడీపీ ముఖ్య నేతలోపాటు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వినాయక చవితి పర్వదినం సందర్భంగా ముందస్తు జాగ్రత్తలు

**క్రోసూరు ఆగస్టు 29 ప్రభాత వార్త :** వినాయక చవితి పర్వదినం సందర్భంగా పాటించవల్సిన నియమ నిబంధనలను మరియు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల గురించి పల్నాడు జిల్లా ఎస్పి రవిశంకర్ సూచనల మేరకు క్రోసూరు మండల ఎస్ఐ ఎం. నారాయణ పలు నియమాలను సూచించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ నారాయణ సోమవారం మాట్లాడుతూ వినాయక విగ్రహ ప్రతిష్ట, పందిళ్ళు, మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి ముందస్తుగా క్రోసూరు మండల పోలీసు స్టేషన్ లో ఎస్.హెచ్.ఓ అనుమతి తప్పని సరిగా తీసుకోవాలని తెలిపారు. వినాయక విగ్రహ ప్రతిష్ట పందిళ్ళు మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి 5 లేదా అంతకంటే ఎక్కువ మంది కమిటిగా ఏర్పడి వారి వివరాలు సంబంధిత పోలీసు స్టేషన్‌లలో తెలిపి, వారి గుర్తింపు కార్డు నకలు కాపీలు పోలీసు వారికి అందజేసి అనుమతి తీసుకోవాలని అన్నారు. విగ్రహాల ఎత్తు, బరువు, ఉత్సవం, నిర్వహించే రోజుల సంఖ్య నిమజ్జనం చేసే తేది సమయం, నిమజ్జన మార్గం మరియు విగ్రహ నిమజ్జనానికి ఉపయోగించే వాహన వివరాలను విధిగా పోలీసు వారికి తెలియజేయాలి. ప్రవేటు స్థలాలు, పంచాయితీ మున్సిపాలిటీకి సంబంధించిన స్థలాల్లో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయదలిచిన వారు ముందుగా పంచాయితీ అనుమతి తప్పని సరిగా తీసుకోవాలి. వినాయక పందిళ్ళు గాని, విగ్రహాలను పెట్టే ప్రదేశంగానీ రోడ్డుపైన ఉండరాదని సూచించారు. అగ్ని మాపక శాఖ, విద్యుత్ శాఖల వారి అనుమతి తప్పని సరిగా తీసుకోవాలని తెలిపారు. పందిళ్ళు మండపాలు వద్ద శబ్ద కాలుష్య క్రమబద్దీకరణ మరియు నియంత్రణ నిబంధనలు2000 ప్రకారం రెసిడెన్సియల్ ఏరియా నందు పగలు 55,రాత్రి 45 డెసిబుల్ కు మించకుండా ఉండే విధంగా చూస్తూ ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లు ఉపయోగించాలి. నిర్ణీత సమయం తర్వాత ఎటువంటి శబ్ద యంత్రాలను ఉపయోగించరాదని తెలిపారు. కావున వినాయక విగ్రహం ఏర్పాటు చేసిన నిర్వాహకులే తగిన భద్రతా ఏర్పాటు చూసుకోవాలని ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగే అవకాశం ఉంటే ముందుగానే క్రోసూరు పోలీసు స్టేషన్ అధికారులకు తెలియపరచాలని క్రోసూరు మండల ప్రజలకు సూచించారు.



మాట్లాడుతున్న క్రోసూరు మండల ఎస్.ఐ నారాయణ

## ట్రావెల్స్ కార్యాలయాల వద్ద తప్పనిసరిగా సిసి కెమేరాలు ఏర్పాటు చేసుకోవాలి

### : పట్టణ సిఐ జి రాజేశ్వరరావు

**చిలకలూరిపేట, ఆగస్టు29,ప్రభాతవార్త:** పట్టణంలోని నరసరావుపేట సెంటర్ వద్దనున్న ట్రావెల్స్ కార్యాలయాల యజమానులు తప్పనిసరిగా తమ కార్యాలయాల వద్ద సిసి కెమేరాలు ఎర్పాటుచేసుకోవాలని పట్టణ సిఐ జి రాజేశ్వరరావు సూచించారు. సోమవారం ఆ యజమానులతో మాట్లాడుతూ ట్రావెల్ ఆఫీస్‌కు వచ్చే ప్రతి బస్‌ను క్షుణ్ణంగా పరిశీలించాలని, బస్‌లో ఎక్కే ప్రయాణికులు ఎమి తీసుకువెళుతున్నారో కూడా పరిశీలించాలని కోరారు. అనుమానస్పద వ్యక్తులు కాని ఎవరైనా ఉంటే తక్షణమే పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సిఐ తెలియచేశారు. ఇటీవల తాతపూడి వద్ద ట్రావెల్స్ బస్‌లో ప్రయాణిస్తున్న ప్రయాణికుడి వద్దనుంచి కొంతనగదు పోవటంతో పట్టణంలో ట్రావెల్స్ బస్‌లలో ప్రయాణంచేసే ప్రయాణికులకు బస్ టికెట్ బుక్‌చేసినప్పుడు పూర్తి సమాచారం సేకరించాలని, సమాచారం సేకరించిన తరువాతనే వారికి టికెట్ ఇవ్వాలని ట్రావెల్స్ యజమానులకు సిఐ సూచించారు.



ట్రావెల్స్ యజమానులతో మాట్లాడుతున్న పట్టణ సిఐ జి రాజేశ్వరరావు

## బుక్కాపురం రైల్‌గేట్ వద్ద ధర్నా చేసిన రైతులు

**నాదెండ్ల, ఆగస్టు29, ప్రభాతవార్త:** గుంటూరు, గుంతకల్లు దక్షిణమధ్య రైల్వే ఆధునీకరణలో భాగంగా నాదెండ్ల మండలం సాతులూరు గ్రామం నుంచి బుక్కాపురం గ్రామానికి వెళ్లే మార్గంలో ఉన్న రైల్వే గేట్ నెంబర్ 290 ను మూసివేశారు. ఈ రోడ్డు మార్గంలో షుమారు 700 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది.



అదేవిధంగా నిత్యం వ్యవసాయ ఉత్పత్తులు రాకపోకలు జరగటం, పశువులు వెళ్లే మార్గం కావటం, పశువులకు పశుగ్రాసం తీసుకురావటానికి, వ్యవసాయ కూలీలు తిరగటానికి ఈ రైల్వే గేటు ద్వారానే జరుగుతుంది. ఈ గేటు మూసివేయటం వలన రైతులకు, రైతు కూలీలకు అనేకమైనటువంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తుతున్నాయి. కావున రైల్వే అధికారులు తక్షణమే గేటును తీసించవలసినదిగా ఆ ప్రాంతానికి చెందిన బుక్కాపురం , సాతులూరుకు చెందిన రైతులు సోమవారం గేటు ముందల ధర్నా చేసారు. దీనితో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. స ్పందించిన పోలీసు అధికారులు అక్కడకి వచ్చి రైతులతో మాట్లాడి అనంతరం రైల్వే అధికారులతోకూడా మాట్లాడటం జరిగింది. రైల్వే అధికారులు గేటు ఓపెన్ చేస్తామని స్పష్టమైన హామి ఇచ్చారని పోలీసులు రైతులకు చెప్పడంతో రైతులు ధర్నా విరమించారు.

## చౌదరయ్య పాఠశాలలో ఇన్‌కంటాక్స్ కమీషనర్ విజయకుమార్‌కు సత్కారం

**చిలకలూరిపేట, ఆగస్టు29,ప్రభాతవార్త:**

పట్టణంలోని సాదినేని చౌదరయ్య పబ్లిక్ స్కూల్‌నందు సోమవారం గత సంవత్సరం 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్దులు ఈ దీపికారెడ్డి, షేక్ రోషిణిలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఇన్‌కంటాక్స్ కమీషనర్ యం విజయకుమార్, విశిష్ట అతిధులుగా పాల్గొన్న వెంకటరెడ్డి, అమరలింగేశ్వరరావును పాఠశాల డైరక్టర్ సి ప్రభాకర్‌రెడ్డి, ధనలక్ష్మీ గ్రూప్ సంస్థల డైరక్టర్ మాదినేని లింగయ్య చౌదరిలు ఘనంగా సత్కరించారు. అదేవిధంగా తెలుగు ఉపాధ్యాయుడైన అళహరి సత్యనారాయణను కూడా ఘన ంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ యస్‌యం భాష, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఫ్లెక్సీలు ప్లాస్టిక్ కాదు - ఫ్లెక్సీ రంగాన్ని బ్రతికించండి

**చిలకలూరిపేట, ఆగస్టు29,ప్రభాతవార్త:**

ఫ్లెక్సీలను నిషేదించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటాన్ని రాష్ట్ర ఫ్లెక్సీ ప్రింటింగ్ ఓనర్స్ అసోసియేషన్ ఆవేదన వ్యక్తం చేస్తూ సోమవారం రాష్ట్ర వ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చింది. దీనిలో భాగంగా చిలకలూరిపేట అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో ఫ్లెక్సి ప్రింటింగ్ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు, సిబ్బంది ప్రదర్శన నిర్వహించారు. అనంతరం స్దానిక తహసిల్దార్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ వినతిపత్రంలో వారు ఫ్లెక్సి రంగాన్ని బ్రతికించండి, ఫ్లెక్సిలు ప్లాస్టిక్ కాదు, ఫ్లెక్సీలను రీసైకిల్ చేయవచ్చు, ఫ్లెక్స్ పరిశ్రమపై ఆధారపడ్డ లక్షలాది కుటుంబాలను రక్షించాలని, దీనిపై ముఖ ్యమంత్రి పునరాలో చించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్దానిక అసోసియేషన్ నాయకులు స్వాతి డిజిటల్ ్స షేక్ అల్లాబక్షు, లక్ష్మీ గ్రాఫిక్ సాయి, వెన్నెల గ్రాఫిక్స్ లక్ష్మణ, డిజిటల్ హరి, క్లాసికల్ బాజి, సభ్యులు పాల్గొన్నారు.



## శాస్త్ర పరిశోధనలకు “సాధీ” ప్రోగ్రామ్

### --కెఎల్‌యు,విజ్ఞాన్,ఏఎన్యూలతో ఎస్‌ఆర్‌ఎం క్లస్టర్

**మంగళగిరి, ఆగస్టు 29, ప్రభాతవార్త :**

కేంద్ర ప్రభుత ్వ పరిధిలోని శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఉన్న విద్యాసంస్థల్లో పరిశోధనలను విస్తృతం చేసేందుకు ఏపి ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ శ్రీకారం చుట్టింది. ఇందుకోసం గుంటూరు,కృష్ణాజిల్లాల్లో ఉన్న ఆచార్య నాగార్జున విశ్వవిధ్యాలయం, కెఎల్ యూనివర్సిటీ, విజ్ఞాన్ యూనివర్సిటీ, ఎయిమ్స్ , మంగళగిరిలతో కలసి క్లస్టర్ ఏర్పడుతుంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రకటించిన సోఫిస్టికెటెడ్ అనలిటకల్ అండ్ టెక్నికల్ హెల్ప్ ఇనిస్టిట్యూట్ (సాధీ) ప్రోగ్రామ్-2022 ద్వారా పరిశోధనలకు అవసరమైన ఉమ్మడి వేదికను ఏర్పాటు చేయనుంది. సోమవారం ఉదయం ఏపి ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీలో జరిగిన సమావేశానికి ఆచార్య నాగార్జున యూనివరి ్సటీ నుంచి డాక్టర్ సిద్దయ ్య, మంగళగిరి ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ముఖేష్ త్రిపాఠి, కేఎల్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య పార్ధసారధి వర్మ, విజా ్ఞన్ వర్సిటీ విసి డాక ్టర్ నాగభూషణ్ లు హాజరయ్యారు. క్లస ్టర్లో లీడ్ పార్టనర్‌గా ఉండే హోస్ట్ ఇనిస్టిట్యూట్ 20వేల చ.గ విస్తీర్ణంలో బిల్డప్ ఏరియాను సమకూర్చాల్సి ఉంటుందని, ఏపిఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ ఇందుకు అన్ని విధాలా అనుకూలమని పేర్కొన్నారు. ఈ సాధీ ప్రోగ్రామ్ ద్వారా సమకూర్చబడే రూ.75కోట్ల విలువ చేసే పరికరాలు 5యూనివర్సిటీల్లోను విస్తృత పరిశోధనలు జరిపేందుకు దోహదం చేస్తాయన్నారు. ఇందుకు ఎయిమ్స్ మంగళగిరి డైరెక్టర్ డాక్టర్ ముఖేష్ త్రిపాఠి, ఏఎన్‌యు ప్రిన్సిపాల్ డాక్టర్ సిద్దయ్య, కెఎల్‌యూ విసి డాక్టర్ పార్ధసారధి వర్మ, విజ్ఞాన్ వర్సిటీ విసి డాక్టర్ నాగభూషణ్‌లు అంగీకరించారు. ఈ సమావేశంలో ఏపి ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ ప్రొఫెసర్లు, ఆయా యూనివర్సిటీల ప్రతినిధులు పాల్గొ ్గన్నారు.

## మంగళగిరిలో ఫ్లెక్సీ యూనిట్లు బంద్...

**మంగళగిరి, ఆగస్టు 29, ప్రభాతవార్త :** ప్రభుత్వం ఫ్లెక్సీలపై విధించిన నిషేధాన్ని తొలగించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఫ్లెక ీ్స ప్రింటర్స్ అసోసియేషన్ రాష్ట్రబంద్ పిలుపులో భాగంగా మంగళగిరిలో స్థానిక ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఫ్లెక్సీ ప్రింటర్స్ యూనిట్లు బంద్ పాటించాయి. నగరంలో ఉన్న 8ఫ్లెక్సీ యూనిట్లు బంద్‌లో పాల్గొని మూసివేశారు. ఈ సందర్భంగా అసోసియేసన్ అధ్యక్షులు షేక్ ఖాజావలి మాట్లాడుతూ తాము ప్లాస్టిక్ నిషేదం, పివిసి 100మైక్రాన్‌లోపు బ్యాన్‌ను అనుసరిస్తామని, అయితే ఫ్లెక్సీ ప్లాస్టిక్ కాదని, 180మైక్రాన్లు కలిగి ఉన ్న ఫ్లెక్సీ రీసైకిల్ రియూజ్ అవుతుందని డిపార్ట్‌మెంట్ ఆఫ్ మెటీరియల్స్ సైన్స్ ఇంజనీరింగ్, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రిపోర్ట్ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం పునరాలోచన చేసి ఫ్లెక్సీలపై నిషేదం ఎత్తివేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు బుల్లా భాస్కర్, వెనిగళ్ళ శివకుమార్, చిల్లపల్లి రాంప్రసాద్, బుస్సా సతీష్, తాడిబోయిన సాయి, కె. శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే ఆర్కేను అసోసియేషన్ నాయకులు కలసి వినతిపత్రం అందజేశారు.

## నందమూరి హరికృష్ణకు ఘననివాళి

**చిలకలూరిపేట, ఆగస్టు29,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ చైతన్య రధసారధి, మాజీమంత్రి, మాజీ రాజ్యసభ సభ్యులు, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యుడు నందమూరి హరికృష్ణ 4వ వర్ధంతి కార్యక్రమాన్ని నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చి త్రపటానికి పార్టీ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్‌ఖాన్ అధ్యక్షత వహించారు. పార్టీ నాయకులు మాట్లాడుతు తెలుగుదేశం పార్టీకి నందమూరి హరికృష్ణ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గుర్రం నాగపూర్ణచంద్రరావు, కంచర్ల శ్రీనివాసరావు, మద్దుమాల రవి, పోపూరి లక్ష్మీ, తొండెపు వెంకయ్య, ఏలూరి తిరుపతయ్య, అద్దంకి అనితాబాయి, టిడిపి మహిళా కౌన్సిలర్లు రాయని హరిత, జంగా సుజాత, కొత్తకుమారి, లక్ష్మీ తిరుమల, కూనల ప్రమీల, వివిధ వార్డుల అధ్యక్ష, కార్యదర్శులు, వివిధ హోదాలలో ఉన్న పార్టీనాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

## అవయవ దానంతో అమరత్వం పొందిన గుంటి వెంకటేశ్వరమ్మ

**చిలకలూరిపేట, ఆగస్టు29,ప్రభాతవార్త:** అవయవ దానంతో అమరత్వాన్ని ఓయాసిస్ సభ్యురాలు గుంటి వెంకటేశ్వరమ్మ పొందారని సంస్ద అధ్యక్షురాలు డాక్టర్ కందిమళ ్ళ జయమ్మ అన్నారు. సోమవారం పట్టణంలోని కెజె ఆసుపత్రి ఆవరణలో ఓయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వెంకటేశ్వరమ్మ సంతాపసభను నిర్వహించారు. ఆమె చిత్రపటానికి సంస్ద సభ్యులందరూ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర ్భంగా డాక్టర్ జమమ్మ మాట్లాడూతూ వెంకటేశ్వరమ్మ సేవా గుణాన్ని, మానవత్వాన్ని గుర్తుచేశారు. ఆమె మరణించిన తరువాత కూడా ఆమె శరీరంలోని అవయవాలను దానం చేసి మరికొందరికి వెంకటేశ్వరమ్మ జీవం పోశారని ఈ సందర్భంగా వివరించారు. అవయవ దానానికి అంగీకరించిన వారి కుటుంబసభ్యులను అభినందించారు. అవయవ దానాలవలన ఉపయోగాలను వివరించారు. వెంకటేశ్వరమ్మ కుమార్తెలు మాట్లాడుతూ తమ తల్లి మరణాంతరం గొప్పతనం, త్యాగాన్ని గురించి కన్నీటి పర్యంతంతో తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సంస్ద కార్యదర్శి కరణం విజయలక్ష్మీ, సంస్ద సభ్యులు కరీమా, శైలజ, బీబీజాన్, ఇందిర, డాక్టర్ బిందుమాధవి, హిమ శైలూష, కందిమళ్ళ నారాయణమూర్తి తదితరులు పాల్గొనా ్నరు.

## నాగబాబుకు రూ2లక్షల చెక్కు అందజేత

**చిలకలూరిపేట, ఆగస్టు29,ప్రభాతవార్త:**

నాసేన కోసం నావంతు కార్యక్రమంలో భాగంగా సోమవారం హైదరాబాద్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో రూ 2లక్షల చెక్కును జనసేన పిఎసి సభ్యుడు కొణిదెల నాగబాబుకు చిలకలూరిపేట జనసేన నాయకుడు పెంటేల బాలాజి అందచేశారు. ఈ సందర్భంగా నాగబాబు బాలాజిని అభినందించారు.



## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయి

**దుర్గి, ఆగస్టు 29, ప్రభాతవార్త :**క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని దుర్గి యస్.ఐ పాల్ రవిందర్ అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా దుర్గి ఎపిమోడల్ స్కూల్‌లో జరిగిన పలు కార్యక్రమాలలో ఆయన ముఖ్య అతిథిగా పాలొ ్గన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలన్నారు. క్రీడలు శారీరక, మానసిక వికాసానికి ఎంతో తోడ్పడతాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రేవతి, యస్‌యంసి చైర్మన్ సురేష్, పాఠశాల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ధరల నియంత్రణలో ప్రభుత్వం విఫలం

**పొన్నూరు, ఆగస్టు 29,ప్రభాతవార్త:** ధరల నియంత్రణలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టిడిపి మండలాధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు అన్నారు. మండల పరిధిలోని



బాదుడే బాదుడు కార్యక్రమంలో కరపత్రాలను పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

మునిపల్లె, వల్లభరావుపాలెం గ్రామాల్లో జగన్మోహనరెడ్డి బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. టిడిపి ప్రభుత్వ హయాంలో ధరలు, ప్రస్తుత ప్రభుత్వంలో నిత్యావసర ధరలను పరిశీలిస్తే ఎన్ని రెట్లు పెరిగాయో ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారన్నారు. రానున్న రోజుల్లో ఈ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. వివిధ రకాల పన్నులు విధిస్తూ పేద, మధ్య తరగతి ప్రజలను పూర్తిస్థాయిలో ఇబ్బందుల పాల్జేశారన్నారు. ఈ కార్యక్రమంలో మొవ్వా వెంకటకృష్ణ, బొర్రు రామారావు, చలమశెట్టి సీతారామయ్య, మాదల వెంకటేశ్వర్లు, పఠాన్ అహ్మద్‌ఖాన్, ఎద్దుసోంబాబు, కొమరగిరి హరికృష్ణ, నాగభైరవ పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ సిఐగా మాతంగి బాబి

**పొన్నూరు, ఆగస్టు 29,ప్రభాతవార్త:** పొన్నూరు అర్బన్ సిఐగా మాతంగి బాబి సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. నెల్లూరు జిల్లా సిఐడి విభాగంలో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడి వచ్చారు. 2009బ్యాచ్‌కి చెందిన బాబి నెల్లూరు జిల్లాలో సిఐడి విభాగంలో అనేక స్థాయిల్లో పనిచేశారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న పి.శరత్‌బాబు విఆర్‌కు బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బాబి మాట్లాడుతూ పట్టణంపై పూర్తి అవగాహన చేసుకొని సేవలు అందిస్తానన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఉందని తన దృష్టికి వచ్చిందని, ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. బాధితులు నేరుగా తనను కలిసి సమస్యలను పరిష్కరించుకోవచ్చున్నారు. జిల్లా ఉన్నతాధికారులు చెప్తున్న విధంగానే ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తానని చెప్పారు.



## స్టెమ్ పాఠశాలలో తెలుగుభాష,జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమాలు

**గుంటూరు విద్య, ఆగస్టు 29, ప్రభాతవార్త :** స్థానిక నగరంలోని స్టెమ్ పాఠశాల్లో నేడు గిడుగు రామ్మూర్తి పంతులు జన్మదినోత్సవం సందర్భంగా తెలుగుభాషా దినోత్సవం కనులపండువగా జరిగింది. గిడుగు రామ్మూర్తి పంతు లు చిత్రపటాని కి పూలమాలల తో ఘనంగా సత్కరించారు. ఇదేరోజు భారత హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ క్రీడాదినోత్సవంగా కూడా జరగటం విశేషం. విద్యార్థులకు అనేక ఆటల పోటీలు నిర్వహించారు. పోటీల అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫాదర్ భరత్ మాట్లాడుతూ తెలుగు భాష గొప్పతనాన్ని గురించి మాట్లాడుతూ తెలుగు భాష ఏవిధంగా నిరాధరణకు గురవుతుందో, భాషను మనం ఏవిధంగా కాపాడుకోవాలో తెలియజేస్తు, శారీరక వ్యాయామానికి క్రీడలు ఎలా దోహదపడతాయో వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## గిడుగును స్మరించకుండా తెలుగుభాష గురించి మాట్లాడలేం

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 29, ప్రభాతవార్త :**

గిడుగును స్మరించకుండా తెలుగుభాష గురించి మాట్లాడలేమని, ఆయన తన జీవితంలోని ప్రతిక్షణాన్ని భాషా సంబంధమైన పరిశోధనలకే వెచ్చించారని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సాహితీవేత్తలు, కళాకారులు నివాళులర్పించారు. అవగాహన సంస ్థ కార్యాలయంలో తెలుగుభాషా




ఉద్యమనేత గిడుగు రామ్మూర్తి జయంతి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో నాటక రచయిత కావూరి సత్యనారాయణ మాట్లాడుతూ తన జీవితాన్ని భాషా ఉద్యమాల కోసం వెచ్చించిన కార్యశూరుడు గిడుగు అని ఆయన తొలి తెలుగు ఆధునిక భాషావేత్త, తెలుగు సరస్వతి నోముల పంట గిడుగు రామ్మూర్తి అని నివాళులర్పించారు. రచయిత్రి పింగళి భాగ్యలక్ష్మీ మాట్లాడుతూ గద్యచింతామణి, వ్యాసావళి వంటి గ్రంధాల్ని గిడుగు రాశారని, పీఠికావిమర్శ, గ్రంధపరిష్కార విమర్శ, లక్ష్మణగ్రంధ విమర్శ, నిఘంటు విమర్శ వంటి అంశాల్లో ఎవరూ చెయ్యని చెయలేని లోతైన పరిశోధనను చేసి గిడుగు చిరస్మరణీయుడన్నారు. కార్యక్రమంలో సాహితీవేత్తలు ముపా ్ళళ్ళ ప్రసాదరావు, సిహెచ్ సత్యనారాయణ, ఎవికె సుజాత తదితరులు గిడుగుకు ఘనంగా నివాళులర్పించారు.


## పిల్లల దత్తత ప్రక్రియ క్రమబద్దీకరించడం తక్షణ అవసరం


**గుంటూరు కల ్చరల్, ఆగస్టు 29, ప్రభాతవార్త :** దేశంలో లక్షలాది పిల్లలు దత్తతకోసం ఎదురుచూస్తున్నారని ఒక్కబిడ్డను దత్తత తీసుకోవడానికి సెంట్రల్ అడాప్షన్ రీసోర్స్ అధార్టి కింద మూడు నుంచి నాలుగు సంవత్సరాలు నిరీక్షించాల్సిన దుస్థితి ఉందని అవగాహన సంస్థ విమర్శిస్తుంది. దత్తత విధివిధానాలను క్రమబద్దీకరించడం తక్షణం అవసరమని సుప్రీంకోర్టు నొక్కి చెప్పిన విషయాలతో అవగాహన సంస్థ ఏకీభవిస్తుంది. దేశంలో అనాధలుగా ఉన్న చిన్నారులు 3కోట్లమంది ఉన్నారని అధికారిక లెక్కలే తెలుపుతుండగా ప్రభుత్వ సంస్థ అయిన సెంట్రల్ అడాప్షన్ రీసోర్స్ అధార్టి సంవత్సరానికి 4వేల మంది పిల్లల వరకే దత్తత సామర్థ్యం ఉండడం సరికాదని అవగాహన సంస్థ విమర్శిస్తుంది.


# పట్టణంలో పలు పాఠశాలలో ఘనంగా తెలుగుభాషా దినోత్సవం

**చిలకలూరిపేట, ఆగస్టు29,ప్రభాతవార్త:** పట్టణంలో పలు పాఠశాలలో సోమవారం తెలుగుభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేదపాఠశాలలో తెలుగుభాష దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగువెంకట రామమూరి ్త చిత్రపటానికి పాఠశాల అకడమిక్ డైరక్టర్ డాక్టర్ సత్యదీప్తి, పాఠశాల ప్రిన్సిపల్ డి వాణి, వైస్ ప్రిన్సిపల్ షేక్ గౌస్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ క్రీడా దినోత్సవాన్ని పుర స్కరించుకొని హకి క్రీడాకారుడైన ధ్యాన్‌చంద్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్ధిని, విద్యార్దులకు వివిధరకాల ఆటలపోటిని నిర్వహించి వారిక బహుమతులు అందచేశారు. ఆర్‌వియస సివియస్ హైస్కూల్‌లో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో తెలుగుభాష దినోత్స ం సందర్భంగా వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం పోటీలలో విజేతలకు బహుమతులను క్లబ్ ఉపాధ్యక్షడు సురేష్‌కుమార్, జిల్లా ఛైర్మన్ రాజేష్‌కుమార్, నాగేశ్వరరావు, డైరక్టర్ నక్కా కోటేశ్వరమ్మ, స్కూల్ ప్రధానోపాద్యాయుడు ఉప్పలపాటి వెంకటేశ్వరరావు, మహిళా క్లబ్ అధ్యక్షురాలు పాదరి ్త సౌజన్యలు అందచేశారు. చిలకలూరిపేట రోటరీక్లబ్ ఆధ్వర్యంలో పసుమర్రు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో తెలుగుభాష దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఆర్ పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ లక్ష్మీరాజ్యం, పసుమర్రు వ్యాయామ ఉపాధ్యాయుడు పఠాన్ ఖాదర్‌భాష, గణపరవం హైస్కూల్ వ్యాయమ ఉపాధ్యాయుడు జాష్టి శ్రీకాంత్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు తాళ్ల అంజిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, క్లబ్ సభ్యులు యండి యూసఫ్, ముక్తార్ అహ్మద్, టి వేంకటేశ్వరరావు, యం లక్ష్మీనారాయణ, యం శ్రీనివాసరావు, డి లక్ష్మీనారాయణ . మహేష్, పాఠశాల హెచ్‌యం యస్‌యం యాసిన్, పూర్వ విద్యార్దుల సంఘం అధ్యక్షుడు గద్దె హరిబాబు తదితరులు పాల్గొన్నారు. మోడరన్ స్టెల్లార్ పాఠశాలలో తెలుగుభాష దినోత్సవం స ందర్భంగా గిడుగు రామమూర్తి పంతులు చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్దులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిన్నారులు, నన్నయ్య, తిక్కన, యర్రన, శ్రీనాధకవి సార్వభౌమ, రచయిత్రి మొల్ల, శ్రీకృష్ణదేవరాయలు, వెంగమాంబ, రుద్రమదేవి, గురజాడ వేషాలతో అలరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ దేవులపల్లి ఫణికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కస్తూరిబా పాఠశాలలో ధూళిపాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాతృభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ ధూళిపాళ రాజ్యలక్ష్మీ విశ్రాంత వ్యాయమ ఉపాధ్యాయులు, నటులు, రచయిత, చుక్కా విన్సెంట్‌పాల్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అస్రిఫూన్ తదితరులు పాల్గొన్నారు. గణపరవం హైస్కూల్‌లో తెలుగుభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్దులకు వివిధరకాల ఆటలపోటీలను నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులను ప్రధానోపాద్యాయులు పి సత్యనారాయణ, తెలుగుభాష ఉపాద్యాయులు చంద్రమౌళి బహుమతులు అందచేశారు. ఈ కార్య్రమంలో ఉపాద్యాయులు నరేష్ నాయక్, సుధాకర్, శ్రీకాంత్, రత్నరాజు, ఉషారాణి ు పాల్గొన్నారు. వాసవిక్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని కెయల్ మున్సిపల్ ప్రాధమిక పాఠశాలలో తెలుగుభాష దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు రామమూర్తి చిత్రపటానికి జిల్లా జెవివి అధ్యక్షుడు దార్ల బుజ్జిబాబు, వాసవిక్లబ్ నాయకులు కొలిశెట్టి శివ సుబ్రహ్మణ్యం, తవ్వా నాగమల్లేశ్వరరావు, వాసవి మహిళాక్లబ్ అధ్యక్షురాలు బచ్చు ఓంకారదేవి, పాఠశాల హెచ్‌యం ఉసా సుబ్బారావు, ఉపాద్యాయులు అంకమ్మారావు, వేదమణి తదితరలు పాల్గొన్నారు. పట్టణంలోని డాక్టర్ మర్రి చెనా ్నరెడ్డి మున్సిపల్ పాఠశాలలో తెలుగుభాష దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయురాలు కె సుధ, ఉపాద్యాయులు పోటు శ్రీనివాసరావు, కె నీలిమ, టి కుమారి, విద్యార్దుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.









# ఆప్ నుంచి ఒక్క ఎమ్మెల్యేని కూడా కొనలేరు: కేజ్రీవాల్



న్యూఢిల్లీ, ఆగస్టు 29: దేశ రాజధాని ఢిల్లీలో బిజెపి – ఆప్ మధ్య రాజకీయ విభేదాలు ముదిరిన వేళ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ సొంత ప్రభుత్వంపైనే విశ్వాస తీర్మానాన్ని తీసుకొచ్చారు. సోమవారం అసెంబ్లీ సమావేశాలు మొదలైన తర్వాత సిఎం మాట్లాడారు. తర్వాత విశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అంతకుముందు బిజెపి ఎమ్మెల్యేలు ఆందోళనకు దిగడంతో సభలో కొంత ఉద్రిక్తత నెలకొంది. దీంతో ఆ ఎమ్మెల్యేలను బలవంతంగా సభ నుంచి బయటకు పంపించారు. ఈ సందర్భంగా అరవింద్ కేజ్రీవాల్ ప్రసంగిస్తూ బిజెపిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బిజెపి పార్టీ 'ఆపరేషన్ కమలం' ఢిల్లీలో విఫలమైందని నిరూపించేందుకే తాను ఈ విశ్వాస తీర్మానాన్ని తీసుకొచ్చానని అన్నారు. ఆప్ ఎమ్మెల్యేలు నిజాయతీపరులని, పార్టీకి నమ్మకంగా ఉంటారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. మణిపూర్, బీహార్, అస్సోం, మహారాష్ట్రలో ప్రభుత్వాలను వారు కూల్చేశారు. కొన్ని చోట్ల అయితే ఒక్కో ఎమ్మెల్యేను రూ.50కోట్ల చొప్పున కొనేశారు. ఢిల్లీలోనూ అలాంటి ప్రయత్నాలు జరిగాయి. ఆప్‌ను వీడి బిజెపిలో చేరితే రూ.20 కోట్లు ఇస్తామంటూ 12 మంది ఎమ్మెల్యేలను ఆఫర్ చేశారు. కానీ బిజెపి ఆపరేషన్ కమల్ విఫలమైంది. మా ఎమ్మెల్యేలు నిజాయతీపరులు. మా పార్టీ నుంచి ఒక్క ఎమ్మెల్యేను కూడా వారు కొనుగోలు చేయలేరని రుజువు చేసేందుకే ఈ తీర్మానం తీసుకొచ్చామని కేజ్రీవాల్ అన్నారు. అయితే అంతకుముందు అసెంబ్లీలో ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. సమావేశాలు ప్రారంభం కాగానే బిజెపి ఎమ్మెల్యేలు ఆందోళనకు దిగారు. ఆప్ ప్రభుత్వం తీసుకొచ్చిన మద్యం విధానం, తరగతి గదుల నిర్మాణాల్లో జరిగిన అవకతవకలపై చర్చ చేపట్టాలని డిమాండ్ చేశారు. అయితే ఇందుకు డిప్యూటీ స్పీకర్ అంగీకరించకపోవడంతో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు వెల్‌లోకి దూసుకొచ్చి ఆందోళన చేపట్టారు.

# వరదనీటిలో సగానికి పైగా మునిగిన పాకిస్థాన్

## ముంచెత్తుతున్న వరదలు, 1061 మంది మృతి, లక్షలాదిగా దెబ్బతిన్న ఇళ్లు, రోడ్డురవాణా మొత్తం బంద్





ఇస్లామాబాద్, ఆగస్టు 29: ఓవక్కనుంచి ఐరోపాదేశాల్లోను, మరోపక్క చైనాలోను తీవ్రమైన కరవు తలెత్తి నదులు కూడా ఎండిపోతున్న సందర్భాలుంటే చైనాకు పొరుగుననే ఉన్న పాకిస్థాన్‌లో మాత్రం వరదలు ముంచెత్తుతున్నాయి. సగానికిపైగా పాక్ భూభాగం వరదను ఎదుర్కొంటున్నది. జులైనుంచి దేశంలో అసాధారణ రుతుపవన ప్రభావం కారణంగా ఈపరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా సింధ్, బెలూచిస్తాన్, ఖైబర్‌ఫక్తూన్క్వాల్లో ఈ ప్రభావం ఎక్కువ ఉంది. ఇప్పటివరకూ దేశంలోని 150 జిల్లాల్లో 110 చోట్ల నదులు పొంగిప్రవహించి వరదలు సంభవించాయని పాక్ నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ లెక్కలు చెపుతున్నాయి. దేశ జనాభాలో దాదాపు 15శాతానికి సమానమైన 3.3 కోట్ల మంది ప్రజలు ఈ వరదల కారణంగా తీవ్రంగా ప్రభావితమయ్యారు. 2010లో పాకిస్థాన్ చవిచూసిన సూపర్‌ఫ్లడ్‌కంటే ఇది తీవ్రమైంది. నాటి వరదల్లో 20 మిలియన్లమంది ప్రభావితమయ్యారు. దేశం సగం నీటిలో ఉందని పాక్ పత్రికలు ఘోషిస్తున్నాయి. వరదల్లో ఈసారి ఇప్పటివరకూ 1061 మంది చనిపోగా 4.52 లక్షల గృహాలు దెబ్బతిన్నాయి. మొత్తం 2.18 లక్షల ఇళ్లు ధ్వంసం అయ్యాయి. ముఖ్యంగా పర్వత ప్రాంతాల్లో మెరుపు వరదల కారనంగా వేల సంఖ్యలో ఇళ్లుకూలిపోయాయి. దాదాపు 8 లక్షల పశువులుచనిపోగా 20 లక్షల హెక్టార్లలోపంటలు దెబ్బతిన్నాయి. పాకిస్థాన్‌లో సగం ఉండే బలూచిస్థాన్‌లో కనీసం 75శాతం భూభాగం వరదలకు ప్రభావితం అయింది. ఆస్తి నష్టానికి అంతేలేదు. 4100 కిలోమీటర్ల రోడ్లు, 149 వంతెనలు టెలికాం, విద్యుత్‌నిర్మాణాలన్నీ దెబ్బతిన్నాయి. ఇప్పటివరకూ దేశవ్యాప్తంగా 15 బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లి ఉంటుందని అధికార వర్గాల అంచనా. భారత్ తరహాలోనే పాకిస్థాన్‌కు కూడా నైరుతి రుతుపవనాలు వర్షాలను తీసుకువస్తాయి. ఇక్కడ వర్షాకాలం భారత్‌తో పోలిస్తే కొంచెం తక్కువ ఉంటుంది. జులైలో మొదలై సెప్టెంబరువరకూ ఉంటుంది. ఈ మూడునెలల్లో 140 మిల్లీమీటర్ల వర్షం కురుస్తుంది. అత్యధిక వర్షపాతం జులై, ఆగస్టుల్లోనే ఉంటుంది. కానీఈ సారి అక్కడ జూన్‌నుంచే వర్షాలు మొదలయ్యాయి. ఆగస్టు నాటికి అనూహ్యంగా దేశంలో అత్యధికభాగం నీటమునిగింది. ఒక్క ఆగస్టులోనే సాధారణ వర్షపాతంకంటే రెండింతలు కురిసింది. సాధారణంగా ఆగస్టులో 50.4 మిల్లీమీటర్లు కురుస్తుంది. కానీ ఈ సారి 176 మిల్లీమీటర్లుగా నమోదయింది. సింధ్‌ప్రావిన్స్‌లో అయితే సాధారణ వర్షపాతానికి 8రెట్లు అధికంగా వానలు కురిసాయి. ఈప్రావిన్స్‌లోని అత్యధికంగా పండించే వరి, పత్తి, పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పాక్‌లోని ఖైబర్ ఫక్తున్‌ఖ్వాలో ప్రముఖ పర్యాటకప్రాంతమైన మనూర్ వ్యాలీలో మెరుపు వరదలు అక్కడ పది వంతెనలను కూల్చేశాయి. ఫలితంగా హారం ఔషధాల సరఫరా కష్టంగామారింది. బెలూచిస్తాన్‌లో ఐదురెట్లు అధికంగా వర్షం పడింది. దాదాపు ఎనిమిది వారాలపాటు ఏకధాటిగా కురిసిన వర్షాలను దేశం ఎప్పుడూ చూడలేదని వాతావరణ మార్పులశాఖ మంత్రి షెర్రీ రెహనఆమన్ అన్నారు. ఇప్పటికే పాక్ దేశవ్యాప్తంగా 354.3 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. సాధారణ వర్షపాతమైన 113 కంటే మూడురెట్లు అధికం. భవిష్యత్తులో మరిన్ని వర్షాలు కురిసే ప్రమాదం ఉందని పాక్ వాతావరణశాఖ అంచనా వేసింది. మరోపక్క బ్రిటన్, ఐరోపాదేశాల్లో ఎన్నడూ ఎండిపోని నదులు ఇపుడు నెర్రెలిచ్చి కనిపిస్తున్నాయి. చైనాలో కూడా యాంగ్జినది డెడ్‌స్టోరేజి స్థాయికి చేరింది. ఇక ఐరోపాలో ఉష్ణోగ్రత కొన్ని వారాలనుంచి 40 డిగ్రీ సెంటీగ్రేడ్‌తో కొనసాగుతోంది. ఈ ఏడాది స్పెయిన్, తూర్పు ఆస్ట్రేలియా, పాకిస్థాన్ వంటిచోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్‌లో ఆరురోజుల్లోనే 80శాతం వార్షికసగటు వర్షపాతం నమోదయింది.

# కాంగ్రెస్‌లో చేరమని ఒకప్పుడు సలహా ఇచ్చారు బావిలో దూకడం ఎంతో మేలని చెప్పా: నితిన్‌గడ్కరీ



న్యూఢిల్లీ, ఆగస్టు 29: కేంద్ర రహదారుల శాఖ మంత్రి, భారతీయ జనతాపార్టీ సీనియర్ నేత నితిన్ గడ్కరీ తన మనసులో ఏది ఉంటేఅది సూటిగా చెప్పేస్తుంటారు. అవకాశం దొరికినప్పుడల్లా తన అనుభవాలను ఇతరులతోనూ, మీడియాతోనూ పంచుకుంటుంటారు. తాజాగా నాగ్‌పూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో గడ్కరీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఒక పాత విషయాన్ని పంచుకున్నారు. తన స్నేహితుడు ఒకరు కాంగ్రెస్ పార్టీలో చేరాలంటూ సలహా ఇచ్చారని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీలో చేరడం కంటే బావిలో దూకడం మంచిదని చెప్పానని, ఆ పార్టీ సిద్ధాంతాలు తనకు నచ్చవని నితిన్ వెల్లడించారు. తనకు సలహా ఇచ్చిన స్నేహితుడి పేరు శ్రీకాంత్ జిచ్కార్ అని చెప్పారు. ఎవరినీ సొంత ప్రయోజనాలకు ఉపయోగించుకొని వదిలేయ కూడదని, అటువంటి పరిస్థితి రూపు మనకు కూడా ఎదురయ్యే అవకాశం ఉంటుందన్నారు. మనం ఒకరి చేతిని పట్టుకున్నామంటూ దానిని ఎప్పటికీ వదలకూడదు అనేదే అర్థమని వివరించారు. బిజెపికి చెందిన పార్లమెంటరీ బోర్డు నుంచి గడ్కరీని తొలగించిన తర్వాత ఆయన చేస్తున్న వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకుంటున్నాయి. ఇప్పటి వరకు బోర్డులో ఏడుగురు సభ్యులు ఉండగా, ఆ సంఖ్య 11కు పెరిగింది. రానున్న కాలంలో నరేంద్రమోడీ తర్వాత ప్రధానమంత్రి పదవికి నితిన్ గడ్కరీయే అర్హుడని, రేపటి ఎన్నికల్లో మెజారిటీ రాకపోతే విపక్షాలతోపాటు స్వపక్షంలోనే కొంతమంది మోడీకి మద్దతు పలికే అవకాశం ఉండదని, గడ్కరీవైపు మొగ్గుచూపుతారని, అందుకే ముందుగానే ఆయన్ను బోర్డు నుంచి సాగనంపారంటూ వార్తలు వచ్చాయి.

# ఇంట్లో నమాజ్ కోసం గుమి కూడారంటూ 26 మందిపై కేసు



లక్నో, ఆగస్టు 29: యోగి ఆదిత్య నాథ్ సారథ్యంలోని యుపి ప్రభుత్వం ముస్లింలను టార్గెట్‌చేస్తోందంటూ కొంతకాలంగా విమర్శలు ఎదుర్కొంటోంది. అయినా రెండోసారి అధికారంలోకి రాగలిగింది. అయితే రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత కూడా ముస్లింలపై పోలీసు కేసుల సంఖ్య పెరుగుతోంది. చిన్న చితక కారణాలతో ముస్లింలపై యుపి పోలీసులు నమోదుచేస్తున్న కేసులు కలకలం రేపుతున్నాయి. తాజాగా మొరాదాబాద్‌లోని ఓ ఇంట్లో నమాజ్ కోసం గుమికూడారంటూ 26 మంది ముస్లింపై యోగి ప్రభుత్వం పెట్టిన కేసు చర్చనీయాంశమవుతోంది. స్థానిక అధికారుల నుంచి ముందస్తు అనుమతి లేకుండా ఒక ఇంట్లో నమాజ్ చేయడానికి సామూహికంగా గుమి కూడినందుకు మొరాదాబాద్ పోలీసులు 26 మందిపై కేసు నమోదు చేశారు. మొరాదాబాద్ ఎస్పీ సందీప్ కుమార్ మీనా మాట్లా డుతూ కొద్దిమంది ప్రజలు నమాజ్‌కోసం ఇంట్లో గుమిగూడారన్నారు. ముందస్తు అనుమతిలేకుండా ఇద్దరు గ్రామస్తుల ఇంట్లో వీరంతా గుమికూడినట్లు ఎస్పీ తెలిపారు. పోలీసుల నుంచి అనుమతి తీసుకోక పోవడంతో వీరిపై కేసు నమోదు చేశామన్నారు. గతంలో ఇక్కడ గుమికూడి నమాజ్ నిర్వహించడంపై స్థానికంగా ఉండే ఒకరు ఫిర్యాదు చేశారని, అందుకే పోలీసుల నుంచి అనుమతి తీసుకోకుండా నమాజ్ చేయడంపై కేసు నమోదు చేసినట్లు ఎస్పీ సందీప్ మీనా వెల్లడించారు. స్థానికుడైన చంద్రపాల్ సింగ్ ఫిర్యాదుపై 16 మంది గుర్తించిన, 10 మంది గుర్తు తెలియని వ్యక్తులపై ఐపిసి 505–2 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు. మొరాదాబాద్‌లోని దుల్హేపూర్ గ్రామంలో పెద్ద సంఖ్యలో ప్రజలు ఇంటి లోపల ప్రార్థనలు చేస్తున్నట్లుగా తీసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీని తర్వాత కొంతమంది బిజెపి కార్యకర్తలు నిరసన చేపట్టారు. దీనిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం పోలీసులు ఈ కేసు నమోదు చేశారు. దీంతో మొరాదాబాద్ పోలీసుల తీరుపై విమర్శలు వెల్లువెత్తాయి. ఇంట్లో నమాజ్ చేసుకోవడం కూడా తప్పేనా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు.

# హైకోర్టు తీర్పుపై కర్ణాటక ప్రభుత్వానికి సుప్రీం నోటీసులు



బెంగళూరు, ఆగస్టు 29: కర్ణాటకలో హిజాబ్ వివాదం ఆ రాష్ట్రంతోపాటు దేశవ్యాప్తంగా ఎంత కలకలం రేపిందో చూశాం. కర్ణాటకలో బసవరాజ్ బొమ్మై నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం హిజాబ్ నిషేధంపై పట్టుదలకు పోయి జారీచేసిన ఆదేశాలు, అనంతరం వాటిని సమర్థిస్తూ కర్ణాటక హైకోర్టు ఇచ్చిన తీర్పు వ్యవహారం ఇప్పుడు సుప్రీంకోర్టుకు చేరింది. దీనిపై స్పందించిన సుప్రీం కోర్టు సోమవారం నోటీసులు జారీచేసింది. హిజాబ్‌పై కర్ణాటక ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల్ని, అనంతరం హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో 23 పిటిషన్లు దాఖలయ్యాయి. ఇందులో కొన్ని ముస్లిం విద్యార్థినులకు హిజాబ్ ధరించి విద్యాసంస్థలకు హాజరయ్యే అవకాశం కల్పించాలని, మరికొన్ని మార్చి 15న కర్ణాటక హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లు కూడా ఉన్నాయి. వీటిపై సత్వర విచారణ చేపట్టాలని సుప్రీంకోర్టును పిటిషనర్లు కోరారు. అయితే సోమవారం సుప్రీంకోర్టు విచారణ చేపట్టడంతో తమకు రెండువారాల గడువివ్వాలని పిటిషనర్లు కోరారు. దేశవ్యా ప్తంగా వివిధ ప్రాంతాల నుంచి పిటిషనర్లు, లాయర్లు హాజరయ్యే అవకాశం ఉండడంతో వాయిదా కోరారు. దీనిపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కర్ణాటక ప్రభుత్వం తరపున సుప్రీంకోర్టులో వాదిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా పిటిషనర్ల తీరుపై అభ్యంతరం వ్యక్తం చేశారు. అయితే చివరికి పిటిషనర్ల వాదనను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు, ఈ కేసు తదుపరి విచారణను సెప్టెంబరు 5కు వాయిదా వేసింది. అదే సమయంలో కర్ణాటక ప్రభుత్వం కూడా తన వాదన వినిపించాలని సూచిస్తూ నోటీసులు జారీచేసింది. దీంతో కర్ణాటక ప్రభుత్వం సెప్టెంబర్ 5 కల్లా అఫిడవిట్ దాఖలు చేయడంతో పాటు వాదనలు వినిపించాల్సి ఉంది.

# దమ్ముంటే నన్ను అరెస్టుచేయండి : బెంగాల్ సిఎం మమతా బెనర్జీ సవాల్



కోల్‌కత్తా, ఆగస్టు 29: పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిమమతా బెనర్జీ కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం, బిజెపినేతలపై ఆగ్రహావేశాలతో ధ్వజమెత్తారు. ధైర్యం దమ్ము ఉంటే బిజెపి తనను అరెస్టుచేయాలని తనపైనా తన బంధువులు, కుటుంబీకులపైనా ఆస్తులు కూడబెట్టారని అర్థరహిత ఆరోపణలు చేస్తున్నారని, దమ్ముంటే నిరూపించాలని ఆమె సవాల్ చేసారు. కేంద్ర దర్యాప్తుసంస్థలు బిజెపికి అక్రమంగా లభించిన సొమ్ముపై దర్యాప్తు చేయాలని, ఈ సొమ్ముతోనే ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను కూలదోయాలని కుట్రలుచేస్తోందని మమతా బెనర్జీ ఆరోపించారు. కాషాయం శిబిరాన్ని వ్యతిరేకించిన వారిపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో దాడులకు పూనుకుంటున్నదని టిఎంసి సుప్రీమో ఆరోపించారు. తనపైనా, తన పార్టీ నాయకులపైనా విషప్రచారంచేస్తోందని టిఎంసి సుప్రీమో ఆరోపించారు. ఇడి సిబిఐ సంస్థలతో తమ పార్టీకి చెందిన నాయకులపై కేసులునమోదుచేసి వారిని జైళ్లకు పంపడమే పనిగా పెట్టుకుందని మమతా బెనర్జీ ధ్వజమెత్తారు. ఈతరహా రాజకీయాలు గతంలో తానెప్పుడూ చూడలేదని, ఇలాంటి అబద్దాలకోరుల నాలుకలను చీరేయాలని ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు. పార్టీ విద్యార్థి విభాగం ర్యాలీలో మాట్లాడిన బెనర్జీ సీనియర్ టిఎంసి నేతలు అభిషేక్ బెనర్జీ, ఫిర్హాద్ హకీమ్, చివరకు తనపై కూడా అసత్య ప్రచారం, విషప్రచారంచేస్తున్నారని ఆమె హెచ్చరించారు. తన పార్టీనేతల్లోనే కొందరు కూడా చెప్పారని, తనపై కూడాకేసునమోదుచేసారని, మమతా బెనర్జీ, ఆమె కుటుంబసభ్యులు గడచిన ఐదేళ్లలో భారీ ఎత్తున ఆస్తులు పెంచుకున్నారన్న అభియోగాలు నమోదుచేసినట్లు తెలిసిందని, నా బంధువులందరూ సంపన్న కుటుంబాలవారేనని, మేమంతా పండగలను సమిష్టిగా నిర్వహించుకుంటామని, తన తల్లి ఒక్కరే తనకు బాధ్యత ఉందని ఆమె అన్నారు. మమతా బెనర్జీ ఆస్తులపై దర్యాప్తుజరిపించి ఆమెపై కేసునమోదుచేయాలని కూడా ప్రజాప్రయోజన వ్యాజ్యం కోల్‌కత్తా హైకోర్టులో నమోదుచేసారు. హైకోర్టులో కేసులు ఎందుకు, ఏకంగా అంతర్జాతీయ కోర్టులో వేస్తే బిజెపి ఈ కేసులను పర్యవేక్షిస్తుందని ఎద్దేవాచేసారు. పుస్తక రచనలతోనే తనకు రాబడులు వస్తున్నాయన్నారు. గడచిన 12 ఏళ్లలో మాజీ పార్లమెంటేరియన్‌గా తాను తనకు వచ్చే లక్షరూపాయలపింఛన్‌ను కూడా వదులుకున్నానని చెప్పారు. ముఖ్యమంత్రిగా తన నెలసరి ఆదాయాన్ని కూడా వదిలేసానని, తాను తాగే టీకోసం కూడా తానే సొంతంగా సొమ్ములు ఇస్తానని, అత్యంత అరుదుగా మాత్రమే ప్రభుత్వ వాహనాలు వినియోగిస్తున్నట్లు తెలిపారు. నా సొంత ఇంటిలోనే నివసిస్తున్నానని, ఆ ఇంటిని తన తండ్రి తనకు ఇచ్చారని వెల్లడించారు. ఒకవేళ నన్ను అరెస్టుచేస్తేవారు చేసిన తపప్పులు ఏమిటో వారు తెలుసుకుంటారని అన్నారు.

# అందుకే కాంగ్రెస్‌ను వీడా: ఆజాద్




న్యూఢిల్లీ, ఆగస్టు 29: తాను కాంగ్రెస్‌ను వీడాలని పార్టీ పెద్దలు కోరుకున్నారని గులాంనబీ ఆజాద్ వ్యాఖ్యానించారు. తమ అవసరం లేదని కాంగ్రెస్ అను కుం దని, అందుకే పార్టీని బలవంతంగా వీడాల్సి వచ్చిందని ఆరోపించారు. కాం గ్రెస్‌కు గుడ్‌బై చెప్పిన తర్వాత తొలిసారి ఆయన నివాసం వద్ద సోమవారం మీడియాతో మాట్లాడారు. పార్టీలో సంస్థాగత మార్పులు కోరుతూ జీ–23 గ్రూప్‌లో చేరినప్పటినుంచి కాంగ్రెస్ పార్టీకి తనతో సమస్య ఏర్పడిందని అన్నారు. తాను మోడీ ఏజెంట్ కాదని గులాం నజీ ఆజాద్ స్పష్టం చేశారు. లోక్‌సభలో మోడీని కౌగిలించుకున్నది రాహులా? నేనా అని ప్రశ్నించారు. మోడీ తన గురించి రాజ్యసభలో చెప్పలేదని, కశ్మీర్‌లో జరిగిన ఓ సంఘటన గురించి చెప్పారని ప్రస్తావించారు. కాగా అయిదు దశాబ్దాల పాటు కాంగ్రెస్‌లో కొనసాగిన అగ్రనేత గులాం నబీ ఆజాద్ చివరికి ఆ పార్టీపైనే విమర్శలు గుప్పిస్తూ రెబల్‌గా మారారు. సుదీర్ఘకాలంగా కాంగ్రెస్‌దిగ్గజ నేతల్లో ఒకరిగా పేరొందిన ఆజాద్, శుక్రవారం పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించాడు. రాజీనామా అనంతరం రాహుల్ గాంధీకి పార్టీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి పరిస్థితులు మరింత దిగజారాయని తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ పతనానికి రాహుల్‌గాంధే కారణమంటూ 5 పేజీల లేఖను సమర్పించాడు. రాహుల్ గాంధీ తీరు వల్లే పార్టీని వీడుతున్నట్లు ప్రకటించారు. అయితే పార్టీ నుంచి బయటకు వచ్చాక ఏ పార్టీలో చేరనని, సొంతంగా పార్టీ పెట్టే యోచనలో ఉన్నట్లు వెల్లడించారు.

# కుటుంబం మొత్తాన్ని నరికి చంపిన పూజారి..



డెహ్రాడూన్, ఆగస్టు 29: ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ఘోర ఘటన చోటు చేసుకుంది. కుటుంబం మొత్తాన్ని ఓ ఉన్మాది అతి కిరాతకంగా హత్యచేశారు. ఉత్తరప్రదేశ్‌లోని బండాకు చెందిన మహేష్ కుమార్ తివారీ అనే వ్యక్తి పూజా రీగా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. గత ఏడేళ్లుగా డెహ్రాడూన్‌లోని రాణి పోఖారీలో నివసిస్తున్నాడు. ఏం జరిగిందో తెలియదు కానీ సోమవారం ఉదయం సొంత కుటుంబాన్ని నరికి చంపాడు. 47 యేళ్ల పూజారీ కుటుంబంలోని అయిదు గురిని కత్తితో పొడిచి హత్య చేశాడు. మృతుల్లో నిందితుడి తల్లి, భార్య, ముగ్గు రు కుమార్తెలు ఉన్నారు. హత్య అనంతరం మృతదేహాల వద్ద క్షుద్రపూజలు నిర్వహించాడు. ఈ సంఘటన సోమవారం ఉదయం 7.30గంటలకు జరి గింది. అయితే ఇంట్లో నుంచి కుటుంబసభ్యుల అరుపులు విన్న ఇరుగుపొరుగు వారు పోలీసులకు తెలియచేశారు. సమాచారం అందుకున్న డెహ్రాడూన్ పోలీసు అధికారులు ఘటనాస్థలికి చేరుకున్నారు. అనంతరం నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు డెహ్రాడూన్ పోలీసు సూపరింటెండెర్ (రూరల్) కమలేష్ ఉపాధ్యాయ్ తెలిపారు. నిందితుడు ఇంత దారుణానికి ఎందురు తెగబడ్డాడనేది ఇంకా తెలియలేదని, దీనిపై విచారణ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# కత్తి,డాలుతో ఎంపి మంత్రి వీరవిన్యాసం



భోపాల్, ఆగస్టు 29: మధ్యప్రదేశ్ ఆర్థిక మంత్రి జగదీష్ దేవ్‌డా తనలో ఉన్న యోధుడిని బయటకు తీసారు. కత్తిడాలుతో ఆయన చేసిన విన్యాసాలుచూసి ప్రజలు ముక్కునవేలేసుకున్నారు. 65 ఏళ్ల మంత్రి తన స్వగ్రామం మల్హార్ ఘర్‌లో రామ్‌దేవ్ జాతా జరుగుతున్న తరుణంలో ఈ విన్యాసాలుచేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. పెద్ద ఎత్తునశబ్దాలతో డ్రమ్ములు వాయిస్తుండగా జనం గుం పులుగా చేసారు. కాషాయం రంగు టీషర్టులు ధరిస్తే మంత్రి మాత్రం పూర్తి వైట్ అండ్‌వైట్‌తోనే వచ్చారు. కొద్దిపాటి స్థలంలోనే కలియతిరుగుతూ తన కత్తి డాలుతో వీరంగం వేసారు. సుమారు అర్థగంటపాటు సాగిన ఈ ప్రదర్శన అనం తరం స్థానికులు మంత్రిని ఆకాశానికెత్తేసారు.

# ఆర్టెమిస్ వన్ ప్రయోగం వాయిదా



వాషింగ్టన్, ఆగస్టు 29: యాభై ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత చంద్రుడిపై అమెరికా చేపట్టిన ఆర్టెమిస్‌వన్ ప్రయోగానికి అడ్డంకులు ఎదురవుతూనే ఉన్నాయి. ఈ ప్రయోగానికి సంబంధించి కౌంట్‌డౌన్ మొదలైనప్పటికీ చివరి గంటలో ఈ ప్రయోగాన్ని నాసా నిలిపివేసింది. ఇంజిన్‌లో తలెత్తిన సాంకేతిక సమస్య కారణంగా ఈప్రయోగాన్ని నిలిపివేస్తున్నట్లు వెల్లడించింది. అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్‌తో సహా ప్రపంచ వ్యాప్తంగా లక్షలమంది ఈ భారీ ప్రయోగాన్ని తిలకించేందుకు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూసినా నిరాశే ఎదురైంది. అయితే ఆర్టెమిస్‌వన్‌ప్రయోగాన్ని తిరిగి ఎప్పుడు చేపడతారన్న అంశం నాసా ప్రకటించనప్పటికీ సెప్టెంబరు రెండు లేదా ఐదు తేదీల్లో ఉంటుందని చెపుతున్నారు. ముందుగా నిర్ణయించిన ప్రకారం ఆర్టెమిస్ ప్రయోగం సోమవారం జరగలేదు. ఇంజిన్‌లో తలెత్తిన సమస్యకు సంబంధించిన సమాచారంపై శాస్త్రవేత్తల బృందాలు పనిచేస్తున్నాయి. తదుపరి ప్రయోగసమయానికి ఎప్పుడు ప్రయోగించేదీ తెలియచేస్తామని నాసా ట్విట్‌చేసింది. ఆర్టెమిస్‌ప్రయోగంలో భాగంగా రాకెట్ పదిలక్షల గ్యాలన్ల హైడ్రోజన్, ఆక్సిజన్ నింపాల్సి ఉంది. ఈ క్రమంలో నాలుగు ఇంజన్లు ఉన్న ఈ రాకెట్‌లో ఒకదానినుంచి ఇం ధనం లీక్ అవుతున్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. అందుకు సంబం ధించిన సమాచారాన్ని విశ్లేషించేందుకు శాస్త్రవేత్తల బృందా నిమగ్నం అయింది. లాంచ్‌ప్యాడ్‌పై రాకెట్ ఉన్న చోట పిడుగులు పడటం వల్లే సమస్య తలెత్తినట్లు శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. వాటిని సరిచేసేందుకు మరింత సమయం పట్టే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రయోగాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు నాసా వెల్లడించింది. ఇదిలా ఉంటే చంద్రుడిపైకి మనిషిని పంపే ప్రాజెక్టులోభాగమే ఆర్టెమిస్‌వన్. అమెరికా అంత రిక్షసంస్థ నాసా చేపట్టిన ఈ యాత్రలో శక్తివంతమైన రాకెట్‌తో సహా వ్యోమనౌకలను నింగిలోకి పంపేందుకు ప్రణాళికలు సిద్ధం చేసారు. గతంలోలాకాకుండా చంద్రుడిపై శాశ్వత ఆవాసానికి పునా దులు వేసే ప్రయత్నాల్లో భాగంగా నాసా ఈ ప్రయోగం చేపట్టింది. అయితే ప్రస్తుతం మాత్రంఅందులో ఉన్న ఓరియన్ క్యాప్సూల్ మానవ రహితంగానే చంద్రుడి కక్ష్యలోకి వెళ్లిరానుంది. 2024లో ఆర్టెమిస్:2, 2025లో ఆర్టెమిస్:3 ప్రయోగాలను కూడా చేస్తామని నాసా ప్రకటించింది.

# మధురరైల్వేస్టేషన్‌లో పసికందు అపహరణ

## సిసిటివి కెమెరాల్లో రికార్డయిన దృశ్యం

## పసిపిల్లల అపహరణ ముఠాను అరెస్టు చేసిన పోలీసులు

మధుర,(యుపి), ఆగస్టు 29: రాష్ట్రంలోని మధు రైల్వేస్టేషన్‌లో తల్లితండ్రుల పక్కన నిద్రిస్తున్న ఏడునెలల పసికిందును గుట్టుచప్పుడు కాకుండా తీసుకుపోతున్న సంఘటన రైల్వేస్టేషన్ సిసి కెమేరాల్లో రికార్డయింది. ఆ తర్వాత ఆ పసికందును వంద కిలోమీటర్ల దూరంలోని బిజెపి కార్పొరేటర్ ఇంట్లో గుర్తించారు. ఫిరోజాబాద్‌ఖలోని కార్పొరేటర్ ఇంట్లో ఈ పసికందు ఉన్నట్లు గుర్తించిన పోలీసులు ఇలా పసికందులను దొంగిలిస్తున్న ముఠా రాకెట్‌ను పోలీసులు ఛేదించారు. బిజెపికి చెందిన వినితా అగర్వాల్, ఆమెభర్త ఈ పసికందును 1.8 లక్షలకు ఇద్దరు డాక్టర్ల నుంచి కొనుగోలుచేసారు. ఈ డాక్టర్లు ఇద్దరూ కూడా అతి పెద్ద ముఠాలోని సభ్యులే.


# కర్ణాటక పాఠ్యపుస్తకాల్లో విడ్డూరం వీర సావర్కార్ జైలు గది నుంచి ఓ పక్షిపై ఎగిరిపోయారట!



న్యూఢిల్లీ, ఆగస్టు 29: భరతమాత దాస్యశృంఖలాలను తెంచివేసేందుకు తెల్లదొరలను ఎదిరించి పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల్లో వినాయక్ దామోదర్ సావర్కర్ ఒకరు. అత్యంత కఠిన పరిస్థితులు ఉండే అండమాన్ జైల్లో వీర సావర్కర్ యేళ్ల తరబడి మగ్గిపోయారు. తన త్యాగనిరతి, స్వాతంత్ర్యకాంక్షతో దేశ వాసులకు ఆయన ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తారు. కాగా, కర్ణాటకలోని పాఠ్యపుస్తకాల్లో వీర సావర్కర్ గురించి పేర్కొన్న విషయాలు తీవ్ర విమర్శలకు దారి తీశాయి. 8వ తరగతి పాఠ్యపుస్తకంలో సావర్కర్ గొప్పదనాన్ని వివరించాలన్న ప్రయత్నం అభాసుపాలైంది. సావర్కర్ జైలు గది నుంచి ఓ బుల్‌బుల్ పిట్టపై కూర్చుని ఎగిరిపోయారని ఆ టెక్స్ట్‌బుక్‌లో పేర్కొన్నారు. సావర్కర్‌ను ఉంచిన జైలు గదిలో కనీసం చిన్న రంధ్రం కూడా లేదు. అయితే ఆ గది వద్దకు బుల్ బుల్ పిట్టలు వచ్చేవి. ఆ పక్షులపై కూర్చుని సావర్కర్ ప్రతిరోజు మాతృభూమి సందర్శనకు వెళ్లేవారు అని అందులో వివరించారు. దాంతో, కర్ణాటక ప్రభుత్వంపై సోషల్ మీడియాలో విమ ర్శలు మొదలయ్యాయి. కర్ణాటక ప్రభుత్వ పాఠ్యపుస్తకం ప్రకారం 1911 నుంచి 1921 వరకు సావర్కర్ దినచర్య ఇదే అంటూ ఓ నెటిజన్ సెటైర్ వేశాడు. దీనిపై కర్నాటక టెక్స్ట్ బుక్ సొసైటీ ఎండి మాదే గౌడ స్పం దిస్తూ, టెక్స్ట్ బుక్‌లోని కంటెంట్ విషయం తనకు తెలియదని అన్నారు. సంబంధిత వర్గాలను సంప్రదించి దీనిపై స్పందిస్తానని తెలిపారు.

# ప్రపంచదేశాల్లో 60.61కోట్లకుపెరిగిన వైరస్ కేసులు

## 64.88 లక్షలకు చేరుకున్న మృతులు



జెనీవా, ఆగస్టు 29: ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ ఉధృతం అవుతున్నాయి. ప్రతి పదిలక్షల జనాభాలో 77,759మందికి కరోనాసోకి 832.4 మంది చనిపోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా సోమవారం నాటికి మొత్తం 60.61 కోట్లమందికి కరోనాసోకి 64.88 లక్షలమంది చనిపోయారు. మరో 43,331 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 58.16 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.80 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనాకేసులు 22.11 కోట్లకుపైగా ఉన్నాయి. వారిలో 19 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 21.46 కోట్లకుపైగా నమోదుకాగా మరో 45.77 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతుంటే ఐసియుల్లో ఉన్న 9303 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.39 కోట్ల కుపైగా కరోనాబాధితులుంటే వారిలో 15.21 లక్షలమంది చని పోయారు. మరో 9485 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.75 కోట్లకుపైగా నమోదుకాగా మరో 48.81 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.28 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.65 లక్షలమంది చనిపోయారు. మరో 12,833 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 17.42 కోట్లకుపైగా ఉంటే మరో 71.58 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.35 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.24 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 6.14 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7,42 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం కరోనాబాధితులు 1.26 కోట్లకుపైగా ఉంటే వారిలో 2.57 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,07,301 మందిపరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. 19 ద్వీపకల్ప దేశాలపరంగాచూస్తే 1.21 కోట్లమందికిపైగా కరోనాబాధితులుంటే 19,252 మంది చనిపోయారు. రికవరీలు 1.18 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,29 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయి.

# ఒక్కరోజులో కరోనా కేసులు 7,591, మృతులు 45

## దేశంలో మొత్తం బాధితులు 4,44,15,723

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు29: భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 7,591కేసులు నమోదయ్యాయి. 45మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,44,15,723కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది. మొత్తంబాధితుల్లో ఇప్పటివరకు 4,38, 02,993మంది కోలుకోగా 84,931మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటివరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందిన వారి సంఖ్య 5,27,799కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.62 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 80,96,484కి చేరగా, 79,36,576మంది వరకు కోలుకున్నారు. 1,48,229మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనాపాజిటీవ్ కేసుల సంఖ్య 67,52,218కి చేరింది. అందులో 66,72,859మంది కోలుకున్నారు. 70,808మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,49,411కి చేరింది. అందులో 40, 01,318మంది కోలుకున్నారు. 40,234మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,67,160కి చేరింది. అందులో 35,23,858 మంది కోలుకున్నారు. 38,034మంది మరణించారు.

# పర్యాటక కేంద్రాల అభివృద్ధికి కృషి చేయాలి

## ఎంపి తలారి రంగయ్య

### - జిల్లా పర్యాటక శాఖ, రీజనల్ డైరెక్టర్ కార్యాలయాలు ప్రారంభం



**అనంతపురం, ఆగస్టు 29 ప్రభాతవార్తబ్యూరో** పర్యటక కేంద్రాల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపి తలారి రంగయ్య పేర్కొన్నారు. నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం వద్ద నున్న జవహర్ బాలభవన్ ప్రాంగణంలో సోమవారం ఉదయం జిల్లా పర్యటక శాఖ, రీజనల్ డైరెక్టర్ కార్యాలయాలను ఎంపి తలారి రంగయ్య, జడ్పి ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, రాష్ట్ర ఉర్దు లకాడమీ ఛైర్మన్ నదీమ్‌అహ్మద్, రాష్ట్ర నాటక అకాడమీ ఛైర్మన్ హరిత, అహుడా ఛైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్,లేడిసిసి బ్యాంకు ఛైర్మన్ లిఃత తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ.. ఎంతో కాలంగా కార్యాలయాలు లేక ఇబ్బంది పడుతున్న జిల్లా పర్యటక శాఖ, రీజనల్ డైరెక్టర్ కార్యాలయాలను జవహర్ బాల భవన్ ప్రాంగణంలో ఉన్న పాత భవనాన్ని పూర్తి స్థాయిలో రిపేర్లు చేసి నూతన కార్యాలయాలకు వసతి కల్పించడం జరిగిందన్నారు. ఇందు కోసం అనంతపురం, హిందూపురం ఎంపిల నిధులు, పర్యటకులు వచ్చేలాచూడాలని, పర్యటక కేంద్రాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఎంపి నిధుల నుంచి 5 లక్షలు, హిందూపురం ఎంపి నిధుల నుంచి 5 లక్షలు, జిల్లా పర్యటక శాఖ నుంచి 4 లక్షలు కలిపి మొత్తం 14 లక్షలతో కార్యాలయం ఆధునీకరించడం జరిగిందని జిల్లా పర్యటక శాఖ అధికారి నాగేశ్వర్‌రెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి నరసింహారెడ్డి, జడ్పి సీఈఓ భాస్కర్‌రెడ్డి, ఆర్కియాలజీ ఏడి రజిత, ఏపిఎంఐపి పిడి ఫిరోజ్‌ఖాన్, హ్యాండ్‌లూమ్స్ ఏడి బసవరాజ్, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, జిల్లా పర్యటక శాఖ సిబ్బంది, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చవితికి సిద్ధమవుతున్న గణేశ మండపాలు

**శ్రీకాళహస్తి, ఆగస్టు 29 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పట్టణం వినాయక చవితి సంబరాలకు సిద్దమౌతుంది. రెండేళ్ళ విరామం తరువాత ఈ ఏడాది భారీ ఎత్తున వినాయక చవితి సంబరాలు నిర్వహించాలని నిర్వాహాకులు నిర్ణయించారు. కరోనా కాలంలో ఏకాంతంగా నిర్వహించిన వినాయక చవితి సంబరాలు ఈ ఏడాది భక్తుల భాగస్వామ్యంతో నిర్వహించుటకు ఉత్సాహం చూపుతున్నారు. ఏర్పాట్లలో యువకులు చురుగ్గా చందాలు వసూలు చేసుకూంటూ ఏర్పాట్లలో తలమునలకయ్యారు. పరిచయాలున్న చోట్లల్లా వసూలు చేసుకుంటున్నారు.

ఉత్సవాలకు ఎనలేని ప్రాధాన్యత: పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో పండగలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. అంతేకాక పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో దేవస్థానమే నెల నెలా ఒక్కొక్క ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ హిందూ పండగలకు సంబంధించి ఈ తరం వారికి అవగాహన కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో గత 25 సంవత్సరాలుగా వినాయకచవితి సంబరాల్ని హైదరాబాదును మరిపించే విధంగా నిర్వహిస్తున్నారు. ఇందులో ప్రధానంగా పట్టణ నడిబొడ్డులోని బేరివారి మండపం,పెండ్లి మండపం వద్ద ప్రత్యేక కమిటీలుగా ఏర్పడి యువకులు నాలుగుమాడావీధుల్లోని వ్యాపారస్తుల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నారు. చవితి సంబరాలు 5 నుంచి 11 రోజులు నిర్వహించటం ఆనవాయితిగా మారింది. అంతేకాక పట్టణంలోని సుమారు వంద చోట్ల వినాయక విగ్రహాల్ని ఏర్పాటు చేసి మూడు,ఐదు, ఏడు రోజులు సంబరాలు జరిపి నిమజ్జనం చేయటం జరుగుతుంది. ప్రైవేటు వ్యక్తులచే ఏర్పాట్లు: ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా ప్రైవేటు వ్యక్తులు తాము వసూలు చేసిన మేరకు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. అంతేకాక పట్టణంలో నెలకొన్న పరిస్థితి దృష్ట్యా గతంలో వినాయక చవితి సంబరాల నిర్వహణ' కమిటి ఏర్పాటు చేశారు. ఇప్పటికే పట్టణంలోని వీధి



వీధుల్లో చవితి సంబరాలకు పందిళ్ళు రోడ్ల మీద వెలిశాయి. సంబరాలకు సిద్దమౌతున్నారు. ఇప్పటికే బేరివారి మండపం వద్ద చవితి సంబరాలకు సిద్ధం చేస్తున్నారు. పందిళ్ల వేసారు. ఇక్కడ లోకకళ్యాణార్థం హోమాలు నిర్వహించటం ఆనవాయితి.ఈ ఏడాది ఇక్కడ మట్టి వినాయక ప్రతిమను బెంగుళూరు నుంచి తెప్పిస్తున్నారు. ఇక పెండ్లిమండపం వద్ద 14 అడుగులో రాహుకేతు వినాయకుని' రూపకల్పన చేసారు.ఈ బొమ్మను మంగళంలో తయారు చేయించారు. శ్రీకాళహస్తి పట్టణంలో సుమారు 200చోటక్లు పైగా వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి సంబరాలు నిర్వహిస్తారు.ఈ మేరకు వీధి వీధికి వినాయ పందిళ్ళు సిద్దమౌతున్నాయి.

## కాచిగూడ-యశ్వంతపూర్‌ల మధ్య నేడు ప్రత్యేక రైలు

**గుంతకల్లు, ఆగస్టు 29 ప్రభాతవార్త** ఉభయ తెలుగురాష్ట్రాల ప్రజల, ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణమధ్య రైల్వే కాచిగూడ-యశ వ్ంతపూర్-కాచిగూడల మధ్య ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కాచిగూడ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 07159 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 30న మంగళవారం రాత్రి 8:25 గంటలకు కాచిగూడ నుంచి బయల్దేరి బుధవారం ఉదయం 10:30 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది.

తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07160 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 31న బుధవారం సాయంత్రం 5:20 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి గురువారం ఉదయం 7:00 గంటలకు కాచిగూడ చేరుకుంటుంది.

మార్గ మధ్యంలో ఈరైళ్లు ఉందానగర్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి రోడ్, గద్వాల, కర్నూలు, ద్రోణాచలం, డోన్, గుత్తి, అనంతపురం, ధర్మవరం, హిందూపురం, యలహంక, రైల్వే స్టేషన్‌లో నిలుస్తాయి.

# రూ.21 కోట్లతో ఆరుగొలను గురుకుల పాఠశాలకు కొత్త భవనాలు

## ప్రిన్సిపాల్ బిహెచ్ శ్రీనివాసరావు

**తాడేపల్లిగూడెం,ఆగస్టు29,ప్రభాతవార్త:** తాడేపల్లిగూడెం రూరల్ మండలం ఆరుగొలను గ్రామంలో గల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల/కళాశాల కు ప్రభుత్వం రూ.21 కోట్ల వ్యయంతో నూతన భవనాలు నిర్మిస్తోందని కళాశాల ప్రిన్సిపాల్ బిహెచ్.శ్రీనివాసరావు తెలియజేశారు. సోమవారం తనను కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న భవనాలు శిధిలావస్థకు చేరడంతో ఇబ్బందిగా ఉంటుందన్నారు. పాఠశాల, కళాశాల తరగతులు నిర్వహిస్తున్న భవనాలతో పాటు మెస్ నిర్వహిస్తున్న భవనం కూడా శిధిల స్థితికి చేరాయన్నారు. అంతే కాకుండా ఇది ఊరికి దూరంగా ఉండడం, సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ఇక్కడకు సేవలు అందించడానికి ఎవరూ ముందుకు రావడంలేదన్నారు. ఈ కారణంగానే కొన్ని సమస్యలు ఉన్నాయని తెలిపారు. ఇక్కడ హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్న పిల్లలను తమ సొంత పిల్లలుగా భావించి వారికి అన్ని విధాల సౌకర్యాలు కల్పిస్తున్నామని ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు చెప్పారు. సరైన వంట మనుషులు లేకపోవడంతో భోజనం విషయంలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. అలాగే కోడి గ్రుడ్లు సరఫరా చేసే కాంట్రాక్టరు గడువు ముగియడం, కొత్త కాంట్రాక్టరుకు ఇంకా ఆర్డరు రాకపోవడంతో కోడి గ్రుడ్లు సరఫరా కొద్ది రోజులుగా నిలిచిపోయిందన్నారు. దాని స్థానే పిల్లలకు యాపిల్, అరిటిపండు వంటి పండ్లు అందజేస్తున్నామన్నారు. ఆరుగొలను గురుకుల పాఠశాల, కళాశాలలో 5 వ తరగతి నుంచి ఇంటర్ వరకు విద్య బోధిస్తున్నామని పేర్కొన్నారు. తరగతి గది కి 80 మంది చొప్పున మొత్తం 8 తరగతి గదులతో 640 మంది విద్యార్థులకు విద్యను అందిస్తున్నామని చెప్పారు. ఇంటర్మీడియట్ యం.పి.సీ., బైపీసీ గ్రూపులు బోధిస్తున్నామన్నారు. కొన్ని సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. 27 మంది బోధన సిబ్బంది, 8 మంది బోధనేతర సిబ్బంది ఇక్కడ సేవలందిస్తునారని తెలియజేశారు. గడిచిన విద్యా సంవత్సరంలో పదవ తరగతి సప్లిమెంటరీతో కలిపి 74 శాతం, ఇంటర్ 73 శాతం ఉత్తీర్ణత సాధించామని ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తెలిపారు. గత అనుభవాల దృష్ట్యా ప్రస్తుతం ఆరుగురు సెక్యూరిటీ సిబ్బంది మూడు షిఫ్టులుగా నిరంతరం విధులు నిర్వరిస్తున్నారని తెలిపారు. రూ.21 కోట్లతో నిర్మిస్తున్న కొత్త భవనాల సముదాయం పనులు పూర్తి కావచ్చాయని, మరి కొద్ది రోజుల్లోనే ఆ కొత్త భవనాల లోకి గురుకుల పాఠశాల, కళాశాల ను తరలించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తెలియజేశారు.



## ప్రజల సొమ్ముతో ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తూ దురాఘతాలకు పాల్పడుతున్న బిజెపి :ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యే

**విజయవాడ, ఆగస్టు 29, ప్రభాతవార్త:** సామాన్యుల రక్తాన్ని, చెమటను పణంగా పెట్టి సంపాదించి పన్నుల రూపంలో ప్రభుత్వానికి జమ చేస్తున్న సొమ్మును నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం బిజెపికి సన్నిహితులు మిత్రులైన బిలియనీర్ల రుణాలను చెల్లించడానికి వెచ్చిస్తూ దురాఘాతాలకు పాల్పడుతోందని అమ్ ఆద్మీ పార్టీ ఆంధ్రప్రదేశ్ ఆరోపించింది. సోమవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో ఆ పార్టీ నేత ఆంధ్రప్రదేశ్ స్టేట్‌ఎడ్వైజర్ పోతిన వెంకట రామారావు మాట్లాడుతూ చాలా రాష్ట్రాల్లో ప్రజల డబ్బుతో ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ఆయా ప్రభుత్వాలను అస్థిరం చేస్తోందని ఆరోపించారు. గోవా, కర్నాటక, మహారాష్ట్ర, కర్ణాటక, అస్సాం, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, బీహార్, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, మేఘాలయ వంటి రాష్ట్రాల్లో ప్రజలెన్నుకున్న ప్రభుత్వాలను పడగొట్టి ప్రజల సొమ్మును అక్రమంగా వినియోగించి కొనుగోలు చేసిన ఎమ్మెల్యేలతో ప్రభుత్వాలను పడగొడుతోందని తీవ్రంగా మండిపడ్డారు. ఇప్పటివరకు ఒకో ్క ఎమ్మెల్యే కొనుగోలుకు రు.20 కోట్ల వంతున సుమారు రు.5,500 కోట్లను ఈ అక్రమానికి వాడారన్నారు. అలాగే ఢిల్లీలో ప్రజలెన్నుకున్న ఆప్ పార్టీని గద్దె దించడానికి అక్రమ రీతిలో రు.800 కోట్లను అక్రమంగ వినియోగించడానికి తెగబడుతోందన్నారు. అమ్ ఆద్మీ పార్టీ అధినేత క్రేజీవాల్ ప్రధాని అవినీతిపై సంధించిన ప్రశ్నలకు మోదీ వెంటనే బదులివ్వాలన్నారు.

బడా పారిశ్రామిక వేత్తలకు రు.10.72 లక్షల కోట్లను రుణమాఫీ చేసి వారి ద్వారా చెక్కుల రూపంలో విరాళాలు అందుకున్నారన్నారని ఆరోపించారు. పార్టీకోసం విరాళమిచ్చిన వారిపై ఆయా విరాళాలపై మోదీ ప్రభుత్వానికి దమ్ముంటే వెంటనే ఇడి, సిబిఐ ద్వారా విచారణ చేపడితే నిజాలు నిగ్గుతేలుతాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ నేతలు ఫణిరాజు, బీజాపూర్ శ్యామ్ కందుల పరమేశ్వరరావు పాల్గొన్నారు.



ఏపీయూడబ్ల్యూజే సభ్యత్వ నమోదుకు సెప్టెంబరు 5 గడువు

జిల్లా కన్వీనింగ్ కమిటీ నిర్ణయం

# 'తెలుగు భాష కీర్తి శాశ్వతమైనది'

**తిరుపతి (విద్య), ఆగస్టు 29, ప్రభాతవార్త:** తెలుగు భాష గొప్పతనం బ్రౌన్ వంటి ఆంగ్ల కవులు చేతే కీర్తింపబడినది తెలుగు మహోన్నతమైన భాష దేశభాషలందు తెలుగు లెస్సా అని సాక్షాత్తు శ్రీకృష్ణదేవరాయుల చేతే కీర్తింపబడినటువంటి భాష, ప్రపంచ భాషలలో అన్నిటికన్నా మధురమైంది సులభ సరళి కలిసి పండిత పామరులకు సైతం ఆచరణీయమైన అనుసరణీయమైన భాష తెలుగు భాష తెలుగు భాష చారిత్రాత్మకమైనది 3 వేల సంవత్సరాల గని కీర్తి కలిగి నిత్య నూతనమైన తెలుగు భాషను అందరూ ఆదరించాలి అనుసరించాలి శ్రీకృష్ణదేవరాయల పరిపాలన కాలంలో సంక్లిష్టమైన సంస్కృతి భాషలో గల రామాయణం మహాకావ్యాన్ని తెలుగులో అనువదించి సామాన్యులకు సైతం రామాలయంలోని ఔన్నత్యాన్ని తెలియజేసిన సాహితీ మణిదీపం సామాజిక విప్లవకారిణి కవిత్రి మొల్లమాంబ అని రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు తెలిపారు. ఈ సందర్భంగా తల్లి లాంటి తెలుగు భాషని విస్మరించుట తగదని మాతృభాషతో పాటు ఇతర భాషలు నేర్చుకోవడంలో తప్పు లేదని పూర్తిగి తెలుగు భాషను కనుమరుగు చేసే ప్రక్రియ ఎప్పుటికీ ఎవరికీ మంచిది కాదని కాలగర్భంలో కలిసిపోతున్న తెలుగు సంస్కృతి భాష ఔన్నత్యాన్ని ప్రతి తెలుగు వాడుతెలుగు పునర్ వైభవానికి కృషి చేయాలని గోపాల్ హితవు పలికారు. కవిత్రి మల్ల విగ్రహ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు బివి కేశవులు మాట్లాడుతూ 16వ శతాబ్ధంలోనే కవిత్రి మొల్లమాంబ తెలుగు భాష ఆచరణకు శ్రీకారం చుట్టిందని ఆమెను ఆదర్శంగా తీసుకుని సమాజం తెలుగు ఘన కీర్తిని నిలపాలని తెలిపారు. ఈ కార్యక్రమంతో తెలుగు సాహిత్యవేతలు కుప్పం సుబ్రమణ్యం, నీలం బాలాజీ , నిడదల రమణప్ప, రోశయ్య, కృష్ణమూర్తి, ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పుల్లయ్య, ప్రముఖ జర్నలిస్టు ద్వారకనాధ్, ఉపాధ్యాయులు విద్యార్థి, యువజన నాయకులు పొన్నా విజయ్ మురళి, సందీప్, హేమంత్, సురేష్, భాను కుమార్, విద్యార్థులు, భాష అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## శ్మశాన వాటికల్లో నవరత్నాల కింద ఇంటిస్థలాలను కేటాయించడంపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు స్టే

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** క్రైస్తవ స్మశాన వాటికల్లో నవరత్నాల కింద ఇంటిస్థలాలను కేటాయించడంపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు స్టేని విధించింది.క్రైస్తవ స్మశాన వాటికల్లో రైతు భరోసా కేంద్రాలను గాని,ఇళ్ళనుగాని నిర్మించవద్దని ఆదేశించింది.తూర్పుగోదావరి జిల్లా కపిలేశ్వరపురం మండలం కాలేరు గ్రామంలో క్రైస్తవుల స్మశాన వాటికకు నిర్దేశించిన స్థలాన్ని ఇంటి స్థలాలకు కేటాయించడంపై పెయ్యల యాకోబ్ హైకోర్టును ఆశ్రయించారు.తమ గ్రామంలో స్మశాన వాటికను జగనన్న కాలనీ నిర్మాణానికి కేటాయించారని,రైతు భరోసా కేంద్రాన్ని నిర్మిస్తున్నారని ఫిర్యాదులో ఆరోపించారు,దీనివలన క్రైస్తవులకు స్మశాన వాటిక లేకుండా పోతుందని తెలిపారు.ఈ కేసును సోమవారం హైకోర్టు విచారించింది.యాకోబు తరపున ఈ కేసును న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ వాదించారు. క్రైస్తవుల స్మశాన వాటికను ఇంటి స్థలాలు, రైతు భరోసా కేంద్రం నిర్మాణానికి ఎలా కేటాయిస్తారని జడ శ్రావణ్‌కుమార్ ఫిర్యాది తరపున హైకోర్టులో తన వాదనల సందర్భంగా ప్రశ్నించారు.శ్రావణ్ వాదనలతో హైకోర్టు ఏకీభవించింది.క్రైస్తవ స్మశాన వాటికల్లో రైతు భరోసా కేంద్రాలను గాని,జగనన్న ఇళ్ళ నిరా ్మణం చేపట్టవద్దని ఆదేశించింది.

# సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ కార్యదర్శిగా బండి వెంకటేశ్వరరావు నియామకం

**ప్రభాతవార్త-ఏలూరు** సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శిగా బండి వెంకటేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నెల 26,27,28 తేదీల్లో విశాఖపట్నంలో జరిగిన సిపిఐ 27వ రాష్ట్ర మహాసభల్లో సిపిఐ రాష్ట్ర కమిటీ ఈ మేరకు ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు బండి వెంకటేశ్వరరావు తెలిపారు. 1979వ సంవత్సరంలో తణుకు పట్టణంలో అఃల భారత విద్యార్థి సమాఖ్యలో సాధారణ సభ్యునిగా చేరిన వెంకటేశ్వరరావు తదనంతరం ఏఐఎస్‌ఎఫ్ తణుకు పట్టణ సహాయ కార్యదర్శిగా, కార్యదర్శిగా, జిల్లా సహాయ కార్యదర్శిగా, జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నిర్విరామంగా 13 సంవత్సరాలు పనిచేశారు. అనంతరం 1992వ సంవత్సరంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికై 1998 వరకు పనిచేసి సిపిఐ ఏలూరు తాలూకా కార్యదర్శిగా ఎన్నికై 2006వ సంవత్సరం వరకు పనిచేసి తర్వాత ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిగా ఎంపికై 2013వ సంవత్సరం వరకు పనిచేశారు. తర్వాత రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, 2014 నుండి బికెయంయు జాతీయ సమితి సభ్యులుగా 2017వ సంవత్సరం

నుండి జాతీయ కార్యవర్గ సభ్యులుగా పనిచేస్తూ 2018వ సంవత్సరం నుండి ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్నారు. ఈ తరుణంలో బండి వెంకటేశ్వరరావును కంట్రోల్ కమీషన్ సభ్యులుగా నియమించడం పట్ల సిపిఐ పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు.


# సెప్టెంబరు 5 వరకు ఎపియూడబ్ల్యూజె సభ్యత్వ నమోదుకు గడువు: జిల్లా కన్వీనింగ్ కమిటీ నిర్ణయం

**తాడేపల్లిగూడెం,ఆగస్టు29,ప్రభాతవార్త:** పశ్చిమగోదావరి జిల్లాలో సభ్యత్వ నమోదు సెప్టెంబర్ 5 లోగా పూర్తి చేయాలని ఏపీయూడబ్ల్యూజే జిల్లా కన్వీనింగ్ కమిటీ విజ్ఞప్తి చేసింది. కన్వీనింగ్ కమిటీ సమావేశం తాడేపల్లిగూడెం సిపాయిపేట భవన నిర్మాణ కార్మిక సంగం కార్యాలయంలో కన్వీనరు గజపతి వరప్రసాద్ అధ్యక్షతన జరిగింది. పశ్చిమగోదావరి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమానికి మంచి స్పందన లభించిందని, ఇప్పటివరకూ యూనియన్ లో 300 మంది సభ్యులుగా చేరారని కన్వీనర్ గజపతి వరప్రసాద్ తెలిపారు. ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యుడు డి.సోమసుందర్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ తలపెట్టిన కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. జిల్లాలో సంఘాన్ని పటిష్టం చేయడానికి కృషి చేయాలని కమిటీ సభ్యలను కోరారు. సమావేశంలో కొడమంచిలి కృష్ణ, బెల్లంకొండ బుచ్చిబాబు, ముత్యాల శ్రీనివాస్, పి.టి.వెంకటేశ్వరరావు, యర్రంశెట్టి గిరిజాపతి తదితరులు మాట్లాడారు. సభ్యత్వ పునరుద్ధరణకు సెప్టెంబరు 5వ తేదీ తుది గడువుగా కమిటీ నిర్ధారించింది. జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యుల్లో ఎవరికైనా సభ్యత్వం చెల్లించే వెసులుబాటు కల్పిస్తూ సమావేశం నిర్ణయించింది. కన్వీనింగ్ కమిటీ సభ్యులు వి.ఎన్.సాయిబాబు, టి.అయ్యప్ప, టి.ఇజ్రాయేల్, పి.ఎన్.త్రినాథ్, కె.వి.వి.తాతారావు, సి.హెచ్.బంగార్రావు, యడ్లపల్లి మురళీ, బి.ఆర్.కోటేశ్వరరావు, యడ్లపల్లి శ్రీనివాస్ లు తమ అభిప్రాయాలను ఫోన్ ద్వారా తెలియజేశారు.

# రామాపురం ఎస్.బి.ఐలో నకిలి బంగారంతో రూ.55.15 లక్షలకు కుచ్చుటోపి

### వెలుగులోకి వస్తున్న నకిలీ బంగారం వ్యవహారం - ఆందోళనలో బ్యాంక్ వినియోగదారులు

**రామాపురం, ఆగస్టు 29ప్రభాతవార్త:** రామాపురం ఎస్బీఐలో నకిలీ బంగారం పెట్టి రూ.55. 15 లక్షల రూపాయలు, స్లిప్‌లులో కూడా నగదు కాజేసినట్లు సమాచారం రావడంతో ఎస్బీఐ బ్యాంకు నందు క్యాషియర్‌గా పనిచేస్తున్న రవికుమార్‌ను బ్యాంకు అధికారులు వారం రోజుల క్రితే సస్పెండ్ చేసినట్లు తెలుస్తోంది. రామాపురం ఎస్బీఐ బ్యాంకు నందు ఇంకా ఎంత నగదు కాజేసింది కూడా విచారణ చేస్తున్నట్లు తెలిసింది. పలు గ్రామాలకు చెందిన బ్యాంక్ కస్టమర్లు బ్యాంకులలో అమౌంట్ జమచేయాలన్న బంగారు తాకట్టు పెట్టాలన్న భయభ్రాంతులకు గురవుతున్నా మని పలువురు కస్టమర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారం అంతా బ్యాంక్ క్యాషియర్ రవికుమార్ గోల్‌మాల్ చేసినట్టు సమాచారం ఉన్నట్లు తెలుస్తోంది. బ్యాంకు కస్టమర్ నుంచి సమాచారం వచ్చింది. ఈ నకిలీ బంగారు వ్యవహా రంపై బ్యాంకు నందు గత 15 రోజుల నుంచి అధికారులు విచారిస్తున్నట్లు తెలిసింది. బ్యాంకు నందు డబ్బు పెట్టాల న్న, తీసుకోవాలన్న బ్యాంకు కస్టమర్లు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ విషయంపై బ్యాంకు అధికారులు విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది. రామాపురం మండలం గంగనేరుకు చెందిన అబ్దుల్ సలాం సంవత్సరం క్రితం బంగారు తాకట్టు పెట్టి రూ. 3 లక్షల 30 వేలు తీసుకొని ఈ జూలై 13న లక్ష రూపాయలు తమ అకౌంట్‌లో అప్పు లో జమ చేయాలని క్యాషియర్ రవికుమార్ వద్దకు వెళ్లగా ఆయన సొంత అకౌంట్‌లోకి ఈ వినియోగదారులు ఇచ్చిన లక్ష రూపాయలు జమ చేసుకున్నారని సోమవారం బ్యాంకు వచ్చి మిగిలిన రూ.2.30 లక్షలు చెల్లించి తమ బంగారు తీసుకొని పోవాలని సోమవారం బ్యాంకు వచ్చారు. అయితే క్యాషియర్ సొంత కౌంట్‌లో లక్ష రూపాయలు జమ చేసుకు న్నారని లబ్ధిదారుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవ హారం 15 రోజుల నుంచి బా ్యంకులో సంబంధిత అధికా రులు విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది. బ్యాంకు నందు అత్యవసర పరిస్థితుల్లో బ్యాంకు నందు బంగారు తాకట్టు పెట్టుకొని రుణాల కోసం వెళ్లిన బ్యాంకు అధికారులు నిరా కరిస్తున్నట్లు బ్యాంకు కస్టమర్లు తెలుపుతున్నారు. ఇప్పటికే బ్యాంకు నందు దాచుకున్న బంగారు విడిపించుకోవాలని కస్టమర్లు బా ్యంకు చుట్టూ తిరుగుతున్నారు. మా బంగారు మాకు ఇవ్వండంటూ బ్యాంకు అధికారులను కోరుతున్నారు. ఈ విషయంపై ఎస్బీఐ మేనేజర్ నాగ సుబ్రమణ్యం నందు నకిలీ బంగారంతో క్యాషియర్ రవికుమార్ నగదు మోసం చేసినట్లు సమాచారం.



## దమ రైల్వే స్పోర్ట్స్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవాలు

**హైదరాబాద్ ఆగస్టు 29 ప్రభాతవార్త :** దక్షిణ మధ్య రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని వారం రోజుల పాటు నిర్వహించింది.

ముగింపు వేడుకలు సోమవారం నాడు సికింద్రాబాద్ రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన ముగింపు వేడుకలకు దమరైల్వే జిఎం ఇంఛార్జి అరుణ్ కుమార్ జైన్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. కాగా హాకీ ఫుట్ బాల్ వాలీబాల్ బాస్కెట్ బాల్ పోటీలను ఈ పోటీలలో నిర్వహించారు.

# కరుణాకర్ మృతికి కారకులైన జగదీశ్వరరెడ్డి, సురేష్‌లను అరెస్ట్ చేయాలి

## ఎస్సీ కమిషన్ రాష్ట్ర ఛైర్మన్ విక్టర్ ప్రసాద్

**నెల్లూరు (కావలి), ఆగస్టు 29 ప్రభాతవార్త:** రాజకీయ వత్తిళ్లకు పోలీసులు లొంగకుండా దళిత యువకుడు దుగ్గిరాల కరుణాకర్ మృతికి కారకులైన కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, సురేష్‌రెడ్డిలను వెంటనే అరెస్ట్ చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమీషన్ ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ పోలీసులను ఆదేశించారు. సోమవారం కావలి పట్టణం ముసునూరులోని కరుణాకర్ కుటుంబాన్ని ఎస్సీ కమీషన్ ఛైర్మన్ ప్రసాద్ పరామర్శించారు. కుటుంబ సభ్యుల్ని ఓదార్చారు. ఆత్మహత్యకు గల కారణాల్ని మృతుడు భార్య, కుటుంబ సభ్యుల్ని అడిగి తెలుసుకున్నారు. కరుణాకర్ మృతి బాధాకరమన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. దళిత యువకుడు కరుణాకర్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని ఆయన



హామీ ఇచ్చారు. కరుణాకర్ ఆత్మహత్యకు కారకులైన కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, సురేష్‌రెడ్డిలను వెంటనే అరెస్ట్ చేయాలని పోలీసుల్ని హెచ్చరించారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి చట్టం కింద అన్ని వసతుల్ని, వనరుల్ని ఈ కుటుంబానికి కల్పిస్తామన్నారు. పట్టణంలో అనువైన ప్రదేశంలో ఇంటి స్థలాన్ని కేటాయించాలని రెవెన్యూ అధికారుల్ని ఆదేశించారు. మృతుడు ఇద్దరు ఆడపిల్లలకు ఉచితంగా పూర్తి స్థాయిలో విద్యనందిస్తామన్నారు. ఎటువంటి రాజకీయాలకు తావులేకుండా అధికారులు పనిచేయాలన్నారు. ఈ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలన్నారు. రాష్ట్ర దళిత నేత దాసరి బాలకృష్ణ, కందల గిరిబాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు సువర్ణరాజు, పాడేటి థామస్, చిట్టేటి చంద్రయ్య, వివిధ దళిత సంఘాల నేతలు, విద్యార్థులు, అంబేద్కర్‌వాదులు తరలివచ్చి పాల్గొన్నారు.

## అప్పన్నపాలెంలో ఉన్మాది దారుణం : గర్భిణి హత్య

**వార్త బ్యూరో కాకినాడ,అగష్టు 29, ప్రభాతవార్త** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం అప్పన్నపాలెం గ్రామంలో సోమవారం దారుణం జరిగింది. ఉన్మాది నిండు గర్భిణీని అత్యంత దారుణంగా చాకుతో పొడిచి హత్య చేసి పరారైనట్లు ప్రత్తిపాడు సిఐ కిషోర్‌బాబు తెలిపారు. సిఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి జిల్లా రాజవొమ్మంగి గ్రామానికి చెందిన ఎ.నూకరత్నం ఏలేశ్వరం మండలం అప్పన్నపాలెం గ్రామానికి చెంది గిరిజనుడు అయిన దూసరి వెంకటరమణ (32)తో ఐదేళ్ళ క్రితం వివాహం అయ్యి నాలుగేళ్ళ బాబు ఉన్నాడు. ప్రస్తుతం గర్భిణీ అయిన నూకరత్నం (26)ను అదే గ్రామానికి చెందిన పిల్లి ధర్మరాజు చాలా కాలంగా వేదిస్తున్నాడు. సోమవారం తుని సమీప వెంకటాపురం గ్రామంలో జరిగిన దిన కార్యక్రమానికి నూకరత్నం భర్తతో బాటు కుటుంబీకులు వెళ్ళారు.

# ప్రతిభావంతులైన విద్యార్థుల కోసం ఎన్ఎస్ఎటి స్కాలర్‌షిప్ షెడ్యూల్‌ను విడుదల చేసిన నారాయణ గ్రూప్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి : హైదరాబాద్,ఆగస్టు29:** భారత దేశ అతిపెద్ద టాలెంట్ హంట్ ఎగ్జామ్ అయిన ఎన్ఎస్ఏటీ(నారాయణ స్కాలస్టిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్) 18వ ఎడిషన్ పోస్టర్‌ను నారాయణ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ కె.పునీత్ ఆవిష్కరించారు. 1వ తరగతి నుంచి 12వ తరగతి మధ్య చదువుతూ ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు నారాయణ కోచింగ్ సెంటర్ ఈ స్కాలర్‌షిప్ ఎగ్జామ్‌ను దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ ఎన్ఎస్ఏటీ పరీక్షను ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు తమ పేర్లు నమోదు చేసుకోవడానికి ఎన్ఎస్ఏటీ వెబ్‌సైట్‌ను సందర్శించడం ద్వారా లేదా దేశంలోని ఏదైనా నారాయణ కోచింగ్ సెంటర్‌ను సంప్రదించడం ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్ పరీక్షను అక్టోబర్ 26 నుంచి 30వ తేదీ వరకు,నవంబర్ 2 నుంచి 6వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ఆఫ్‌లైన్‌లో పరీక్ష రాయదలుచుకున్న విద్యార్థులు నవంబర్ 12,20వ తేదీలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. 1 నుంచి 12వ తరగతి విద్యార్థులకు ఆయా రాష్ట్రాల నుంచి 9వ తరగతి చదువుతూ ఎన్ఎస్ఏటి కోసం నమోదు చేసుకున్న ప్రతి విద్యార్థికి ఒలింపియాడ్ పరీక్షలకు సంబంధించిన శిక్షణను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. 10వ తరగతి చదువుతూ ఎన్ఎస్ఏటీ కోసం నమోదు చేసుకున్న ప్రతి విద్యార్థికి ఎన్‌టిఎస్ఈ ఉచిత సపోర్టివ్ కోర్సులకు సంబంధించిన శిక్షణను ఉచితంగా అందించనున్నట్లు చెప్పారు. నారాయణ కోచింగ్ సెంటర్ డైరెక్టర్స్ డాక్టర్ పి.సింధూర నారాయణ,శరణి నారాయణ మాట్లాడుతూ దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మక సంస్థలైన ఐఐటీ-జెఈఈ,నీట్ వంటి పోటీ పరీక్షలకు అత్యంత ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేయడం ద్వారా వారిని భవిష్యత్తులో వైద్యులుగా,ఇంజనీర్లుగా చూడాలన్నదే నారాయణ సంస్థ లక్ష్యం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిభావంతులైన విద్యార్థులెవరూ ఆర్థిక సమస్యల కారణంగా తన కలలతో రాజీపడకూడదని,అలాంటి విద్యార్థులను ముందుకు తీసుకురావడానికి నారాయణ ఎడ్యుకేషన్ గ్రూప్ అన్ని విధాలా సహాయాన్ని అందజేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నారాయణ సంస్థకు సంబంధించిన ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# జోరందుకున్న ఇంటింటి ప్రచారం నీరాజనాలు పలుకుతున్న ప్రజానీకం

**మాడుగుల (విశాఖపట్నం), ఆగస్టు 29 ప్రభాతవార్త:** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచారం జోరు అందుకుంది. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన కె.కోటపాడు మండలంలో గ్రామ, గ్రామన విస్తృతంగా పర్యటిస్తూ ప్రజల నుంచి నీరాజనాలు అందుకుంటున్నారు. దానిలో భాగంగా సోమవారం ఆయన మర్రివలస గ్రామంలో జరిగిన గడపగడపకు కార్యక్రమంలో పాల్గొనే ప్రజలతో ముచ్చటించారు. స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుంటూ ప్రజలతో మమేకమయ్యారు. ప్రతీ ఇంటికి వెళ్లి వారికి అందుతున్న ప్రభుత్వ పథకాలను వారికి తెలియజేశారు. గ్రామాల్లో ఉన్న డ్రైనేజీ సమస్యలను, మంచి నీటి కుళాయిలు ఏర్పాటుకు అధికారులను ఆదేశించారు. అనివార్య కారణాల వాళ్ల సంక్షేమ పథకాలు అందుకోలేని లబ్ధిదారులు వివరాలను నమోదు చేసుకుంటూ వారికి సంక్షేమ పథకాలు అందజేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారిని ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



రాష్ట్రంలో ఎన్ని ఆర్ధ్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ విచ్చిన మాటను నిలబెట్టుకుంటూ అన్ని వర్గాల వారికి న్యాయం చేస్తూ ప్రతి ఇంటికి లబ్ధి చేకూరుస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కాబట్టి ఆయనకు ప్రతీ ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. మాడుగుల నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో పని చేస్తున్నామని ప్రతీ ఒక్కరు సహకారం అందించాలని కోరారు. ఉపముఖ్యమంత్రితో పాటు ఉత్సాహంగా ప్రచారంలో పాల్గొని మహిళలతో ముచ్చటిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ తండ్రి నివేదించేవారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమేష్, బాబు, ఎంపీడీఓ కె.శశీదేవి, జెడ్పీటీసీ తర్లె అనురాధ ఎంపీపీ రెడ్డి, జగన్ మోహన్, మండల గ్రామ స్థాయి అధికారులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళను హత్యచేసి నగలు అపహరణ

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు** ఇంటిలో మహిళ ఒంటరిగా ఉన్న సమయం అదనుగా చూసుకొని గుర్తు తెలియని దుండగుడు ఇంటిలోకి ప్రవేశించి మహిళను గొంతుపిసికి ఆపై ముఖంను నేలకేసి బాది హత్యగావించి మహిళ ఒంటిపై ఉన్న నగలు తో పారిపోయిన సంఘటన స్థానికంగా సంచలనంగా మారింది. సోమ వారం సా యంత్రం హత్య గావింపబడిన మహిళ విజయలక్ష్మి(50) భర్త టిఫిన్ తెచ్చేందుకు బయటకు వెళ్ళి వచ్చే లోపు హత్య చేసిన దుండగుడు వంటిపై నగలు అపహరించుకుని పారిపోతున్న సమయంలో తిరిగి వచ్చిన భర్త ఓ అపరచిత వ్యక్తి పారిపోతున్నట్లుగా చెబుతున్నాడు. ఎంతో రద్దీగా ఉండే సమయంలో ఇటువంటి హత్య తోపాటుగా చోరీ జరగడం స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే చీరాల భావనారుషి పేటలో మృతురాలు విజయలక్ష్మి, (50) భర్త మదనగోపాలమూర్తిలు నివాసం ఉంటున్నారు. సోమవారం సాయంత్రం 6.30 సమయంలో మృతురాలి భర్త టిఫిన్‌కోరకై బయటకు వెళ్ళి తిరిగి ఇంటికి వచ్చే లోపే సదరు మహిళ హత్యకు గురి కావడం జరిగిందిన తెలిపారు. చీరాల డియస్పీ పి. శ్రీకాంత్ మాట్లాడుతూ మృతురాలి భర్త మదనగోపాలమూర్తి, అందిం చిన వివరాలు, సేకరించిన ఆధారాలు, సంఘన జరిగిన తీరును బట్టి పోలీ సు దరా ్యప్తు చేస్తున్నామనీ, కొన్ని ఆధారాలు లభ్యమయ్యాయనీ, సి.సి ఫుటేజీలను కూడా పరిశీలిస్తున్నామనీ త్వరలోనే హంతకుడిని పట్టుకుంటామని తెలిపారు.

## కాళ్లూ చేతుల్ని నరుక్కున్న కాంగ్రెస్ ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త** 2004 పార్లమెంట్ ఎన్నికల్లో 145 సీట్లు తోనే కాంగ్రెస్ ఢిల్లీలో అధికారం సంపాదించిందని, వీటిలో 29 సీట్లు అప్పటి ఉమ్మడి ఏపీ నుంచే వచ్చాయని, ఏపీ నుంచి గెలిచిన సీట్లు 33కు పెరిగాయని, రాష్ట్రంలో కాంగ్రెస్ బలోపేతం కావడానికి రాజశేఖర్ రెడ్డి తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో తలెత్తిన సంక్షోభాన్ని కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ బృందం సక్రమంగా ఎదుర్కొనలేకపోయిందని ఆయన వ్యాఖ్యానించారు.

## సీనియర్ జర్నలిస్టు వై.నాగేశ్వర్‌రావుకు ఉస్మానియా వర్సిటీ డాక్టరేట్

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త :** సీనియర్ జర్నలిస్టు వై.నాగేశ్వర్ రావుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రకటించింది. తెలుగు శాఖ నుంచి 'ఆధునిక తెలుగు సాహిత్యం- లౌకిక వాదం'పై సమర్పించిన సిద్ధాంత గ్రంథానికి డాక్టరేట్ లభించింది.



ఆచార్య డాక్టర్ డి. చంద్రశేఖర్ రెడ్డి పర్యవేక్షణలో సిద్ధాంత గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి వై.నాగేశ్వర్ రావు సమర్పించారు. తన సిద్ధాంత గ్రంథంలో పొందుపరిచిన సాహిత్య విశ్లేషణ ద్వారా ఆధునిక తెలుగు సాహిత్యం ప్రజలను చైతన్యం చేసిందని, కుల, మత బేధాలు లేకుండా కలిసికట్టుగా ఉండే సమాజాన్ని కోరుకుందని పేర్కొన్నారు. వై.నాగేశ్వర్‌రావు రంగారెడ్డి జిల్లా కొహెడ గ్రామ వాస్తవ్యులు, అండాలు, నర్సింహ దంపతులకు 1964లో జన్మిం చారు. 33 ఏళ్లగా పాత్రికేయవృత్తిలో ఉన్న ఆయన తెలంగాణ ఉద్యమా నికి ప్రత్యక్ష, పరోక్ష మద్దతిస్తూ.. ఎన్నో విలులైన కథనాలను అందిం చారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఆయనను అభినందిస్తూ.. 2018లో రాష్ట్రస్థాయి విశిష్ట పురస్కారాన్ని అందజేసి లక్షా116 నగదును ప్రకటించి సన్మానించింది. ఆయన 1989 నుంచి జర్నలిజంలో ఉంటూ.. ఉదయం దినపత్రికలోను పనిచేశారు. వార్త దినపత్రిక ప్రారంభం నుంచి కొనాగుతూ ప్రస్తుతం స్టేట్‌బ్యూరో చీఫ్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమ రంగాల విజన్ ఆధ్య యనం నిమిత్తం చైనా, మలేసియా వంటి దేశాల్లో ఉమ్మడి ఎపి ప్రభుత్వ హయాంలో మంత్రుల బృందంతో కలిసి పర్యటించారు. అలాగే రాష్ట్ర విభజన తర్వాత కూడా ఎపి నూతన రాజధాని నిర్మాణం అధ్యయం గురించి తెలంగాణ నుంచి ఏకైక జర్నలిస్టుగా వైఎస్ఆర్‌కు సింగపూర్‌లో మళ్లీ పర్యటించారు. ఈ సందర్భంగా తెలుగు శాఖ ఆచార్యులు డాక్టర్ సి.కాశీం, డాక్టర్ సూర్యధనుంజయ్, డాక్టర్ వి.నిత్యానందరావు, డాక్టర్ కమలాకర్‌శర్మ తదితరులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# అర్హత ఉన్న వారికి విదేశీ విద్యకు ఆర్థిక సాయం

## సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున

**సచివాలయం ఆగస్టు29, ప్రభాతవార్త:** జగనన్న విదేశి విద్య పథకంలో అర్హత సాధించిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం ఆర్థిక సాయాన్ని అందిస్తుందని రాష్ట్ర సాంఘిక శాఖ మంత్రి మేరుగు నాగార్జున తెలిపారు. ఈ పథకంలో ఏడాదికి ఇంత మందికే ఇవ్వాలన్న పరిమితి లేదని స్పష్టం చేశారు. ఈ పథకంలో లబ్ధి పొందడానికి విద్యార్థులు సెప్టెంబరు 30వ తేదీ లోపుగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. జ్ఞానభూమి పోర్టల్ ద్వారా జగనన్న విదేశీ విద్య పథకంలో దరఖాస్తులకు స్వీకరించడం జరుగుతోందన్నారు. ఈ పథకానికి సంబంధించి నియమ నిబంధనలు, జీవీతో పాటుగా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించడానికి ఎంపిక చేసిన వివరాల జాబితాను ఆ వెబ్‌సైట్‌లో పెట్టడం జరిగిందన్నారు. ప్రపంచ స్థాయిలో అత్యధిక ర్యాంకు కలిగిన యూనివర్సీటీల్లో సీట్లు సాధించడానికి అవసరమైన టోఫెల్, జీఆర్ఈ పరీక్షల్లో ఎస్సీ, ఎస్టీలకు ఉచిత శిక్షణ ఇచ్చే ప్రతిపాదన కూడా పరిశీలనలో ఉందన్నారు.

అంబేద్కర్ స్టడీ సర్కిళ్ల ద్వారా మరింత మెరుగైన శిక్షణను అందించడానికి ఏ కావాలో తనకు ప్రతిపాదనలు ఇవ్వాలని కూడా నాగార్జున అధికారులను కోరారు.

స్టడీ సర్కిళ్లలో మంచి ఫ్యాకల్టీని నియమించడంతో పాటుగా అభ్యర్థులకు అవసరమైన మంచి మెటీరియల్‌ను అందించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. సీఎం జగన్ స్టడీ సర్కిళ్లకు పూర్వ వైభవం తీసుకురావాలని కృతనిశ్చయంతో ఉన్నారని చెప్పారు. అభ్యర్థులకు నిరంతరం గ్రంధాలయం సౌకర్యం ఉండేలా చూడాలని సూచించారు.

## నెట్, సెట్ ఉన్న ఇన్‌సర్వీస్ డిగ్రీ లెక్చరర్లకు

# పిహెచ్‌డి అడ్మిషన్లకు అవకాశమివ్వాలి

- ఉన్నత విద్యామండలి ఛైర్మన్‌కు టిజిసిటిఎ వినతి

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో లెక్చరర్లుగా పనిచేస్తూ నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్(నెట్), స్టేట్ లెవల్ ఎలిజిబిలిటీ టెస్ట్(స్లెట్) అర్హత కలిగి ఉన్న అధ్యాపకులకు పీహెచ్‌డీ అడ్మిషన్లను నేరుగా పొందేలా అవకాశం కల్పిం చాలని తెలంగాణ ప్రభుత్వ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్(టీజీసీటీఏ) డిమాండ్ చేసింది. పీహెచ్‌డీ అడ్మిషన్ల కోసం ఉస్మానియా యూనివర్సిటీ జారీ చేసిన నోటిఫికేషన్‌లో నెట్, స్లెట్ ఉన్న వారు కూడా ప్రవేశ పరీక్షను రాయాల్సి ఉంటుందని పేర్కొనడంతో తమకు ప్రవేశ పరీక్ష నుంచి ప్రత్యేక మినహాయింపు ఇచ్చి.. పీహెచ్‌డీ అడ్మిషన్లకు అవకాశం కల్పించాలని కోరుతూ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సంగి రమేష్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఈ బ్రిజేష్ తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రికి వినతిపత్రం సమర్పించారు. ఇన్ సర్వీస్‌లో ఉండి నెట్, స్లెట్ అర్హత కలిగి ఉన్న డిగ్రీ లెక్చరర్లకు గతంలో ప్రవేశ పరీక్ష లేకుండా నేరుగా పీహెచ్‌డీ అడ్మిషన్లు ఇచ్చే వారని గుర్తు చేశారు. నెట్, స్లెట్ ఉన్న వారు యూనివర్సిటీలు, ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో బోధించ డానికి అర్హులుగా ఉన్నారని.. అలాగే పీహెచ్‌డీ అడ్మిషన్లను కూడా ఇచ్చేవారని గుర్తు చేశారు. ఇప్పుడు ఉస్మానియా యూనివర్సిటీ జారీ చేసిన పీహెచ్‌డీ నోటిఫికేషన్‌లో దీనిని తొలగించారని వారు ఉన్నతవిద్యా మండలి ఛైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. డిగ్రీ లెక్చరర్లకు కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్(సీఏఎస్) ద్వారా పదోన్నతులు పొందడానికి ..

అలాగే ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాళ్లుగా పదోన్నతులకు కూడా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) పీహెచ్‌డీని తప్పనిసరి చేసిందని రమేష్, బ్రిజేష్ గుర్తు చేశారు.

కాక తీయ యూనివర్సిటీ ఇన్‌సర్వీస్ వారికి పీహెచ్‌డీ అడ్మిషన్లను స్పెషల్ కేటగిరీలో ఇచ్చారని వారు ఛైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో తమకు సూపర్ న్యూమరీ కోటా కింద ఓయూలో పీహెచ్‌డీ అడ్మిషన్లకు అవకాశం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఇంటర్ విద్య కమిషనర్ అధికార దుర్వినియోగంపై ఫిర్యాదు చేశాం

## ఇంటర్ గవర్నమెంట్ లెక్చరర్ల అసోసియేషన్

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** ఇంటర్ విద్య కమిషనర్ తనకు లేని అధికారాన్ని ఉపయోగిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని తెలంగాణ ఇంటర్మీడియట్ గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్ విమర్శిం చింది. ఇంటర్ కమిషనరేట్‌లో ఓఎస్‌డీ పోస్టును నిబంధనలకు విరుద్ధంగా సృష్టించి అధికార దుర్వినియోగానికి పాల్ప డుతున్నారని విజిలెన్స్ కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం జంగయ్య, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ గౌడ్ తెలిపారు. సర్వీస్ నిబంధనల ప్రకారం మంజూరు కాని పోస్టులకు ఫుల్ అడిషనల్ ఛార్జ్(ఎఫ్ఏసీ) కాకుండా ఇన్‌ఛార్జ్ మాత్రమే ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉద్యోగికి ప్రతినెలా వేతనంతో పాటు ప్రత్యేకంగా రెమ్యూనరేషన్ తీసుకునే అర్హత లేనప్పటికీ స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఒకేషనల్ ఎడ్యుకేషన్(ఎస్ఐవిఈ) నుంచి ప్రతి నెలా రూ. 30వేలు రెమ్యూనరేషన్ రూపంలో చెల్లిస్తున్నారని ఫిర్యాదు చేశారు.

# మిర్చి ధర రూ. 65 వేలు!

## ఎనుమాముల మార్కెట్‌లో రికార్డు స్థాయిలో ధర పలికిన ఎర్ర బంగారం.. విదేశాలకు ఎగుమతి

**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్:** వరంగల్ జిల్లాలో మిర్చి ధర అంచనాలను మించిపోతుంది. సోమవారం రోజున కోల్డ్ స్లోరేజ్‌లో పెట్టిన రైతు పండించిన పంటకు ఏకంగా 65వేల ధర పలకడంతో రైతు యార రవి, దుగ్గొండి మండలం మర్రిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి ఆనందం వ్యక్తం చేశాడు. గత ఏడాది వైరస్ సోకడంతో మిర్చి సాగు గణనీయంగా తగ్గింది. గతంలో 50వేల వరకు చేరింది. కొంత మంది రైతులు తాము పండించిన పంటను కోల్డ్ స్టోరేజ్‌లో పెట్టుకు న్నారు. ఈ రోజు తాను పండించిన మార్కెట్‌లో తీసుకు రాగా రికార్డు స్థాయిలో ధర పలికింది. ఈ ఏడాది కూడా చాలా మంది



రైతులు మిర్చి సాగు చేస్తున్నారు. పంట దిగుబడి ఎలా ఉంది. ధర ఏవిధంగా ఉంటుం దో వేచిచూడాలి. చాలామంది రైతులు గత ఏడాది పెట్టుబడికి భయపడ కుండా అప్పు చేసి పంటలను సాగు చేశారు. కొన్ని ప్రాంతాల్లో పంట పూర్తిగా వైరస్ సోకి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పెట్టుబడి పెట్టిన ఫలితం లేకుండా పోయింది. దీంతో మిర్చి రైతులు అప్పుల ఊబిలో ఇరుక్కు పోయారు. కొంత మంది రైతులు తాము పండించిన పంటను కోల్డ్ స్టోరేజిలో దాచుకోగా అనూహ్యంగా రికార్డు స్థాయిలో ధరలు పెరుగుతు న్నాయి. కోల్డ్ స్టోరేజిలో దాచుకున్న ఓ రైతు మిర్చి 65వేలు పలకగా సుమారు పది క్వింటాలు కొనుగోలు చేయగా అట్టి మిర్చిని ఇతర రాష్ట్రాలకు దేశాలకు ఎగు మతి చేయనున్నారు. ఇతర దేశాల్లో, రాష్ట్రాల్లో మిర్చిలకు ఎక్కువ ధర ఉండ టం వల్ల ఎనుమాముల మార్కెట్‌లో సుమారు రోజున 65వేల రూపాయలు ఒక క్వింటాకు కొనుగోలు చేయనున్నారని రైతులు తెలిపారు. కాగా వ్యవసాయ అధికారులు, ఆసాములు మిర్చి సాగుపై రైతులు దృష్టి సారించి అధిక లాభాలను పొందేలా చొరవ తీసుకోవాలని అభిప్రాయపడుతున్నారు.

**ఈ యేడాది ఎలా ఉంటుందో?** గత ఏడాది అకాల వర్షాలు, రాళ్ల వర్షాలతో మిర్చి రైతులకు పెనుముప్పు కలిగింది. దీంతో మిర్చి వేయాలంటేనే దడుసుకున్న రైతులకు ఈ ఏడాది పరిస్థితి బిక్కు బిక్కు మని సాగులో తలమునకలయ్యారు. రికార్డు స్థాయిలో ధరలు పెరుగుతున్న నేపథ్యంలో చాలా మంది రైతులు మిర్చి సిగుకు మొగ్గు చూపుతున్నారు. అధిక మొత్తంలో పెట్టుబడి పెట్టడం నిరంతరం పర్యవేక్షణ అధిక మోతాదులో క్రిమి సంహారక మందులు చల్లాల్సి రావడంతో రైతులు భయంగానే పంట సాగుకు సమయత్తం అవుతున్నారు. దేవుడు కరుణిస్తే వైరస్ భారిన పడకుండా మిర్చి సాగు అధిక దిగుబడులు రావాలని రైతులు కోరుకుంటున్నారు.

# ఐకియాలో జాత్యంహకార వివక్ష తగదు

- ట్విట్టర్ వేదికగా ఐటి, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్
- జార్ఖండ్‌లోని దమ్కాలో 12 యేళ్ల ఘటనపైనా మంత్రి స్పందన

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** రాష్ట్ర పురపాలక, ఐటి శాఖల మంత్రి పలు అం శాలపై ట్విట్టర్ వేదికగా స్పందించారు. నగరంలో ఐకియా స్టోర్‌లో జాత్యంహకార వివక్ష జరిగిందన్న వ్యాఖ్యలపై మంత్రి స్పందించారు. ఈ చర్య భయంకరమైందని, ఆమోద యోగ్యం కాదన్నారు. దయచేసి క్షమాపణను కోరాలంటూ మంత్రి సూచించారు. తమ స్టోర్‌కి వచ్చిన కస్టమర్లతో ఎలా ఉండాలి, వారితో ఎలా ప్రవర్తించాలన్న విషయం లో సిబ్బందికి శిక్షణ ఇవ్వాలన్నారు. ఐకియా స్టోర్ పద్ధతిని మార్చుకుంటే మంచిదంటూ ట్వీట్ చేశారు. అయితే ఐకియా స్టోర్‌లో జాత్యహంకార వివక్ష ఎదుర్కొంటున్నట్లుగా ఓ వ్యక్తి ట్వీట్ చేయడం తీవ్ర కలకలం రేపుతుంది.



నితన్ సేతిన ప్రొఫైల్ పేరుతో ఉన్న ఓ ట్విట్టర్ యూజర్ తమపై జరిగిన జాతి వివక్షను వివరించారు. తన భార్య కొనుగోలు చేసిన వస్తువులను సిబ్బంది తనిఖీ చేశారన్నారు. అంతకుముందు, ఆ తరువాత కొను గోలు చేసిన కస్టమర్లను మాత్రం తనిఖీ చేయలేదన్నారు. దీనికి కారణం కేవలం జాతి వివక్ష అన్నారు. సూపర్‌వైజర్ సిబ్బంది కూడా తమకు మద్దతు తెలిపారు. ఇంటర్నేష నల్ స్టోర్ తన బుద్ది చూపించుకుందన్నారు. దీనికితోడు రేసిజం అనే హాష్‌టాగ్‌ను జోడించారు. ఐకియా స్టోర్‌పై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కాగా మరో ట్విట్టర్లలో మంత్రి కెటిఆర్ స్పందించారు. జార్ఖండ్‌లోని దమ్కాలో ఓ 12 సంవత్సరాల క్రితం పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటనపై మాట్లాడుతూ బాలికను హత్య చేసిన అత్యంతక్రూరమైన క్రిమినల్ షారూఖ్‌కు ఈ సమాజంలో స్థానం లేద న్నారు. ఆ నేరగాడిలో ఎలాంటి పశ్చాత్తాపం కనిపించడం లేదన్నారు. ఐపిసి, క్రిమినల్ ప్రొసిజర్ కోడ్, జువైనల్ చట్టాలను మార్చాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి నింది తులకు కఠినమైన శిక్షలు విధించాలన్నారు. నిందితులు బయటకు రాకుండా చూడాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే బలమైన చట్టాలు అవసరం లేదన్నారు.

## అక్టోబర్ 2న జింఖానాగ్రౌండ్స్‌లో 'ప్రపంచ శాంతిసభ'

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2వతేదీన సికింద్రాబాద్‌లోని జింఖానా మైదానంలో "ప్రపంచశాంతి సభ"ను నిర్వహిస్తున్నట్లు గ్లోబల్ పీస్ ప్రెసిడెంట్ కె.ఏ పాల్ అన్నారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

# జెఏ పోస్టుల రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** సింగరేణిలో జూనియర్ అసిస్టెంట్ (జెఎ) పోస్టులకు సంబంధించిన రాత పరీక్ష కోసం పకడ్బందీ ఏర్పాటు చేసి నట్లు ఆ సంస్థ డైరెక్టర్ ఎస్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటనలో సెప్టెంబర్ 4వ తేదీన జరిగే ఈ రాత పరీక్షకు సంబంధించి రాష్ట్రంలోని 8 జిల్లాల్లో 187 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు.

177 జెఏ పోస్టుల భర్తీ కోసం 1.02 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని వివరించారు. అయితే వీటిలో అర్హతలు ఉన్న 98,880 మంది అభ్యర్థులకు హాల్ టిక్కెట్లు జారీ చేసినట్లు చెప్పారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్లను సింగరేణి వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

సెప్టెంబర్ 4వ తేదీ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకూ పరీక్షను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, కొత్తగూడెం, మంచిర్యాల, ఆదిలాబాద్ జిల్లాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలియచేశారు.

# మోడీ ప్రభుత్వ తప్పడు ఆర్థిక విధానాల వల్లే ధరల పెరుగుదల

## రెండు కోట్ల ఉద్యోగాల పేరిట మోసం చేశారు: ఒడిశా ఎంపి సప్తగిరి శంకర్ ఉలక

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** దేశంలో ధరల పెరుగుదలకు మోడి ప్రభుత్వం అనుసరిస్తున్న తప్పుడు ఆర్థిక విధానాలే కారణం అంటూ ఒడిశా ఎంపి సప్తగిరి శంకర్ ఉలక ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్లు మహేష్‌కుమార్‌గౌడ్, అంజన్‌కుమార్ యాదవ్, అధికారి ప్రతినిధి బెల్లయ్యనాయక్, మెంబర్‌షిప్ చీఫ్ కో ఆర్డినేటర్ హర్కర వేణుగోపాల్, టిపిసిసి ఫిషర్ కమిటీ ఛైర్మన్ మెట్టుసాయికుమార్‌లతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా సప్తగిరి శంకర్ మాట్లాడుతూ యువతకు యేటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడి, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, రికార్డు ధరల పెరుగుదల, అత్యధిక నిరుద్యోగిత అనేక పీడకలని అందించారన్నారు. గడిచిన ఎనిమిది సంవత్సరాలలో మోడి ప్రభుత్వం రికార్డు స్థాయిలో ధరలను పెంచిందన్నారు. దేశంలో అడ్డగోలుగా రికార్డు స్థాయిలో నిత్యావసర వస్తువుల



ధరలు పెరిగిపోయి సామాన్యుడు బతకలేని పరిస్థితి ఉందన్నారు. 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ధరల పెరుగుదలను నియంత్రించడంలో ప్రధాని మోడి విఫలం కావడమే కాదు, ఆయన తప్పుడు విధానాలు, మోసపూరిత విదానాలు ప్రజల కష్టాలను మరింత పెంచాయన్నారు. ఆహార ధాన్యాలు, పెరుగు, లస్సీ, మజ్జిగ వంటి నిత్యావసర వస్తువులు జిఎస్‌టి రహితంగా ఉన్నాయన్నారు. 2019లో ఓటర్లకు ప్రగల్భాలు పలికిన మోడి 2022లో ఆ వస్తువులపై జిఎస్‌టిని విధించారన్నారు. పెట్రోల్, డీజిల్, ఎల్‌పిజి అంతర్జాతీయ ధరలు 2021-22 కంటే 2013-14లో చాలా తక్కువగా ఉన్నాయన్నారు. అయితే వినియోగదారులు యుపిఏ ప్రభుత్వ హయాంలో కంటే ఈ రోజు ఒక లీటర్ ఇంధనం, ఎల్‌పిజి సిలిండర్ కోసం చాలా ఎక్కువ చెల్లిస్తున్నామన్నారు. మోడి ప్రభుత్వ విధాన ఎంపికల ఫలితంగా దేశంలో నిరుద్యోగుల పరిస్థితి తీవ్రంగా క్షీణించిందన్నారు.

ప్రభుత్వ యువజన వ్యతిరేక విధానల వల్ల కేంద్ర ప్రభుత్వంలో 10 లక్షల ఖాళీలు ఏర్పడ్డాయన్నారు. ఇది మొత్తం మంజూరైన పోస్టులలో 24శాతం అన్నారు. అగ్నిపథ్‌తో యువతతో పాటు దేశ భద్రతకు ముప్పువాటిల్లనుందన్నారు. జూన్ 2021 నుంచి ఏడు దేశ వ్యాప్తం నిరసనలు, సామూహిక ఉద్యమ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. సెప్టెంబరు 4న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో మెహంగై పర్ హల్లా బోల్ ర్యాలీని నిర్వహిస్తామన్నారు. ప్రజా వ్యతిరేక, యువకుల వ్యతిరేక మార్గం నుంచి ప్రభుత్వం తన పంథానుమార్చుకునేలా ఒత్తిడి తెచ్చే ప్రయత్నాలలో మాతో చేరాలంటూ ప్రజలందరిని కోరారు.

# ఒకే ఒక్క గేమ్‌ప్లాన్ తప్పుతో పాక్ ఓటమి



## కెప్టెన్ బాబర్ ఆజమ్

**దుబాయి:** భారత్‌పై ఆసియాకప్ మ్యాచ్‌లో పాకిస్థాన్ టీమ్ ఒకే ఒక గేమ్‌ప్లాన్‌తో బరిలోకి దిగిందని జట్టు కెప్టెన్ బాబర్ ఆజమ్ వెల్లడించాడు. దుబాయ్ వేదికగా ఆదివారం జరిగిన ఈమ్యాచ్‌లో ఫస్ట్ బ్యాటింగ్‌చేసిన పాకిస్థాన్ టీమ్ 147 పరుగులకే ఆలౌట్ అయింది. దాంతో లక్ష్యఛేదనకు దిగిన భారత జట్టుని కట్టడిచేస్తూ మ్యాచ్‌ని ఆఖరి ఓవర్‌వరకూ తీసుకెళ్లాలనేది పాక్‌ప్లాన్ అని బాబర్ ఆజమ్ చెప్పుకొచ్చాడు. చివరి ఓవర్‌లో కళ్లుచెదిరే సిక్స్ బాదిన హార్థిక్ పాండ్య రెండు బంతులు మిగిలి ఉండగానే భారత జట్టును గెలిపించాడు. మ్యాచ్‌ను చివరివరకూ తీసుకెళ్లే ఏకైక వ్యూహంతో ఆడామని, నసీమ్‌షా చాలా బాగా బౌలింగ్‌చేసి కీలక వికెట్లని పాక్‌కి అందించాడని, కానీ హార్థిక్ పాండ్యా తొలుత బౌలింగ్ తర్వాత బ్యాటింగ్‌తో మ్యాచ్‌ని గొప్పగా ముగించాడన్నాడు. ఆతడుమంచి ఆల్‌రౌండర్ అని అన్నాడు. మేం ఆశించినట్లు మ్యాచ్‌ను ముగించలేకపోయామని ఇక్కడ టాస్ అనేది మ్యాటర్ కాదని, జట్టు ఆటతీరే ముఖ్యమని బాబర్ ఆజమ్ చెప్పాడు. నిజానికి పాకిస్థాన్ టీమ్ చివరివరకూ వెళ్లే వ్యూహంతో ఉన్నా ముందుచూపులేకపోవడంతో చివరి ఓవర్ వచ్చేసరికి పేసర్లవద్ద ఓవర్లు లేకపోయాయయని, స్పిన్నర్ మహ్మద్ నవాజ్‌తో బౌలింగ్‌చేయించారు. చివరి ఆరు బంతుల్లో ఏడు పరుగులే కీలకం అయితేక్రీజులో రవీంద్రజడేజా, హార్థిక్ పాండ్యలున్నారు. తొలి బంతికే జడేజా ఔట్ అయినా దినేశ్‌కార్తీక్ బ్యాటింగ్‌కి వచ్చాడు. ఈ ముగ్గురు స్పిన్నర్ల బౌలింగ్‌లో చెలరేగి ఆడగలరు. అలాగే హిట్టింగ్‌కూడా చేస్తారు. మ్యాచ్‌ని చివరివరకూ తీసుకెళ్లే తాపత్రయంలో పేసర్లను మిడిల్ ఓవర్లలో వినియోగించిన పాకిస్థాన్ చివరకు మూల్యం చెల్లించుకుంది.



### గాయం నొప్పి వెంటాడుతున్నా

# ఆపని బౌలింగ్

## పాక్ యువపేసర్ పోరాట స్ఫూర్తి

**దుబాయి:** పాకిస్థాన్ యువపేసర్ నసీమ్‌షా మ్యాచ్‌లో మంచి పోరాట స్ఫూర్తిని చాటిచెప్పాడు. భారత్‌తో ఆదివారం రాత్రి జరిగినమ్యాచ్‌లో గాయం వేధిస్తున్నా నొప్పిని పంటి బిగువన భరిస్తూ బౌలింగ్‌చేసి ప్రశంసలు అందుకున్నాడు. చివరికి బౌలింగ్‌చేసే క్రమంలో ఆతడు కనీసం తన పాదాన్ని నేలపై కూడా ఉంచలేకపోయాడు. అయినప్పటికీ ఆతడు మాత్రం బౌలింగ్ ఆపలేదు. దానికి కారణం పాకిస్థాన్ టీమ్‌కి ఆరో బౌలింగ్ ఆప్షన్ లేకపోవడమే. 19 ఏళ్ల నసీమ్‌షా పాకిస్థాన్ టి20 జట్టులోకి ఆదివారమే అరంగేట్రంచేసాడు. కెరీర్‌లోతాను వేసిన మొదటి ఓవర్‌లోనే కెఎల్‌రాహుల్‌ని గోల్డెన్ డక్‌గా పెవిలియన్‌కు పంపించాడు. తర్వాత మ్యాచ్‌కీలక సమయంలో సూర్యకుమార్ యాదవ్‌ని బోల్తా కొట్టించాడు. చివరిగా భారత్‌జట్టు విజయానికి చివరి 18 బంతుల్లో 32 పరుగులు అవసరం కాగా అప్పటికి మూడు ఓవర్లువేసిన నసీమ్‌షా రెండు వికెట్లు తీసి 16 పరుగులే ఇచ్చాడు. దాంతో ఆ ఓవర్‌లోనూ భారత్ బ్యాటర్లకు సవాల్ తప్పదని అంతా ఊహించారు. అయితే గాయం ఆతడి స్థైర్యాన్ని దెబ్బతీసింది. ఇన్నింగ్స్ 18వ ఓవర్‌ని బౌలింగ్‌చేసేందుకు రన్నప్‌తో వస్తుండగా ఆతని పాదానికి గాయం అయింది. దాంతోరన్నప్‌ని మధ్యలోనే ఆపేసిన నసీమ్ మళ్లి వెనక్కివెళ్లివచ్చి బౌలింగ్‌చేసాడు. ఆ ఓవర్ మొత్తం ప్రతి బంతికి ఆతడి నొప్పి తీవ్రత పెరుగుతూ పోయింది. దాంతో ఒకానొకదశలో పిచ్‌పై ఆతను నొప్పితో పడుకుండిపోయాడు. అయినా ఫిజియోసాయంతో మళ్లీ బౌలింగ్‌చేసాడు. ఎట్టకేలకు ఓవర్ పూర్తిచేయగలిగాడు. కానీ వేగం తగ్గిన ఆతని బౌలింగ్‌లో జడేజా ఒకఫోర్, సిక్స్‌బాదేసి మొత్తం 11 పరుగులు సాధించాడు.

## పాక్ యువబ్యాటర్‌కు కోహ్లి జెర్సీ గిఫ్ట్

**దుబాయి:** ప్రత్యర్థి జట్టులోని బ్యాటర్ అయినా, రెండుదేశాలమధ్య ఎలాంటి ఉద్రిక్తతలు ఉన్నా తాను మాత్రం కోహ్లికి వీరాభిమానినేనని చాటిచెప్పాడు పాకిస్థాన్ యువపేసర్ హారీస్ రౌఫ్. ఆసియా కప్‌లో టీమిండియా చేతిలో ఓటమి అనంతరం రవూఫ్ తన ఆరాధ్య ఆటగాడితోముచ్చటిస్తూ పైవ్యాఖ్యలు చేసాడు. ఈ సందర్భంగా రౌఫ్ ఆటోగ్రాఫ్‌చేసిన జెర్సీని తనకు గిఫ్ట్‌గా ఇవ్వాల్సిందిగా కోహ్లిని కోరాడు. అందుకు ఏమాత్రం తడబాటులేకుండా కోహ్లి తన అభిమాన ఆటగాడి కోరిక నెరవేర్చాడు. విరాట్‌నుంచి కానుక అందుకున్న అనంతరం రవూఫ్ చాలా సంతోషంగా కనిపించాడు. ఇందుకు సంబంధించిన విడియోను బిసిసిఐ సోమవారం ట్విట్టర్‌లోషేర్‌చేసింది. షేర్‌చేసిన కొద్దినిమిషాలకే ఈ వీడియో వైరల్ అయింది. ఫామ్‌లో లేకపోతేనేం కోహ్లి ఎప్పటికీ కింగేనని ఆతని అభిమానులు సంబరపడ్డారు.

### క్రీడాదినోత్సవం రోజున హాకీ దిగ్గజం

# ధ్యాన్‌చంద్‌కు నివాళి



**న్యూఢిల్లీ:** హాకీ దిగ్గజం మేజర్ ద్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని ఈనెల 29వ తేదీని జాతీయ క్రీడాదినోత్సవంగా దేశ వ్యాప్తంగా ఉన్న క్రీడా సంఘాలు ఘనంగా జరిపాయి. ఆసియాకప్‌లో టీమిండియా పాక్‌ను ఓడించిన మరుసటిరోజే జాతీయ క్రీడా దినోత్సవం రావడం ఈ వేడుకలకు మరింత ప్రాధాన్యత ఏర్పడింది. దేశవ్యాప్తంగా ఉన్న క్రికెట్, ఇతర క్రీడా సంఘాలు పలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాయి. ధ్యాన్‌చంద్ 117వ జయంతి సందర్భంగా ప్రధానిమోడీ హాకీ పితామహుడికి ప్రత్యేక నివాళి అర్పించారు. ఇటీవలికాలంలో భారత్ క్రీడల్లో విశేషంగా రాణిస్తోందని, ముందు ముందు ఇదేజోరును కొనసాగించాలని ప్రధాని ట్విట్టర్ వేదికగా ఆకాంక్షించారు. ప్రధాని తన ట్వీట్‌లో ధ్యాన్‌చంద్‌తోపాటు ఇతర క్రీడలకు సంబంధించిన ఒక ప్రత్యేక విడియోను పోస్ట్‌చేసారు. కాగా వివిధక్రీడాంశాలపట్ల ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు ప్రజల రోజువారి జీవితంలో అటలను భాగంచేయాలనే ఉద్దేశ్యంతో 2012లో హాకీ పితామహుడు మేజర్‌ధ్యాన్‌చంద్ పుట్టినరోజును నాటి కేంద్ర ప్రభుత్వం జాతీయ క్రీడా దినోత్సవంగా ప్రకటించింది. అప్పటినుంచి ప్రతి ఏటా కేంద్ర రాష్ట్రప్రభుత్వాల ఆధ్వర్యంలో వివిధక్రీడా సంఘాలు ఈ స్పోర్ట్స్‌డేను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

### గ్యాలరీలో జాతీయపతాకం

# తిరస్కరించిన జైషా

## ఎసిసి అధ్యక్షుడైనందువల్లనే జైషా తటస్థవైఖరి

**దుబాయి:** ఆసియాకప్‌లో భాగంగా దాయాదులమధ్య జరిగిన పోరులో పాకిస్థాన్‌ను టీమిండియా ఓడించింది. చిరకాలప్రత్యర్థిపై మన జట్టు ఘనవిజయం సాధించడంతో భారత్‌లో సంబరాలు మిన్నంటాయి. టపాసులు పేలుస్తూ జాతీయ జెండాను చేతబట్టి టీమిండియా గెలుపును జనాలు పండుగలా చేసుకున్నారు. మరోవైపు ఈమ్యాచ్‌ను బిసిసిఐ కార్యదర్శి కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకుమారుడు జైషా స్టేడియంలో ప్రత్యక్షంగా వీక్షించారు. భారత్ గెలిచిన వెంటనే జైషా ఆనందంలో మునిగిపోయారు లేచినిలబడి చప్పట్లు కొడుతూ విజయం ఆస్వాదించారు. ఇదే సమయంలో ఆయనకు పక్కనున్న వ్యక్తి త్రివర్ణపతాకాన్ని అందించబోగా ఆయన వద్దంటూ చప్పట్లు కొట్టారు. ఇందుకు సంబంధించిన విడియో వైరల్ కావడంతో ఇపుడు నెట్టింట విమర్శలు కురుస్తున్నాయి. బిజెపియేతర నేత జాతీయపతాకాన్ని



తిరస్కరిస్తే బిజెపినేతలంతా మీదపడిపోయేవారని, దేశ వ్యతిరేకి అని ముద్రవేసారని ఇపుడు జైషాను ఏమనాలని ప్రశ్నలు వేస్తున్నారు. అయితే జైషాపై అవగాహన లేకుండా విమర్శలుచేయడం మంచిది కాదని జైషా కేవలం బిసిసిఐ కార్యదర్శి మాత్రమే కాదని, ఏసియన్‌క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడు కూడా అని అందుకే కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం ఆసియకప్‌లోభాగమైన అన్ని దేశాల విషయంలో ఆయన తటస్థ వైఖరి ప్రదర్శించాలని అందుకే అలా వద్దన్నారని జైషాకు కొందరు క్రికెట్ పండితులు మద్దతిస్తున్నారు.

# ఎఫ్‌ఎంజిసి రంగంలోకి రిలయన్స్

**ముంబై, ఆగస్టు 29:** రిలయన్స్ జియో పేరుతో టెలికం రంగంలో సునామీ సృష్టించిన ఆయిల్-టు-టెలికం దిగ్గజం రిలయన్స్ త్వరలోనే మరో రంగంలోకి ఎంట్రీ ఇస్తోంది. రిటైల్ విభాగం, రిలయన్స్ రిటైల్ వ్యాపారంలో భారీ వృద్ధి తర్వాత ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్ (ఎఫ్‌ఎంసిజి) విభాగంలోకి అడుగు పెట్టనున్నామని రిలయన్స్ మెగా ఈవెంట్‌లో ప్రకటన వెలువడింది. కంపెనీ



45వ సర్వసభ్య సమావేశంలో రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్ డైరెక్టర్ ఇషా అంబానీ ఈ విషయాన్ని వెల్లడించారు. హైక్వాలిటీ, సరసమైన ఉత్పత్తులను అభివృద్ధి డెలివరీతో పాటు, మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే లక్ష్యంతో ఎఫ్‌ఎంసిజి విభాగంలో అడుగులపెడుతున్నట్లు తెలిపారు. అలాగే కస్టమర్లకు షాపింగ్ అనుభవాన్ని మెరుగుపర్చే ఉద్దేశంతో 2021లో ప్రారంభించిన వాట్సాప్-జియోమార్ట్ భాగస్వామ్యం ఎలా పనిచేస్తుందో ప్రదర్శించింది చూపించింది. డిజిటల్ కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లు ప్రతి రోజూ దాదాపు 6 లక్షలకు ఆర్డర్‌లు డెలివరీ చేస్తున్నాం. గత సంవత్సరం కంటే 2.5రెట్లు పెరిగిది, 260కిపైగా పట్టణాల్లో డెలివరీ చేస్తున్న జియోమార్ట్ ఆన్‌లైన్ గ్రోసరీ ఇండియా నంబర్‌వన్ విశ్వసనీయ బ్రాండ్‌గా రేట్ సాధించింది. 42 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న మా స్టోర్ల సంఖ్యను 15వేలకు పైగా పెంచడానికి ఈ యేడాది 2500 స్టోర్‌లను ప్రారంభించామని, స్టోర్ నెట్‌వర్క్, మర్చంట్ పార్టనర్‌ల జోడింపు ద్వారా మరింత మంది కస్టమర్లు మా ఖాతాలో చేరుతున్నారన్నారు. ప్రతి భారతీయుడి రోజువారీ అవసరాలను తీర్చే లక్ష్యంతో ఈ రంగంలోకి అడుగుపెడుతున్నట్లు ఆమె తెలిపారు. అంతేకాకుండా భారతదేశం అంతటా గిరిజనులు, ఇతర అణగారిన వర్గాలు ఉత్పత్తి చేసే నాణ్యమైన వస్తువుల మార్కెటింగ్ త్వరలోనే ప్రారంభిస్తామన్నారు.

# జియో 5జి కోసం 2 లక్షల కోట్ల పెట్టుబడి

**ముంబై, ఆగస్టు 29:** రిలయన్స్ 45వ యాన్యువల్ జనరల్ బాడీ సమావేశంలో రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ కీలక విషయాలను వెల్లడించారు. జియో 5జి ప్రపంచంలోనే అత్యంత విలువైన సేవలందించే సంస్థగా నిలుస్తుందని చెప్పారు. భారత డిజిటల్ సేవలను అందించడంలో రిలయన్స్ ఎప్పుడు ముందుందని అంబానీ చెప్పారు. ఈ నేపథ్యంలో రిలయన్స్ 4జి సేవలు, త్వరలోనే 5జి సేవలని తెలిపారు. దేశవ్యాప్తంగా జియో 5జి ట్రూ సేవలకు 2 లక్షల కోట్ల రూపాయలు వెచ్చించనుందని తెలిపారు. జియో 5జి సేవలు 100 మిలియన్ల కుటుంబాలకు చేరాలనేది తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అలాగే ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నైలలో వచ్చే దీపావళికి సేవలు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. 2023 డిసెంబరు నాటికి ప్యాన్ ఇండియా లెవల్లో 5జి సేవలందిస్తామని కూడా ముఖేష్ అంబానీ వెల్లడించారు. అలాగే జియో ఎయిర్ ఫైబర్ పేరుతో బ్రాండ్ బాండ్ సేవలను ప్రారంభిస్తామన్నారు. జియోఆప్టిక్‌ఫైబర్ విస్తీర్ణం భారత దేశం అంతటా 11 లక్షల కిలోమీటర్లుగా ఉంటుందన్నారు. రిలయన్స్ ఎగుమతులు 75శాతం పెరిగి 2,50,000కోట్లకు చేరుకున్నాయని ముఖేష్ అంబానీ తెలిపారు. గత యేడాది 6.8శాతంగా ఉన్న భారత దేశ సరుకుల ఎగుమతుల్లోతమ వాటా దాదాపు 8.4శాతం అని పేర్కొన్నారు. రిలయన్స్ తన వ్యాపారాలలో ఆల్ రౌండ్ పురోగతిని కొనసాగిస్తూనే ఉంది. వార్షిక ఆదాయాలలో 100బిలియన్లను దాటిన భారతదేశపు మొదటి కార్పొరేట్ సంస్థగా నిలిచామన్నారు. రిలయన్స్ ఏకీకృత ఆదాయాలు 47శాతం వృద్ధి చెంది రూ.7.93లక్షల కోట్లకుచేరుకున్నాయి. ఎబిటా మార్జిన్లు రూ.1.25 లక్షల కోట్ల కీలకమైన మైలురాయిని దాటింది. వుయ్ కేర్ స్ఫూర్తితో, రిలయన్స్ ఫౌండేషన్ దేశవ్యాప్తంగా మిలియన్ల ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తోందని అంబానీ వెల్లడించారు.



## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 104 |
| డ్రెస్డ్ | (Dressed) | 126 |
| విత్ స్కిన్ | (with skin) | 183 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 208 |

# భారీగా క్షీణించిన సెన్సెక్స్, నిఫ్టీ



**ముంబై, ఆగస్టు 29:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ నష్టాలను చవిచూశాయి. ఉదయం నష్టాలతో ట్రేడింగ్‌ను ప్రారంభించిన సూచీలకు ఏ దశలోనూ కొనుగోళ్లమద్దతు లభించకపోవడంతో రోజంతా అదే ధోరణి కనబరచాయి. అమెరికాలో ద్రవ్యోల్బణం రెండు శాతానికి చేరే వరకు రేట్ల పెంపు ఉంటుందన్న ఫెడరల్ రిజర్వ్ చైర్మన్ జెరోమ్ పావెల్ ప్రకటన మార్కెట్ల పతనానికి ప్రధాన కారణం. మరోవైపు రూపాయి బలహీనత, చమురు ధరలు ఎగబాకడం కూడా సూచీలను కలవర పెట్టింది. సెన్సెక్స్ ఉదయం 57,367.47 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమై చివరికి 861.25 పాయింట్ల క్షీణించి 57,972.62 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 17,188.65 పాయింట్ల ప్రారంభమై చివరికి 223.80 పాయింట్లు నష్టపోయి 17,335.10 పాయింట్ల వద్ద స్థిరపడింది. మారుతిసుజుకి, నెస్లే ఇండియా, ఏసియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఐటిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, టైటాన్ కంపెనీ, అల్ట్రాటెక్ సిమెంట్స్, సన్‌ఫార్మా వంటి షేర్లు పుంజుకున్నాయి. టెక్ మహీంద్రా, విప్రో, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్, కొటక్ మహీంద్రా బ్యాంకు, టిసిఎస్, టాటా స్టీల్, యాక్సిస్ బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఎన్‌టిపిసి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి షేర్లు అత్యధికంగా నష్టపోయాయి.

## త్వరలో 'అల్ట్రా-అఫర్డబుల్' 5జి స్మార్ట్‌ఫోన్: ముఖేష్

**ముంబై, ఆగస్టు 29** భారతదేశంలో 'అల్ట్రా-అఫర్డబుల్' 5జి స్మార్ట్‌ఫోన్‌ను విడుదల చేయనున్నామని రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ ప్రకటించారు. ఇందుకోసం జియో గూగుల్‌తో కలిసి పని చేస్తోందన్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ 45వ వార్షిక సర్వసభ్య సమావేశంలో అంబానీ పలు కీలక విషయాలను వెల్లడించారు. మేడ్ ఇన్ ఇండియా 5జి సేవలకుగాను ప్రపంచంలోని ప్రముఖ టెక్ కంపెనీలను భాగస్వాములుగా ఉండటం విశేషమని ముఖేష్ అంబానీ అన్నారు. జియో ప్రస్తుతం మెటా, గూగుల్, మైక్రోసాఫ్ట్, ఎరిక్సన్, నోకియా, శాంసంగ్, సిస్కో వంటి గ్లోబల్ నెట్‌వర్క్ టెక్నాలజీ ప్రొవైడర్లతో మంచి సంబంధాలున్నాయని చెప్పారు. అలాగే ఇండియా 5జి సొల్యూషన్స్




డెవలప్‌మెంట్‌కి క్వాల్కంతో ఒక ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు చెప్పారు. రిలయన్స్ రిటైల్ డైరెక్టర్ ఇషా అంబానీ మాట్లాడుతూ, రిటైల్ దిగ్గజం ఈ సంవత్సరం ఎఫ్‌ఎంసిజి వ్యాపారంలోకి ప్రవేశిస్తుందని వెల్లడించారు. అలాగే తన తల్లి నీతా అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఫౌండేషన్ అనేక సేవలందించిందని తెలిపారు.

# రూ.640 కోట్లతో విల్లా కొనుగోలు చేసిన అంబానీ !

**దుబాయ్, ఆగస్టు 29:** భారత అపర కుబేరుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ విదేశాల్లో మరో లగ్జరీ విల్లాను కొనుగోలు చేశారు. అరబ్ నగరం దుబాయ్‌లోని సముద్ర తీరంలో 80 మిలియన్ డాలర్లతో అంటే భారత్ కరెన్సీలో దాదాపు రూ.640 కోట్లతో ఈ విల్లాను కొనుగోలుచేసినట్లు బ్లూమ్‌బర్గ్ వెల్లడించింది. దుబాయ్‌లో ఇప్పటి వరకు ఇదే అతిపెద్ద రెసిడెన్షియల్ ప్రాపర్టీ డీల్ అని ఈ వ్యవహారంతో సంబంధమున్న ఇద్దరు వ్యక్తులు చెప్పినట్లు ఈ కథనం పేర్కొంది. దుబాయ్‌లోని పామ్ జుమైరాలో ఉన్న ఈ విల్లాను ముఖేష్ అంబానీ తన చిన్న కుమారుడు అనంత్ కోసం ఈ యేడాది ఆరంభంలోనే కొనుగోలు చేసినట్లు తెలిసింది. అయితే ప్రైవేట్ డీల్ కావడంతో దీన్ని అత్యంత రహస్యంగా ఉంచినట్లు బ్లూమ్‌బర్గ్ వెల్లడించింది. దుబాయ్ స్థానిక కథనాల్లోనూ అంబానీ పేరును వెల్లడించకుండా, భారత బిలియనీర్ అని పేర్కొన్నారు. రిలయన్స్ ఆఫ్‌షోర్ సంస్థల్లో ఒకటి ఈ డీల్‌ను రహస్యంగా జరిపినట్లు తెలుస్తోంది. ఈ విల్లాను తమకను గుణంగా మార్చుకోవడంతో పాటు, భద్రత కోసం అంబానీలు మరిన్ని కోట్లు ఖర్చుచేయనున్నట్లు సమాచారం. చెట్టు ఆకారంలో ఉండే ఈ పామ్ జుమైనా, దుబాయ్‌లో కృతిమంగా ఏర్పాటుచేసిన దీవుల సముదాయం. ఈ ప్రాంతంలోనే ఓ బీచ్ సైడ్ లగ్జరీ విల్లాను అంబానీ కొనుగోలు చేశారు. ఇందులో 10పడకగదులు, ప్రైవేట్‌స్పా, ఇండోర్, అవుట్‌డోర్ స్విమ్మింగ్ పూల్స్ ఉన్నాయి. ఈ విల్లాకు సమీపంలోనే బ్రిటిష్ ఫుట్‌బాలర్ డేవిడ్ బెక్‌హమ్, బాలీవుడ్ ప్రముఖ నటుడు షారుక్ ఖాన్ నివాసాలు కూడా ఉన్నాయి.



# వాణిజ్యం

## రైలు, హోటల్ టిక్కెట్లు రద్దు చేసినా జిఎస్‌టీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** కన్ఫామ్ అయిన రైలు, హోటల్ టిక్కెట్లు రద్దు చేసుకోవాలనుకుంటే మీకు వడ్డన తప్పదు. ఆ టిక్కెట్లను వద్దనుకుంటే రద్దు ఛార్జీలు చెల్లించాలని తెలుసు. కానీ ఇప్పుడు రద్దు ఛార్జీలపైనా వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) కట్టాల్సి ఉంటుంది. దాంతో టిక్కెట్లను రద్దు చేయడం కూడా ఖరీదైన వ్యవహారం కానుంది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ కొత్త రకం జిఎస్‌టి విధింపుపై సర్క్యులర్ జారీచేసింది. ఈ నెల 3వ తేదీనే ఆర్థిక మంత్రిత్వ శాఖ పన్ను పరిశోధన విభాగం జారీచేసిన ఈ సర్క్యులర్ ప్రకారం టిక్కెట్ల బుకింగ్ అనేది ఒక 'కాంట్రాక్ట్' అని పేర్కొంది. దీనికింద సర్వీస్ ప్రొవైడర్ వినియోగదారుడికి సేవలను అందిస్తానని హామీ ఇస్తుందనితెలిపింది. కాబట్టి టిక్కెట్లు రద్దు చేసుకున్నా పన్ను చెల్లించాల్సిందే అని



స్పష్టం చేసింది. ఈ నోటిఫికేషన్ ప్రకానం, ఫస్ట్ క్లాస్ లేదా ఎసి కోచ్ టిక్కెట్‌ను రద్దు చేసేందుకు క్యాన్సెలేషన్‌ఛార్జీపై అదనంగా 5 శాతం జిఎస్‌టి విధిస్తారు. విమాన ప్రయాణం, హోటల్ టిక్కెట్లను క్యాన్సిల్ చేసినా ఐదు శాతం పన్ను కట్టాల్సి ఉంటుంది. టిక్కెట్లను బుక్ చేసుకునేటప్పుడు వర్తించే జిఎస్‌టి రేటునే రద్దు చేసుకున్నప్పుడు కూడా వర్తింపచేస్తున్నారు. క్యాన్సెలేషన్ ఫీజు అనేది ఒప్పంద ఉల్లంఘనకు బదులుగా జరిగే చెల్లింపు కాబట్టి దానిపై జిఎస్‌టి కట్టాల్సి ఉంటుందని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ప్రయాణికులు తమ ఒప్పందాన్ని ఉల్లంఘించినప్పుడు, సర్వీస్ ప్రొవైడర్‌కు చిన్న మొత్తంలో పరిహారం చెల్లించాలి. దీన్ని క్యాన్సెలేషన్ ఛార్జీగా వసూలు చేస్తారు. క్యాన్సెలేషన్ ఛార్జీ అనేది ఒప్పందాన్ని ఉల్లంఘించడం కాదు. అది ఒక పేమెంట్ మాత్రమే. కాబట్టి దానికి జిఎస్‌టి వర్తిస్తుంది అని నోటిఫికేషన్‌లో పేర్కొంది. రైల్వే ప్రయాణాల్లో ఫస్ట్‌క్లాస్, ఎసి కోచ్ టిక్కెట్ల బుకింగ్స్ పైనే ఐదు శాతం జిఎస్‌టి విధిస్తున్నారు. సెకండ్ క్లాస్, ఇతర తరగతులకు జిఎస్‌టి లేదు. కాబట్టి ఫస్ట్‌క్లాస్, ఎసీ కోచ్‌ల టిక్కెట్లు రద్దు చేస్తేనే, క్యాన్సెలేషన్ ఫీజుపై అదనంగా జిఎస్‌టి కట్టాల్సి ఉంటుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14